



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★

మేమేమీ తక్కువ కాదు

వక్ఫ్ చట్టాన్ని తిప్పికొట్టాలి

లోపలి పేజీల్లో

సంపుటి 08, సంచిక: 140 | ఆదివారం | 20-04-2025 | కరీంనగర్ | Published from: **Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar** | పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## పెట్టుబడులు పెరగాలి పరిశ్రమలు రావాలి




- ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం
- ఐటి, ఫార్మారంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించాం
- రాష్ట్రాభివృద్ధికి అందరి సహకారం అవసరం
- జపాన్ తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

"తెలంగాణలో పెట్టుబడులు పెరగాలి, పరిశ్రమలు పెరగాలి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. తెలంగాణ అభివృద్ధిలో జపాన్ తెలుగు సమాఖ్య సహా అందరి సహకారం అవసరం. ఎవరికి చేతనైనంత వారు చేయగలిగింది చేస్తే ప్రపంచంతోనే తెలంగాణ పోటీ పడొచ్చు. మీ ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం ఏమిటో మీకు తెలుసు" అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం జపాన్ తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తరువాయి 2లో


సుప్రీంకోర్టు చట్టాలు చేస్తే

## చట్టసభలు మూయాల్సిందే

### బిజెపి ఎంపి నిశికాంత్ దూబే వివాదాస్పద వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** సుప్రీం కోర్టు చట్టాలను రూపొందించాల్సి వస్తే పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలను మూసివేయాలని బిజెపి ఎంపి నిశికాంత్ దూబే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. . శాసనసభ ఆమోదించిన చట్టాలను కొట్టివేయడం ద్వారా ,తమను నియమించే రాష్ట్రపతికి కూడా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఆదేశాలు ఇవ్వడం ద్వారా, పార్లమెంటు శాసన అధికారాలను కోర్టు తన చేతుల్లోకి తీసుకుందని ఆరోపించారు. ఈ మేరకు ఆయన శనివారం నాడు తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేయడంతో పాటు, పిటిఐతో కూడా మాట్లాడారు. 'సుప్రీం కోర్టే చట్టాలు చేస్తే పార్లమెంటు భవనాన్ని బంద్ చేయాలి' తరువాయి 2లో






## ప్రభుత్వానిది సాహసమే

- పేదింట్లో ఎమ్మెల్యే కూనంనేని సన్న బియ్యం సహపంక్తి భోజనం

ప్రజాపక్షం/పాల్వంచ

సన్న బియ్యం పథకం అమలు ప్రభుత్వానికి సాహసమేనని, పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు పూనుకోవడం అభినందనీయమని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని తరువాయి 2లో

సన్న బియ్యం పంపిణీపై విపక్షాలు

## అసత్య ప్రచారం



- ఎఫ్‌సిఐ నిబంధనల ప్రకారమే బియ్యంలో 25 శాతం నూకలు
- యాసంగిలో రికార్డు స్థాయి ధాన్యం దిగుబడి
- ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- 57 లక్షల ఎకరాల్లో వరి సాగు
- 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా : మంత్రి ఉత్తమ్

ప్రజాపక్షం/హైదరాబాద్

రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ అంశంలో విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యంలో 25 శాతం నూకలు ఉండడం భారత ఆహార సంస్థ నిబంధనలలో భాగమేనని మంత్రి స్పష్టం చేశారు. విపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారం పట్ల అధికార యంత్రాంగం తరువాయి 2లో





# ప్రపంచం
WORLD NEWS

## హౌతీ స్థావరాలపై దాడులు

### 80 మంది మృతి

**సనా :** యెమెన్‌లో హౌతీ ఉగ్రవాద స్థావరాలపై అమెరికా సేనలు చేసిన దాడుల్లో మృతులసంఖ్య 80కి పెరిగింది. దాడుల్లో గాయపడివారిసంఖ్య 180కు చేరుకుంది. పాలస్తినాభూభాగంలో ఇజ్రాయెల్ 2023లో యుద్ధం ప్రారంభించినప్పటినుండీ పాలస్తినాకు సంఘీభావంగా హౌతీ ఉగ్రవాదులు ఎర్ర సముద్రంలో వాణిజ్యనౌకలపై దాడులు ఉద్ధృతం చేశారు. ఈ విధంగా ఇప్పటివరకూ 190 దాడులు చేశారు. దీంతో యెమెన్ కేంద్రంగా పనిచేస్తున్న హౌతీ ఉగ్రవాదస్థావరాలను లక్ష్యంగా చేసుకుని గతనెల 15వ తేదీన అమెరికా సేనలు దాడులు పునఃప్రారంభించాయి. ఈ దాడులు అడపాదడపా కొనసాగుతూనే ఉన్నాయి. గడచిన 48 గంటల్లో జరిగిన అమెరికా దాడుల్లో మృతులసంఖ్య 80కి పెరిగింది. దీంతో హౌతీలు కూడా ఇజ్రాయెల్, అమెరికా లక్ష్యంగా దాడులు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కాగా హౌతీల దాడులకు ఉపయోగపడే ఇంధనవనరులు, ఆదాయ వనరులను అందుబాటులో లేకుండా చేయడంకోసమే దాడులు చేస్తున్నట్లు ట్రంప్ యంత్రాంగం పేర్కొంది.

## అవాస్తవిక డిమాండ్లు చేస్తే అణు ఒప్పందం జరగదు

### తెగేసి చెప్పిన ఇరాన్ విదేశాంగమంత్రి



**రోమ్ :** బెదిరింపులు, మిశ్రమ స్పందనలమధ్య ఇటలీ దేశ రాజధాని రోమ్ కేంద్రంగా శనివారంనాడు ఇరాన్–అమెరికా మధ్య రెండో విడత పరోక్షస్థాయి అణుచర్చలు జరిగాయి. ండో విడత చర్చలు కూడా ఒమన్‌దేశ మధ్యవర్తుల ద్వారా జరిగాయి. ఈ చర్చలకు సంబంధించిన ఫలితాల పూర్తిసమాచారం, వివరాలు ఇంకా బయటకు రానప్పటికీ, ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘీ అనేక ముందస్తు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అమెరికా స్పందనను బట్టే తమ తుది నిర్ణయం ఉంటుందని ఆయన తెగేసి చెబుతున్నారు. అవాస్తవికమైన డిమాండ్లు, ఆచరణసాధ్యంకాని డిమాండ్లు చేస్తే ఈ ఒప్పందం కుదిరే అవకాశాలు లేవని అబ్బాస్ అఘారీ చెప్పారు. ఆచరణసాధ్యంకాని డిమాండ్లకు అమెరికా దూరంగా ఉంటేనే ఒక ఒప్పందం కుదిరే అవకాశాలున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేనియం గురించి మాటలు ఉండబోవని కూడా ఆయన అమెరికాకు హెచ్చరిక చేశారు. ఇరాన్ వద్ద ఆరు అణ్వాయుధాలు తయారు చేయడానికి సరిపడ యురోనియం సిద్ధంగా ఉందని అమెరికా పదే పదే వాదిస్తున్నది. అసలు ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండటానికి వీలులేదని అమెరికా అధ్యక్షుడు ల్డ్ ట్రంప్ పదే పదే హెచ్చరికలు చేస్తున్నారు. 2018లో ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇరాన్‌తో అణుఒప్పందం రద్దుచేసుకున్నారు. ఆ తర్వాత ఇరాన్ అణ్వాయుధాల అభివృద్ధిలో ఎంతో పురోగతి సాధించిందని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్‌ను అదుపుచేయడంలో బైడెన్ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపణ. మరింత మెరుగైన ఒప్పందం ఇరాన్‌తో కుదుర్చుకుంటామని చాలాకాలంగా ట్రంప్ చెబుతున్నారు. మాట వినకపోతే ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపిస్తామని ట్రంప్ హెచ్చరించినప్పటికీ ప్రతిఘటనకు సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ఇప్పటికే ఎదురుహెచ్చరికలు చేసింది. ఇరాన్‌పై యుద్ధం చేసేందుకు తమకు తొందరలేదని, చర్చలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తామని ట్రంప్ తన తాజా ప్రకటనలో చెప్పారు.

## చరిత్ర సృష్టించిన ఎ.ఐ రోబో

### బీజింగ్‌లో హాఫ్–మారథాన్






**బీజింగ్ :** కృత్రిమ మేధస్సు రంగంలో సరికొత్త మైలురాయికి బీజం పడింది. చైనాలో జరిగిన హాఫ్–మారథాన్ కార్యక్రమంలో మనుషులతోపాటు ఒక రోబో కూడా ఈ రోడ్ రన్నింగ్ రేస్‌లో పాల్గొంది. ఈ హాఫ్–మారథాన్ లక్ష్యాన్ని పూర్తిచేసి ఎండింగ్‌లో గీసిన గీతను దాటి ముందుకు పరుగెత్తి రన్నింగ్ రేస్‌లో హ్యూమనోయిడ్ రోబో సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రపంచంలో మొదటిసారి ఈ విధంగా ఒక రోబో అథ్లెట్స్‌తో కలిసి మారథాన్‌లో పాల్గొని తొలి చరిత్రను లిఖించింది. ''తియాన్ కుంగ్ అల్ట్రా రోబో'' మొత్తం 2.40 గంటలసేపు ఈ మారథాన్‌లో పాల్గొంది. ఉదయం 7.30 గంటలకు స్టార్టింగ్ పాయింట్‌లో గన్ పేల్చగానే ఈ రోబో తన పరుగు ప్రారంభించింది. అనేకమంది ప్రముఖులు, ఔత్సాహిక కెమేరామెన్‌లో ఈ ఫస్ట్ రోబో హాఫ్–మారథాన్‌ను కెమెరాలలో బంధించారు. ఈ అడ్వాన్స్‌డ్ రోబోతో పాటు అనేక రోబోలు కూడా మారథాన్‌లో పాల్గొన్నాయి. వీటికోసం ఆ మారథాన్‌లో ప్రత్యేక నిబంధనలను రూపొందించారు. ఈ ట్రాక్ వెంబడి రోబోలకోసం రీఛార్జ్ బ్యాటరీ సప్లయ్ స్టేషన్స్ ఏర్పాటు చేశారు. బ్యాటరీ రీప్లేస్‌మెంట్‌కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించారు. బీజింగ్‌లో ఉన్న స్థానిక ఎంబోడెడ్ ఎ.ఐ రోబోటిక్స్ ఇన్నొవేషన్ సెంటర్, చైనా జాతీయ సంస్థలు సహ భాగస్వామ్యం వహించి ఈ హ్యూమనోయిడ్ రోబోను తయారు చేశాయి. ''తియాన్ కుంగ్ అల్ట్రా రోబో'' ను మల్టిపుల్ అడ్వాన్స్‌డ్ రోబోలలో ఒకటిగా నిర్వాహకులు చెప్పారు. శనివారం నాడు బీజింగ్‌లో జరిగిన హాఫ్–మారథాన్‌లో ఈ రోబో పాల్గొని 21 కి.మీ పైగా మనుషులతో కలిసి పరుగెత్తి లక్ష్యాన్ని చేరుకుని చరిత్ర సృష్టించింది. హాఫ్–మారథాన్ ముగింపునకు చిహ్నంగా గీసిన గీతను దాటుకుని హ్యూమనోయిడ్ రోబో వెళ్ళగానే అక్క గుమిగూడిన ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇటీవలికాలంలో కృత్రిమ మేథలో చైనా అద్భుతమైన పురోగతి సాధిస్తూ ప్రత్యర్థి అమెరికా కంపెనీల గుండెల్లో దడపుట్టిస్తున్నది. రాబోయేకాలంలో హ్యూమనోయిడ్ రోబోలు అంతరిక్షంలోను, భూగర్భంలోనూ, సముద్రగర్భంలోనూ కీలకపాత్ర పోషించనున్నాయి. అందుకు దీటుగా చైనాలో పరిశోధనా కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి.

## గాజాలో దాడులు : పోలియో బాలుడు సజీవసమాధి

## రెండు రోజుల్లో 92 మంది మృతి



**డైర్ అల్ బలాహ్ :** గాజాలో ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించి శనివారంనాటికి 599 రోజులు పూర్తయ్యాయి. ఐనాగానీ ఇజ్రాయెల్ తన దాడులను కొనసాగిస్తూనే ఉంది. తాజా దాడుల్లో గడచిన 38 గంటల్లో 92 మంది పాలస్తీనియన్లు మరణించారు. పుట్టుకతోనే పోలియోబారనపడిన ఒక బాలుడు ఈ గగనతలదాడుల్లో సజీవసమాధి అయ్యాడన పాలస్తినా ఆరోగ్యమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఇళ్ళువదలిపారిపోయి సురక్షితమని భావించిన ప్రదేశాలలో తాత్కాలిక గుడారాలు వేసుకున్న వారిపై ఈ దాడులు జరిగాయి. గాజా ఆక్రమిత ప్రాంతాల్లోదాడులుఉద్ధృతంచేస్తామనిఇజ్రాయెల్‌సైన్యం ప్రతిజ్ఞ చేసింది. ఐతే ఐక్యరాజ్యసమితి శనివారం వెల్లడించిన సమాచారం ప్రకారం గతనెల (మార్చి 18) మూడోవారంలో గాజాలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇజ్రాయెల్ దాడులు పునరుద్ధరించినప్పటినుండీ 5,00,000లమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. 2023 అక్టోబరు ఏడో తేదీన యుద్ధం మొదలైనప్పటినుండీ ఇప్పటివరకూ 20,00,000 మంది పాలస్తీనియన్ల ఇళ్ళు సర్వనాశనమయ్యాయి. మార్చి రెండో తేదీ నుండి గాజాలోకి ఆహారంతో పాటు అన్నిరకాల సరఫరాలను వెళ్ళనీయకుండా ఇజ్రాయెల్ సైన్యం అడుకుంది. కాగా ప్రాంతాలవారీగా చూస్తే ఖాన్ యూనిస్‌లో 11 మంది తాజా దాడుల్లో మరణించారు. మ్యాసీ ప్రాంతంలో అనేక టెంట్లపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు చేసింది. వేలాదిమంది ప్రజలు ఆవాసాలు కోల్పోయి ఈ ప్రాంతంలో తాత్కాలిక గుడారాలు వేసుకున్నారు. కానీ అక్కడకూడా వారికి భద్రతలేకుండాపోయింది. ఈ దాడుల్లో అనేకమంది మరణించారు. రఫా సిటీలో జరిగిన దాడుల్లో నలుగురు మరణించారు. హమాస్ కూడా చివరకు బందీలను అప్పటించడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. అంతర్జాతీయ కృషితో 45 రోజులపాటు ఎట్టకేలకు కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్నకాలంలో హమాస్ ఉగ్రవాదులు 25 మంది ఇజ్రాయెలీ బందీలను ఆ దేశానికి అప్పగించగా, ఇజ్రాయెల్ కూడా ప్రతిగా 1700 మంది పాలస్తినా ఖైదీలను హమాస్‌కు స్వాధీనం చేసింది. ఇప్పటివరకూ జరిగిన యుద్ధంలో 400 మంది ఇజ్రాయెలీ సైనికులు మరణించగా, 50,000 మంది పాలస్తీనియన్లు మరణించారు. మరో 14,000 మంది శిథిల్లాలో కూరుకుపోయారు.

## ఒక్కరోజులో 315మంది ఉక్రేన్ సేనలు మృతి

### ఒలెష్న్యు ప్రాంతానికి విముక్తి



**మాస్కో :** గడచిన ఇరవైనాలుగు గంటల్లో 315 మంది ఉక్రేన్ సేనలు హతులైనట్లు రష్యా బ్యాటిల్ గ్రూప్ సెంటర్ ప్రకటించింది. టాస్ వార్తాసంస్థ శనివారంనాడు ఈ విషయం వెల్లడించింది. అదేవిధంగా కుర్స్క్ రీజియన్‌లోని ఒలెష్న్యు ప్రాంతాన్ని కూడా విముక్తి చేసినట్లు రష్యా రక్షణమంత్రిత్వ శాఖ వేరొక ప్రకటనలో తెలియజేసింది. వందల సంఖ్యలో ఉక్రేన్ సేనలు మరణిస్తున్నారని రష్యా చెబుతున్నప్పటికీ దీనిపై ఉక్రేన్ మాత్రం ఎలాంటి అధికారిక ధృవీకరణలను ఇవ్వడంలేదు. శత్రుదేశం రెండు యుద్ధశకటాలను, మూడు యుద్ధవాహనాలను, మూడు మోటార్ వెహికిల్స్, ఒక ఫీల్డ్ ఆర్టిల్లరీగన్‌నునష్టపోయిందనిరష్యా బ్యాటిల్‌గ్రూప్ సెంటర్ అధికార ప్రతినిధి అలెగ్జాండర్ సావ్‌ఛుక్ చెప్పారు. రష్యా సేనలు తీవ్రయుద్ధంలో నిమగ్నమై ఉన్నారనీ, ఖార్ఖోవ్ ప్రాంతంలో ఉక్రేన్‌సేనలు తీవ్ర స్థాయిలో ప్రతిఘటిస్తున్నప్పటికీ వోల్ఛాన్స్క్ సమీపం ఖుస్తోరా ప్రాంతంలో రష్యా సేనలు మెల్లిగా ముందుకుదూసుకువెళుతున్నాయని,ఉక్రేన్ సేనలు భౌతికంగా తమను అడ్డుకోలేవనీ సేనల తరపున ఆండ్రీ మారోఫ్‌కోవ్ చెప్పారు. కాగా ఒలెష్న్యు ప్రాంతాన్ని విముక్తి చేశామనీ, తద్వారాకుర్స్క్‌ప్రాంతంలోజరిగిన యుద్ధంలో ఇప్పటివరకూ 75,170 మంది ఉక్రేన్ సైనికులు హతులయ్యారని రష్యా రక్షణమంత్రిత్వ శాఖపేర్కొంది.ఈ ప్రాంతంలో ఇప్పటివరకూ 411 యుద్ధ ట్యాంకులను, 355 పదాతిదళ యుద్ధ వాహనాలను, 307 సైనిక రవాణా వాహనాలు, 2,280 సైనిక యుద్ధవాహనాలు, 2,743 సాధారణ వాహనాలు, 625 ఆర్టిల్లరీ గన్స్, 61 మల్టిపుల్ రాకెట్ లాంఛర్లను రష్యా సేనలు ధ్వంసం చేసినట్లు మంత్రిత్వశాఖ ప్రకటించింది.

### రష్యా భూభాగంగా క్రిమియాను గుర్తించేందుకు అమెరికా రెడీ

దక్షిణ ఉక్రేన్‌లోని క్రిమియాను రష్యాభూభాగంగా గుర్తించేందుకుఅమెరికా సిద్ధంగా ఉంది! అమెరికా న్యూస్‌మీడియా శనివారం ఈ విషయం వెల్లడించింది. ఉక్రేన్‌లో యుద్ధం ముగించాలని ట్రంప్ చేసిన ప్రతిపాదనకు అనుగుణంగా రష్యా చర్యలు తీసుకోవడానికి వీలుగా క్రిమియాను రష్యాభూభాగంగా గుర్తించేందుకు అమెరికా సిద్ధంగా ఉందని ఆ న్యూస్ మీడియా పేర్కొంది. 2014లో చేసిన దాడుల్లో రష్యా ఈ ప్రాంతాన్నితన అధీనంలోకి తెచ్చుకుంది. ఈ ప్రాంతంలో చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కూడా రష్యాకు అనుకూలంగా ఉంది. ఆ తర్వాత రష్యాతో సుదీర్ఘ సాంస్కృతిక, చారిత్ర అనుబంధ తూర్పు ఉక్రేన్ ప్రాంతాలు డోనెట్స్క్, లూహాన్స్క్, దక్షిణ ఉక్రేన్ ప్రాంతాలు ఖేర్సన్, జెపోరిఝియాలను కూడా తన అధీనంలోకి తెచ్చుకునేందుకు 2022లో ఉక్రేన్‌పై రష్యా పూర్తిస్థాయీ యుద్ధం ప్రారంభించింది.

## రైతులు, రైతు కూలీలను ఆదుకోవాలి

### బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు టి.వెంకట్రాములు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అకాల వర్షాలు, వడగళ్ల వానలతో నష్టపోయిన రైతులు, రైతు కూలీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఇటీవల పలు ప్రాంతాల్లో అకాల వర్షాలు, గాలి దుమారం ప్రకృతి బీభత్సంతో జరిగిన నష్టాన్ని ప్రభుత్వ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పరిశీలించి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలను అందించాలన్నారు.అకాల వర్షాల కారణంగా చేతికి వచ్చిన పంట నేలపాలు కావడం, కొన్నిచోట్ల వరిధాన్యం తడిసి ముద్ద కావడంతో పాటు ఇతర పంటలు కూడ తీవ్రంగా దెబ్బతిన్నడంతో చాలా చోట్ల పంటలకు అపారమైన నష్టం జరిగిందన్నారు. దీంతో ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి ఆరుగాలం కష్టపడిన అన్నదాతలకు కన్నీరే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సాపూర్ కౌలు రైతు నరసింహులు వరి పంట దెబ్బతినగా మనస్థాపంతో గుండె పోటుతో ఆసుపత్రి పాలు కావటం అత్యంత బాధాకరమన్నారు. విపరీతమైన గాలి దుమారానికి పేదల ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని, చెట్లు విరిగి, పిడుగులు పడి గొర్రెలు మేకలు మృత్యువాతపడ్డాయని పేర్కొన్నారు.

## చట్టసభలు మూయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

నిశికాంత్ దూబె అన్నారు. వక్ఫ్ (సవరణ) చట్టంలోని వివాదాస్పద నిబంధనలలో కొన్నింటిని కోర్టు ప్రశ్నలు లేవనెత్తిన తరువాత తదుపరి విచారణ రోజు వరకు వాటిని అమలు చేయబోమని కేంద్రం కోర్టుకు హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్య చేశారు.ఈ నెల మొదటి వారంలో పార్లమెంటు ఆమోదించిన ఈ చట్టం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ అనేక పిటిషన్లపై సుప్రీం కోర్టు విచారణ జరుపుతున్నది.'వక్ఫ్ బై యూజ్' నిబంధనను ఈ చట్టం సడలించడంపై కోర్టు చేసిన విమర్శనాత్మక వ్యాఖ్యలను దూబే పరోక్షంగా ప్రశ్నించారు. అయోధ్యలోని రామమందిరం సహా దేవాలయాలకు సంబంధించిన కేసులలో డాక్యుమెంటరీ రుజువులను కోరిందని, అయితే కొనసాగుతున్న కేసులో ఇలాంటి అవసరాన్ని విస్మరించడానికి ఎంచుకుందని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 ను ఉటంకిస్తూ, చట్టాలు చేయడం పార్లమెంటు పని అని, సుప్రీంకోర్టు చట్టాలను వ్యాఖ్యానించడానికి ఉద్దేశించబడిందని ఆయన పేర్కొన్నారు. కోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వగలదు కానీ పార్లమెంటుకు కాదని ఆయన నొక్కి చెప్పారు.గత భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 377 కింద సమ్మతంతో కూడిన స్వలింగ సంపర్కాన్ని నేరరహితం చేయడానికి, దాని ఆరోపిత దుర్వినియోగాన్ని లక్ష్యంగా చేసుకుని ఐటి చట్టంలోని సెక్షన్ 66 (ఎ) ను కొట్టివేయడానికి కోర్టు గతంలో తీసుకున్న నిర్ణయాలను దూబే ఉదహరించారు.

### పౌర యుద్ధాలకు ప్రధాన న్యాయమూర్తే కారణం

దేశంలో మత యుద్ధాలను పురిగొల్పేందుకు సుప్రీం కోర్టు కారణమని నిశికాంత్ దూబే అన్నారు. దేశంలో పౌర యుద్ధాలన్నిటికీ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నానే కారణమని ఆయన 'ఎఎన్‌ఐ' వార్తా సంస్థతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

### సుప్రీం కోర్టు ప్రతిష్టకు భంగం కలిగించారు : కాంగ్రెస్

సుప్రీం కోర్టుపై బిజెపి ఎంపి నిశికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలు ప్రతిష్టకు భంగం కలిగించేవని, అత్యున్నత న్యాయస్థానంపై దాడిని అమోదయోగ్యం కాదని కాంగ్రెస్ ఎంపి మాణిక్కం ఠాగూర్ అన్నారు. ''ఇది సుప్రీంకోర్టుకు వ్యతిరేకంగా ప్రతిష్టకు భంగం కలిగించే ప్రకటన. నిశికాంత్ దూబే దేశంలోని అన్ని వ్యవస్థలను నిరంతరం ధ్వంసం చేసే వ్యక్తి. ఆయన పార్లమెంటులో కాదు, బైట మాట్లాడారనే అంశాన్ని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు పరిగణలో తీసుకుంటారని ఆశిస్తున్నాను. సుప్రీం కోర్టుపై ఆయన దాడి ఆమోదనీయం కాదు'' అని వ్యాఖ్యానించారు. బిజెపి నాయకుని వ్యాఖ్యలు దురదృష్టకరమని, పూర్తి మెజారిటీ ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టు నిర్ణయం ప్రకటించడం ఇదే మొదటిసారి కాదని వక్ఫ్‌పై సుప్రీంకోర్టులో కేసు వేసిన కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ మసూద్ అన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆందోళన

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నేషనల్ హెరాల్డ్ కేసులో ఎఐసిసి అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలను చేర్చడాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శనివారం హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించి ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు పోలీసులకు మధ్య వాగ్వా దం, తోపులాట చోటుచేసుకుంది. ఈడి కార్యాలయం వైపు దూసుకుపోయేందుకు ప్రయత్నించిన యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పలు పోలీసు స్టేషన్లకు తరలించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ కుటుంబంపై బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోదీ విషం చిమ్ముతూ కేసులు నమోదు చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ అధికార అహంకారంతో ప్రభుత్వ సంస్థలను నాశనం చేస్తున్నారని, స్వయం ప్రతిపత్తి గల సంస్థలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం కేవలం బిజెపి రాజకీయ కక్ష సాధింపేనన్నారు. త్వరలోనే ప్రధాని మోదీ నిరంకుశ పరిపాలనకు దేశ ప్రజలు సరైన బుద్ధి చెబుతారన్నారు.

### బంగ్లాదేశ్‌లో హిందూ నేత హత్యకు

## భారత్ ఖండన

**న్యూఢిల్లీ :** బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీ వ్యతిరేక వైఖరి ఇంకా తగ్గలేదు. తాజాగా బంగ్లాదేశ్‌లో ఓ హిందూ మైనార్టీ నేతను అపహరించి హత్యచేయడాన్ని శనివారం భారత్ ఖండించింది. మైనార్టీలను రక్షించే బాధ్యతను ఢాకాలోని తాత్కాలిక ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని భారత్ కోరింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ ఒక సోషల్‌మీడియా పోస్ట్‌లో బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీలను క్రమబద్ధంగా హింసించే విధానంలో భాగమే భబేష్ చంద్రరాయ్ దారుణ హత్య అని ఆరోపించారు.బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీ నేత 'భబేష్ చంద్ర రాయ్ అపహరణ, దారుణహత్యను మేం బాధతో గుర్తించాం' అని ఆయన అన్నారు. తాత్కాలిక ప్రభుత్వంలో హిందూ మైనార్టీలను క్రమబద్ధంగా హింసించే విధానంలో భాగంగానే ఈ హత్య జరిగిందని, మునుపటి నేరస్తులకు శిక్ష నుంచి మినహాయింపు ఇవ్వడంవల్లే ఇలాంటి సంఘటనలు యథేచ్ఛగా జరుగుతున్నాయని జైస్వాల్ చెప్పారు. ఇలాంటి ఘటనలను భారత్ ఖండిస్తోందని, మైనార్టీలు అందరినీ రక్షించడంలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం తన బాధ్యతను ఎట్టి పరిస్థితులలో విడిచిపెట్టవద్దని మరోసారి గుర్తుచేస్తున్నామన్నారు. మూకుమ్మడిగా భారీ ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు ప్రజ్వరిల్లుతున్న నేపథ్యంలో పదవీచ్యుతులై ఢాకా నుంచి ప్రధానమంత్రి షేక్ హాసీనా పారిపోయి భారత్‌లో తలదాచుకున్న అనంతరం భారత్‌బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు తీవ్ర తిరోగమన దిశలో పయనించాయి. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం మైనార్టీలను ముఖ్యంగా హిందువులపై దాడులను నియంత్రించడంలో విఫలమైన తర్వాత ఇరుదేశాల మధ్య సంబంధాలు నాటకీయంగా దెబ్బతిన్నాయి.

### భబేష్ హత్యను ఖండించిన కాంగ్రెస్

హిందూ నేత భబేష్ చంద్రరాయ్ దారుణ హత్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వం ఈ విషయంలో బంగ్లాదేశ్ ప్రభుత్వంతో చర్చించాలని, ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నప్పుడు భారత ప్రభుత్వం మౌనం వహించడం సరియైన విధానంకాదని, క్షేత్రస్థాయిలో హింసను లక్ష్యంగా చేసుకుంటుంటే వారికి అవకాశం ఇవ్వడం సమంజసం కాదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రత్యేకించి మన హిందూ సోదర సోదరీమణులు, మతాలకు చెందిన మైనార్టీలు నిరంతరం అక్కడ నివసిస్తున్నారని తెలియజేశారు. నరేంద్రమోదీ బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారుతో నవ్వుతూ సమావేశం నిర్వహించడమే ఆయన విఫలమయ్యారని, హిందూ సమాజానికి చెందిన భబేష్ చంద్రరాయ్ హత్య దీనికి రుజువని శనివారం మల్లికార్జున్ ఖర్గే తన హిందీ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ హత్యపై కాంగ్రెస్‌ప్రధానకార్యదర్శి,ఇన్‌చార్జి కమ్యునికేషన్స్ జైరాం రమేష్ స్పందించారు. బంగ్లాదేశ్‌లో హిందూ సమాజానికి కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలియజేశారు. నిందితులను కఠినంగా శిక్షించడంలో పారదర్శక చర్య తీసుకునేలా ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నాలు కొనసాగించాలని కోరారు.

## అసత్య ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

అప్రమత్తంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు. ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లకు సంబంధించి శనివారం హైదరాబాద్‌లోని పౌరసరఫరాల భవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్,వినియోగదారుల వ్యవహారాలు,ఆహార,పౌర సరఫరాల శాఖ జాయింట్ కమిషనర్ ప్రియాంకా అలే, డైరెక్టర్ ప్రసాద్ తదితరులతో కలసి జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆదిలాబాద్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి దలసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు.

**యాసంగిలో ధాన్యం దిగుబడి మరో రికార్డు కానుంది :**

యాసంగిలో ధాన్యం దిగుబడి మరో రికార్డు కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగాఈ సీజన్ లో రైతాంగం 57 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, రికార్డ్ స్థాయిలో 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానుందని ప్రభుత్వ అంచనా ఉందన్నారు. ఇందులో 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆయన వెల్లడించారు. ధాన్యం కొనుగోలు అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఎక్కడ ఏలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండ అన్ని జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ లో 66.7 లక్షల ఎకరాల్లో సాగు చేయగా 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని, ప్రస్తుత రబీ సీజన్ లో 57 లక్షల ఎకరాల్లో సాగుకు గాను 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉందని, ఈ రెండు సీజన్లు కలిపిమొత్తం 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుదన్నారు. ఇది తెలంగాణాలో మాత్రమే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు యావత్ భారతదేశంలోనే అరుదైన రికార్డ్ నమోదు చేసుకోనుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు సున్నిత మైన అంశమని అధికారులు అప్రమత్తంగా ఉంటూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతాంగాన్ని చైతన్యపరచాలని సూచించారు.

**ఇప్పటి వరకు 5.77లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు :**

ఏప్రిల్ రెండో వారం పూర్తి అయ్యేనాటికి 8.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరగా ఇప్పటికే 5.77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.ఇందులో సన్నరకాలు 3.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉండగా 1.98 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు రకాలనీ ఆయన వివరించారు. సన్నాలు పండించిన రైతాంగానికి బోనస్ లు ఎప్పటికప్పుడు వారి వారి ఖాతాలలో జమ చేస్తున్నామన్నామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వం 8,329 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి నిర్ణయం తీసుకోగా ఇప్పటికే 7,337 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని చెప్పారు. .సుమారు 88 శాతానికి పై బడి దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాగా ఇవి పి.ఏ.సి.ఎస్,ఐ. కే. పి గ్రూపుల ఆధ్వర్యంలో నడుస్తున్నాయన్నారు. నిజామాబాద్, కామారెడ్డి, సిద్ధిపేట, నల్లగొండ జిల్లాలో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా మిగిలిన జిల్లాలో వరికోతలను దృష్టిలో పెట్టుకుని ప్రారంభిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.ఆయా దాన్యం కొనుగోలు కేంద్రాలకు గ్రేయిన్ కాలిపర్స్, ఎలక్ట్రానిక్ తూకపు మిషన్లు, మాయిశ్చర్ మీటర్లతో పాటు టార్పాలిన్లు,క్లినర్లు,హస్క్ రిమువర్ వంటి యంత్రాలను తరలించినట్లు ఆయన చెప్పారు. మొత్తం 17.5 కోట్ల గన్ని బ్యాగులు అవసరం ఉండగా 9.45 కోట్లు కొత్తవి,8.05 కోట్లు పాతవి ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రస్తుతం 9.23 కోట్ల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నట్లు ఆయన చెప్పారు. ఫిలిప్పీన్స్ తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం ఎగుమతి చేయాలని నిర్ణయించామన్నారు. ఇప్పటికే మొదటి దశలో 12,500 మెట్రిక్ టన్నులు పంపించాగా రెండో దశలో పంపిణీకి రంగం సిద్ధమైందని తెలిపారు.

## ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్లను అడ్డుకోవాలి

### ఎఐఎస్‌ఎఫ్ డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా రానున్న విద్యాసంవత్సరానికిగాను ముందస్తూ అడ్మిషన్లు నిర్వహిస్తు, ప్రచార హోర్డింగ్‌ల ద్వారా హోరెత్తిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాల యాజమన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్‌ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్‌లు డిమాండ్ చేశారు. ఇంత జరగుతున్న విద్యాశాఖ, ఇంటర్ బోర్డుకు చెందిన కొంతమంది అధికారులు విద్యాసంస్థల యాజమాన్యాలకు తొత్తులుగా మారి ఏమి పట్టనట్లుగా వ్యవరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఫర్ల పేరుతో ఈ తేదిలోపు అడ్మిషన్ తీసుకుంటే ఇంత ఇంత ఫీజు రాయితీ అంటూ ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల వారు విద్యను వ్యాపారంగా మార్చారని, నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహించడమే కాకుండా అడ్మిషన్ ఫీజు పేరిట వేలాది రూపాయలు వసూలు చేస్తున్నరన్నారు. మరోవైపు నిబంధన విధంగా టెక్నో ,ఈటెక్నో, వరల్డ్, ఒలంపియాడ్, వంటి పేర్లతో ప్రచారం చేస్తు కార్పొరేట్ కళాశాలల వారు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ఇండ్ల వద్దకు వెళ్లి మాయమాటలు చెప్పి అందిన కాడికి దండుకుంటున్నారని విమర్శించారు. విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ, తనిఖీలు లేకపోవడం మూలంగానే ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల వారు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారని, సిఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ కూడా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో తక్షణమే విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు.

## ప్రభుత్వానిది సాహసమే

(మొదటి పేజీ తరువాయి)

బాపూజీ నగర్‌లో సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో అధికారులు, నాయకులతో కలిసి సహపంక్తి భోజనం ఎమ్మెల్యే కూనంనేని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం అభినందనీయమని అన్నారు. రేషన్ షాపుల నిర్వహనను అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్‌కుమార్, వైఎస్ గిరి, బట్టు మురళీ, విజయ్, రాంబాబు, హెచ్ మధు, ఆదినారాయణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలు రావాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో ఐటి, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని, తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోనున్నామని, ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామన్నారు. టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్ పరిశీలించామని, నీరు మన సంస్కృతికి, అభివృద్ధికి ప్రతీక అన్నారు. హైదరాబాద్‌లో మూసీ నది ప్రక్షాళనకు కొంతమంది అడ్డుపడుతున్నారని సిఎం అన్నారు. ఢిల్లీలో కాలుష్యంతో అన్ని సంస్థలకు సెలవులు ఇస్తున్న పరిస్థితి ఉందని, కేవలం కాలుష్యంతో ఢిల్లీ నగరం స్థంభించే పరిస్థితి ఉండగా, మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. ఈ కారణంగా హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళన చేయాలని చెబుతున్నామన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలని సిఎం వివరించారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## రైతు మహోత్సవ పోస్టర్ విడుదల



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 నుండి 23 వరకు నిజామాబాద్ జిల్లాలో జరగనున్న రైతు మహోత్సవం వాల్ పోస్టర్, కరపత్రంను హైదరాబాద్‌లోని వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం డైరెక్టర్ బి.గోపి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఈ రైతు మహోత్సవంలో తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన రైతులు వేలాదిగా తరలి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి స్టాల్స్ దాదాపు 150 స్టాల్స్‌ను రైతు మహోత్సవంలో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పోస్టర్, కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ కె. విజయ్ కుమార్, జాయింట్ డైరెక్టర్లు బాలు, వై సుచరిత, అసిస్టెంట్ డైరెక్టర్లు మేరీ రేఖ, రత్నాకర్ పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టాన్ని తిప్పికొట్టాలి

- మతాలు, కులాలకు అతీతంగా పౌరులందరూ ఏకమవ్వాలి
- రైతు ఉద్యమం తరహాలో మరో పోరాటానికి నాంది పలకాలి
- 'వక్ఫ్ సవరణ చట్టం ఎవరికోసం?' రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు




**ప్రజాపక్షం/హైదరాబాద్**

వక్ఫ్ బోర్డు చట్ట సవరణకు వ్యతిరేకంగా మతాలు, కులాలకు అతీతంగా దేశ పౌరులందరూ ఏకమై తిప్పికొట్టాలని పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు మేధావులు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త రైతు ఉద్యమం తరహాలో మరో పోరాటానికి నాంది పలికి ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిన బూనాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో "వక్ఫ్ సవరణ చట్టం ఎవరి కోసం?" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి సహాయ కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఇ.టి.నరసింహ, ప్రముఖ కాలమిస్ట్ తెలుక కృష్ణప్రసాద్, ఎంబిటి అధికార ప్రతినిధి అమ్జదుల్లా ఖాన్, ఇన్సాఫ్ రాష్ట్రఅధ్యక్షులు, మునీర్ పటేల్, జర్నలిస్ట్, రచయిత స్కైబాబా, భారత జాతీయవాదుల ఉద్యమం, జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ అలీ జుబేర్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ నవీద్, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మౌలానా ఫసియుద్దీన్ ఖాస్మి, ముస్లిం ఐక్యత, అభివృద్ధి ఉద్యమం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ సుభాన్, ఆల్ ఇండియా సూఫీ ఉలేమా కౌన్సిల్, అధ్యక్షుడు మౌలానా ఖైరుద్దీన్ సూ, జామియత్ ఎ అహ్లే హదీస్, తెలంగాణ ప్రతినిధి డాక్టర్ ఆసిఫ్ ఉమ్రీ, జమాత్ ఎ ఉలేమా ఎ హింద్ ప్రతినిధి మొహబూబ్ మదానీలతో పాటు పలువురు మేధావులు పాల్గొన్నారు. తెలుక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని వెచ్చించి మరీ వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణను సాధించుకుందని విమర్శించారు. ఈ బిల్లు ఆమోదం పొందేందుకు అవకాశవాదులైన ఆంధ్రప్రదేశ్ సిఎం నారా చంద్రబాబునాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌లు బేరమాడి మరీ వారి డిమాండ్లను నెరవేర్చుకున్న తర్వాతే ఈ బిల్లుకు మద్దతును ప్రకటించారని విమర్శించారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా సుప్రీం కోర్టులో పిల్ దాఖలు చేశారని తెలిపారు. ఒక వైపు న్యాయపోరాటం, మరో వైపు ప్రజా ఉద్యమాలతో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని చెప్పారు. కేరళలో జరగనున్న సిపిఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఓ విధానపరమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. వి.ఎస్.బోస్ మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డ్ చట్టం సవరణ కేవలం ముస్లింలకు మాత్రమే అన్యాయం జరుగుతుందని భావించరాదన్నారు. ఈ చట్ట సవరణతో ప్రధాని మోదీ రాజకీయ జీవితం పరిసమాప్తం కానుందన్నారు.

ఇటి నరసింహా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రజలను విడదీసేందుకు ఎన్ని కుట్రలు పన్నినా వాటిని సిపిఐ తిప్పి కొడుతుందని, ఇందుకు అవసరమైతే ప్రాణ త్యాగాలకు సైతం వెనకాడబోమని స్పష్టం చేశారు. వందల ఏళ్లుగా ఉన్న అనేక మసీదులు, ఈద్గాలు, ఆలయాలకు సంబంధించి ఏలాంటి కాగితాలు లేవని, కేంద్ర ప్రభుత్వానికి ధైర్యం ఉంటే వాటిని స్వాధీనం చేసుకోవాలని సవాల్ చేశారు. అమ్జదుల్లా ఖాన్ మాట్లాడుతూ ఉమ్మడి ఏపి సిఎంగా 1994లో బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు వక్ఫ్‌బోర్డ్ భూముల అన్యాక్రాంతానికి నాంది పలికారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్.రాజశేఖర్ రెడ్డి మొదలు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎంగా బాధ్యతలు చేపట్టిన కెసిఆర్ వరకు అందరూ వక్ఫ్ బోర్డ్ భూములను కొల్లగొట్టిన వారేనని విమర్శించారు. వారి ద్వారాలు తెరిస్తే ప్రధాని మోదీ ఏకంగా వక్ఫ్ బోర్డ్ భూములను లూటీ చేసేందుకు వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ప్రస్తుత న్యాయ వ్యవస్థను పరిశీలిస్తే సుప్రీం కోర్టు ద్వారా న్యాయం జరుగుతుందన్న నమ్మకం పెద్దగా లేదని, అక్కడ న్యాయం జరిగినా జరగక పోయినా, వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణ వ్యతిరేక ఉద్యమానికి సిపిఐ న్యాయకత్వం వహించాలని, తామంతా భాగస్వామ్యమౌతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎన్.శ్రీకాంత్, షంషుద్దీన్, ఎండి. సలీం, సలీమ్ ఖాన్, కాంపల్లి శ్రీనివాస్, గ్యార నరేష్, మహమూద్ పాల్గొన్నారు.

# మేమేమీ తక్కువ కాదు

- జెఇఇలో మెరిసిన ఎస్‌సి గురుకుల విద్యార్థులు
- అడ్వాన్స్‌కు అర్హత పొందిన 525 మంది
- గురుకుల చరిత్రలోనే కొత్త రికార్డు




**ప్రజాపక్షం/హైదరాబాద్**

కార్పొరేట్ సంస్థల విద్యార్థుల కంటే తామేమీ తక్కువ కాదని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ విద్యార్థులు నిరూపించారు. జెఈఈ మెయిన్స్ 2025లో గురుకులాలకు చెందిన 525 మంది విద్యార్థులు 61 శాతం కంటే అధికంగా మార్కులు సాధించి, జెఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించారు. ఈ ఫలితాలు గురుకుల సంస్థ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా సాధించడం ఒక సువర్ణ అధ్యాయమని గురుకులాల కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిణి అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి చొరవతో ప్రైవేట్ కోచింగ్ సంస్థలకు ధీటుగా తమ విద్యార్థులకు జెఈఈ శిక్షణ ఇస్తున్నామని వర్షిణి తెలిపారు. జెఈఈ 2025 మెయిన్స్‌లో ( జనవరి , ఏప్రిల్‌లో ) రెండు విడతల్లో జరిగిన పరీక్షల్లో అత్యధిక శాతం సాధించిన విద్యార్థుల సంఖ్య ఈ విధంగా ఉంది. 90 పై శాతం సాధించిన విద్యార్థులు 40, 80 పై శాతం సాధించిన విద్యార్థులు 164 ఉన్నారు. గౌలిదొడ్డి బాలుర కళాశాలకు చెందిన ఆర్. మణి దీప్ 99.03, ఎస్.చరణ్ తేజ 98.30, రామ్ చరణ్ తేజ 98.08, అలాగే బాలికల కళాశాల విద్యార్థినిలు బి. తేజస్విని 98.27, కె. కీర్తన 96.71, షేక్‌పేట గురుకులాలకు చెందిన టి. అక్షయా 97.87, నల్లగొండ జిల్లా జివి గూడెం కళాశాలకు చెందిన కె. కీర్తన 96 .71 శాతం మార్కులను సాధించి ముందంజలో ఉన్నారు.

**అభినందనలు తెలిపిన సిఎం..**

ఈ సందర్భంగా విజయాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అందుకు కృషి చేసిన సిబ్బందిని, సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎస్‌సిడిడి ముఖ్యకార్యదర్శి ఎన్. శ్రీధర్, గురుకులాల కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిణి ప్రత్యేకంగా అభినందించారు. గురుకుల ప్రతిభ కేంద్రంలో (సిఓఇ) విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి సంస్థ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలతో మంచి ఫలితాలు సాధించడం జరిగిందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యాలయాల సంస్థ కార్యదర్శి తెలిపారు. అనుభవజ్ఞులైన ప్రధానాచార్యులను, నిష్టాతులైన బోధనా సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. మైక్రో షెడ్యూల్‌ని పటిష్టంగా అమలు పర్చడం, నిరంతర మూల్యాకనం, ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేయడం, లక్ష్యానికి అనుగుణంగా నిరంతరం పర్యవేక్షణతో ఈ ఫలితాలు సాదించేందుకు దోహదపడిందన్నారు. మే 18న నిర్వహించనున్న జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో పైన పేర్కొన్న విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి ఐఐటిలో సీట్లు సాధించేందుకు ప్రత్యేక కోచింగ్ క్యాంపులను నిర్వహిస్తూ అత్యధిక సంఖ్యలో విద్యార్థులుఅర్హత పొందేవిధంగా కార్యాచరణ ప్రణాళికను అమలు పరుస్తున్నామని తెలిపారు.

**జెఈఈ ప్రవేశ పరీక్షలోబిసి గురుకుల విద్యార్థుల విజయ భేరీ**

జెఈఈ ప్రవేశ పరీక్షలో బిసి గురుకుల విద్యార్థులు విజయ భేరీ మోగించారు. 97.43 శాతం, నవదీప్, 94.10 శాతం రాజశేఖర్ రెడ్డి, 93.02 డి. తరుణ్, 92.08 ఎం. జాహ్నవి, 91.82 కె. స్వాతి, 90 పైగా పర్సంటైల్ సాధించిన ఏడుగురు అబ్బాయిలు, మొత్తం 63 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. విద్యార్థులను బిసి సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్, ఎంజెపి కార్యదర్శి బడుగుల సైదులు అభినందించారు. జాతీయ స్థాయిలో ఐఐటి, ఎన్ఐటిలో 2025 26 సంవత్సరంలో ప్రవేశం కోసం నిర్వహించిన జెఈఈ మెయిన్స్ ప్రవేశ పరీక్షలో బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో అర్హత సాధించారు. 90కి పైగా శాతం 9 మంది విద్యార్థులు సాధించగా, మొత్తం 63 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు.

**పర్సంటేజ్ సాధించిన విద్యార్థులు..**

ఎం. నవదీప్(97.43), వై.రాజశేఖర్ రెడ్డి (94.10), డి.తరుణ్(93.02), ఆర్. వరుణ్ (91.68), ఎన్.శ్రీకాంత్(91.68), డి.ఆశిష్(91.12), సిహెచ్. సాయి ప్రసన్న(90.46), అమ్మాయిలు ఎం. జాహ్నవి(92.08), కె.స్వాతి(91.82), మొత్తం 63 మంది విద్యార్థులు అర్హత సాధించగా, వారిలో 32 మంది అబ్బాయిలు, 31 మంది అమ్మాయిలు ఉన్నారు. 80 కంటే ఎక్కువ శాతం సాధించిన వాళ్లలో 23 మంది అబ్బాయిలు, 18 మంది అమ్మాయిలు ఉన్నారు. అధిక శాతం సాధించిన, క్వాలిఫై అయినా విద్యార్థులను బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంజెపి కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.

## టోల్‌ప్లాజా వద్ద లారీ బీభత్సం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని కోమల్ల టోల్‌ప్లాజా వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. లారీ డ్రైవర్ తాగిన మైకంలో అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో టోల్ బూత్ మొత్తం ధ్వంసం కాగా అందులో పని చేస్తున్న ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన మక్కల శంకర్ అనే లారీ డ్రైవర్ తన లారీని తీసుకుని హైదరాబాద్ నుండి హన్మకొండకు వెళ్తున్న క్రమంలో టోల్‌ప్లాజా వద్దకు రాగానే డ్రైవర్ అప్పటికే మద్యం సేవించి లారీని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఉండడంతో లారీ అదుపుతప్పి టోల్ బూత్‌ను అతివేగంగా ఢీకొట్టడమే గాకుండా అక్కడే ఉన్న టీఎస్ 07ఈవి 0749 నెంబర్ గల చుక్క వెంకటరమణకు చెందిన షిఫ్ట్ డిజైర్ వాహనాన్ని సైతం ఢీకొట్టింది. ఈ సంఘటనలో టోల్‌ప్లాజాలో పని చేస్తున్న బండి శ్రీకాంత్‌గౌడ్ అనే వ్యక్తికి గాయాలు కాగా అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. సంఘటన సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు.

# హైదరాబాద్ స్థానిక సంస్థల.. ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు ప్రకటించారు. పోలింగ్‌కు ఎవరూ హాజరు కావద్దని, పార్టీ తరపున విప్ కూడా జారీ చేస్తామని తెలిపారు. ఎవరైనా విప్ ధిక్కరించి, ఓటింగ్‌కు వెళ్తే సస్పెండ్ చేస్తామని పార్టీ కార్పొరేటర్‌లను హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో శనివారం బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహకాల్లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ పోలింగ్‌కు బిఆర్ఎస్ దూరంగా ఉంటుందన్నారు. బలం లేదు కాబట్టే అభ్యర్థిని పోటీలో పెట్టలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి ఎన్నిక అక్టోబర్‌లో ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ నెల 27న హనుమకొండలో జరిగే సభ తర్వాత కొత్తగా పార్టీ సభ్యత్వాలు తీసుకుంటామని, ఇకపై డిజిటల్ సభ్యత్వాలు తీసుకోవాలని నిర్ణయించామని తెలిపారు. అన్ని విషయాలపై అవగాహనతో మట్లాడగలిగేలా కార్యకర్తలకు త్వరలో శిక్షణ ఇస్తామన్నారు. ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, చేవెళ్లకు ఉప ఎన్నికలు ఖాయం అన్నారు. చేసినవి చెప్పుకోనందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామన్నారు. 17 నెలల్లో బిఆర్ఎస్ గ్రాఫ్ బాగా పెరిగిందన్నారు. ప్రస్తుతం హైడ్రా, మూసీ, హెచ్‌సియు భూముల పేరుతో అరాచకాలు చేస్తోందన్నారు. హైడ్రా హడలతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పతనమైందన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులతో తెలంగాణకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌గాంధీలపై ఈడి ఛార్జ్‌షీట్ పెడితే రేవంత్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ప్రధా ని మోదీ, సిఎం రేవంత్ రెడ్డిలది దృఢమైన బంధం అని ఆరోపించారు. ఈ సన్నాహక సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్టీ ఎంఎల్‌సి సురభి వాణిదేవి, ఎంఎల్ఎలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, నాయకులు ఎం.ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

# బిజెపితో లోపాయికారీ ఒప్పందం

### టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** దొంగల ముఠాలా రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకున్న బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి బిజెపితో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్‌కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పనిచేసిన బిఆర్ఎస్ నేతలు చివరకు అక్రమాలపై కేంద్రం చర్యలు తీసుకోకుండా ప్రధాని మోదీకి దాసోహమయ్యారన్నారు. గాంధీ భవన్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పరిపాలనలో అప్పటి సిఎం, మంత్రుల బలహీనతలను ఆసరాగా తీసుకున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటాలను, నిధులను ఇవ్వకుండా అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తూ బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. పదేళ్లలో కేంద్రంలోని బిజెపి సర్కార్ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బిల్లులకు, ప్రధాని మోదీ తీసుకున్న అనాలోచన నిర్ణయాలన్నింటికీ మద్దతు ఇచ్చిన బిఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్‌ను ప్రశ్నించడం హాస్యాస్పదమన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను లిక్కర్ స్కామ్ నుంచి కాపాడడానికి బిజెపికి ఊడిగం చేసిది నిజం కాదా? అని ఆయన ప్రశ్నించారు. బిజెపికి కట్టు బానిసలా కెటిఆర్ పనిచేస్తున్నారన్నారు. రెండు పార్టీలు కలిసి హెచ్‌సియు భూములపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ అండ చూసుకునే సంఖ్యా బలం లేని బిజెపి ఎన్నికల్లో పోటీ చేస్తోందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకే కెటిఆర్ తాపత్రయ పడుతున్నారన్నారు. పదిహేను నెలల స్వల్ప కాలంలో రికార్డు స్థాయిలో పెద్దఎత్తున ఉద్యోగాలివ్వడం, రైతు, మహిళా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం, బిసిలకు 42 రిజర్వేషన్లు ఇవ్వడం, ఎస్‌సి వర్గీకరణ చేయడం, పేదలకు సన్న బియ్యం అందించడం వంటి గొప్ప పథకాలను, పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నేతలు విమర్శించడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు.

# సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ

### సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో మంత్రి తుమ్మల భోజనం



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** దేశంలో పేదలకు సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా శనివారం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో లబ్ధిదారుడు గుడిబండ్ల రాజారావు ఇంట్లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఇంచార్జ్ కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి భోజనం చేశారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కూలీ చేసుకునే కుటుంబం నేడు సంతోషంతో సన్న బియ్యం భోజనం చేస్తున్నారన్నారు. గతంలో ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా అందించే దొడ్డు బియ్యం బయట మార్కెట్‌లో రూ.10లకు అమ్ముకుని కూలీ చేసిన డబ్బులతో సన్నబియ్యం కొనుక్కోవాల్సి వచ్చేదన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా రైతులకు కూడా లాభం జరగాలని ప్రభుత్వం క్వింటా సన్నధాన్యంపై మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ చెల్లించి రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిందన్నారు. అంతకు ముందు రఘునాథపాలెం మండలం బూడిదంపాడు పుతానితండా, జెడ్పిరోడ్డు నుంచి వాంకుడోత్ తండా రోడ్డు వరకు రూ.2.50 కోట్లతో చేపట్టిన బిటి రోడ్డు నిర్మాణ పనులకు, బూడిదంపాడు ఎస్సి కాలనీ నందు రూ.80 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, ఆర్అండ్‌బి రోడ్డు నుండి బూడిదంపాడు గ్రామం వరకు రూ. 1.50 కోట్లతో నిర్మించనున్న అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసి ఈవో దీక్షారైనా, ఆర్అండ్‌బి ఎస్ఈ యుగంధర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, డిఎల్‌పివో రాంబాబు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్నవెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్ తాతా రఘురాం, నాయకులు చోటాబాబా, వాంకుడోత్ దీప్లా నాయక్, తుమ్మలపల్లి నర్సింహారావు, బాలాజీ నాయక్, కొంటెముక్కుల నాగేశ్వరరావు, కళ్యాణం వెంకటనర్సయ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్మిక వ్యతిరేక పార్టీ

### మే 20న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు : మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** కార్మికుల శ్రమ, చమట చుక్కలు లేకపోతే ఈ ప్రపంచమే నడవదని, కార్మికుల పట్ల కేంద్ర వైఖరి దుర్మార్గంగా ఉందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలన్నారు. మే 20న దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మె కు బిఆర్ఎస్ పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మాజీ మంత్రి హరీష్‌రావు వెల్లడించారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో టిటిఎఫ్ భవన్‌లో జరిగిన కార్మిక సంఘాల సదస్సులో మాజీ మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 50 శాతం మంది కార్మికులు అంగీకరిస్తేనే యూనియన్ పెట్టాలని కార్మిక వ్యతిరేక నిబంధనలను పెట్టిందన్నారు. కార్మికులను మేనేజ్ చేసి అక్కడ యూనియన్ లేకుండా చేస్తుందన్నారు. ఇది సాధ్యమయ్యే పనేనా? యూనియన్ లేకుండా ప్రశ్నించే కార్మిక గొంతులుంటాయా ? అన్నారు. మొదటి నుండి బిజెపి కార్మిక వ్యతిరేక పార్టీ, బడాబాబులు, బడబడా పారిశ్రామిక వేత్తల పార్టీ అన్నారు, బడా పారిశ్రామికవేత్తలకు కేంద్ర బిజెపి సర్కార్ 16.50 లక్షల కోట్లు మాఫీ చేసిందన్నారు. కార్మికులకు 16వేల వేతనం ఇవ్వమంటే మనస్సు రాదని, పారిశ్రామిక వేత్తలకు కోట్లు రూపాయలు మాఫీ చేస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ చేయమన్న, కార్మికులకు ఆరోగ్య భద్రత, కల్పించమన్న వీరికి చేతులు రావన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయమన్న బిజెపి సర్కార్ పట్టించుకోవటం లేదన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు కోసం మే 20న జరిపే సమ్మెలో కార్మిక సంఘాలతో పాటు బిఆర్ఎస్ శ్రేణులకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కిష్టపురం లక్ష్మణ్, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి, రాజనర్సు, గోపాలస్వామి, సాయిరాం, నర్సింలు, పిండి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# రఘునందన్‌రావుపై చర్యలు తీసుకోవాలి

### ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** చిత్రపురికాలనీ అవినీతికి కారణం అయిన ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్‌రావుపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తమ పోరాటాలు కొనసాగిస్తామని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. చిత్రపురి కాలనీ అవినీతి, అక్రమాలను నిరసిస్తూ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద శనివారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.

ధర్నాను ఉద్దేశించి నరసింహ మాట్లాడుతూ.. ప్రభుత్వం మారిన తర్వాత కూడా గత ప్రభుత్వం అవినీతి ఇంకా కొనసాగుతున్నదని, ఈ విషయంపై సిపిఐ ఎంఎల్ఏ కూనంనేని సాంబాశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ద్వారా అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తామని, దీనిపై న్యాయం జరిగే వరకూ పోరాడుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు నాయకులు కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు దిడ్డి సుధాకర్, నవోదయం పార్టీ నాయకులు పటేల్, భద్ర, కస్తూరి శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ చిత్రపురి కాలనీ అవినీతి అక్రమాలు ఆగాలంటే ప్రస్తుత అక్రమ కమిటీ రద్దు చేసి, అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే ఈ విషయంపై స్పందించి కమిటీని రద్దు చేయాలని కోరారు.

# పెరిగిన వేతనాలు జూన్ 2021 నుండి ఇవ్వాలి

### ఎమ్మెల్సీ కోదండరాం డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** బస్తీ దవాఖానాలో సపోర్టింగ్ స్టాఫ్‌కు పెరిగిన వేతనాలు జూన్ 2021 నుండి ఇప్పించాలని ఎమ్మెల్సీ సి.కోదండరాం డిమాండ్ చేశారు. బస్తీ దవాఖానాలలో పని చేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్‌కు ప్రభుత్వ ఉత్తర్వుల జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇటీవల పెరిగి వస్తున్నాయి. సపోర్టింగ్ స్టాఫ్‌ల యొక్క బేసిక్ వేతనంలో జీఎస్‌టి, ఇతర మినహాయింపులు చేయడం వలన సపోర్టింగ్ స్టాఫ్‌కు చేతికి జీతం కేవలం రూపాయలు 9917 రావడం జరుగుతుంది. కానీ కనీస వేతనం 13,600 నగదు రావలసి ఉన్నదని ఎమ్మెల్సీ కోదండరాం వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ దృష్టికి శనివారం తీసుకెళ్లారు. 2019 సంవత్సరంలో కాంట్రాక్ట్ విధానంలో నియామకమై 6 సంవత్సరాల నుండి నుండి కాంట్రా క్ట విధానంలో పని చేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్‌ను కాంట్రాక్ట్ విధా నం నుండి మార్పు చేసి ఇటీవల ఏజెన్సీలకు అప్పజెప్పడం జరిగిందని, తిరిగి వీరిని కాంట్రాక్ట్ విధానంలో పని విధానంను అమలు చేస్తున్నారని తెలిపారు. బస్తి దవాఖాన ఏర్పాటు అయిన 2018 నుండి కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్‌లలో నియామకమై నేటివరకు పని చేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్‌ల యొక్క వేతనాలలో మినహాయించిన ప్రావిడెంట్ ఫండ్ కాంట్రిబ్యూషన్ అమౌంట్‌లు సపోర్టింగ్ స్టాఫ్ అకౌంట్‌లలో పూర్తి పెండింగ్ పీరియడ్ అమౌంట్‌ను స్టేట్ హెల్త్ సొసైటీ, డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటీ, ఏజెన్సీల నుండి జమ చేయించుటకు వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ ఆర్.వీ.కర్ణన్‌కు వినతి పత్రం అందిసినట్లు టిజెఎస్‌కెవి కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన కాంట్రాక్టు, ఔట్ సోర్సిం గ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మంగళపాటీ సుమన్, కన్వీనర్ మెతుకు ఉప్పలయ్య, స్వప్న, శాంతమ్మ, పావని, హారిక,అనిత, అంబికా, మహేష్, భావిక, లావణ్య తదితరులు పాల్గొన్నారు.


**సూపరింటెండెంట్ కార్యాలయం, నీలోఫర్ హాస్పిటల్,**
**రెడ్ హిల్స్, హైదరాబాద్.**

**Rc.No.GS/NH/2025/777** టెండర్ ప్రకటన **తేది: 17.04.2025**

హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి 2025-2026 ఆర్థిక సంవత్సరానికి (ఒక ఏడాది) కొన్ని ల్యాబ్ కెమికల్స్, కిట్లు, జనరల్ & ఎలక్ట్రికల్ వస్తువులు & స్టేషనరీ వస్తువులను సప్లయ్ చేయడానికి ప్రముఖ కంపెనీలు / సంస్థల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. టెండర్ ఫారమ్‌తో పాటు నిబంధనలు, షరతులు సూపరింటెండెంట్, నిలోఫర్ కార్యాలయం నందు అందుబాటులో ఉన్నాయి. **సూపరింటెండెంట్, నీలోఫర్ హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ, హైదరాబాద్‌కు అనుకూలంగా డి.డి రూపంలో ప్రతీ టెండర్ ఫారమ్‌కు రూ.3,000/- జిఎస్‌టితో పాటు చెల్లించి ఏదైనా పనిదినం రోజున ఉ.11.00గం.ల నుండి మ.3.00గం.ల మధ్య పొందవచ్చును.**
**ప్రతి టెండర్‌కు జతపరచవలసిన ఇఎండి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:** 1. ల్యాబ్ కెమికల్ & కిట్స్: రూ.50,000/-, 2. జనరల్ & ఎలక్ట్రికల్ వస్తువులు: రూ. 30,000/-, 3. స్టేషనరీ వస్తువులు: రూ. 30,000/-.
**టెండర్ షెడ్యూల్:** 1. టెండర్ ఫారమ్‌ల అమ్మకపు తేదీ: 21-04-2025, 2. టెండర్ ఫారమ్ అమ్మకపు చివరి తేదీ: 02-05-2025, 3. సీల్డ్ టెండర్ ఫారమ్ సమర్పణ / స్వీకరణకు చివరి తేదీ: 02-05-2025 మధ్యాహ్నం 12:30 గంటల వరకు, 4. సీల్ టెండర్ల తెరవడం: 02-05-2025 మధ్యాహ్నం 03:00 గంటల వరకు, 5. సీల్ టెండర్ల తెరిచే స్థలం: **హైదరాబాద్‌లోని నీలోఫర్ హాస్పిటల్ బోర్డు రూమ్.** మరిన్ని వివరాలకు సూపరింటెండెంట్ కార్యాలయం, నీలోఫర్ హాస్పిటల్, మరియు హైదరాబాద్ నుండి పొందవచ్చు. (040-23394265)

**సం/- సూపరింటెండెంట్, నీలోఫర్ హాస్పిటల్, హైదరాబాద్.**
**DIPR R.O. No. : 551-PP/CL/ADVT/1/2025-26, Date: 19-04-2025**


**పురపాలక సంఘ కార్యాలయము, తూంకుంట,**
**మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లా**

**ఫైల్ నెం. F1/TMC/Chicken Waste /2025,** ఆసక్తి వ్యక్తీకరణ (EOI) **తేది: 17.04.2025**

**పని పేరు:** తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో సం.2025-2026 సం॥ నుండి 2027-28 సం॥ వరకు అనగా (3) సం సంవత్సరాల కాలవ్యవధికై. చికెన్, మటన్ మరియు చేప యొక్క వ్యర్థాలను సేకరించడం - నిమిత్తం - సీల్డ్ కొటేషన్‌ను సమర్పించుటకై - ఆసక్తి - అనుభవం ఉన్న నుండి టెండర్లు కోరుట గురించి.
**షరతులు:** 1. మున్సిపాలిటీల నుంచి పని అనుభవం. 2. రిజిస్టర్ అయిన వాహనం యొక్క వివరములు. 3. డ్రైవర్లు సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. 4. సంబందిత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి సరైన అనుమతులు కలిగి ఉన్న ఏజెన్సీలకు అప్పగించాలి. 5. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి ఉన్న కంపెనీకి సరఫరా చేసేటటువంటి సరఫరా దారులు మాత్రమే ఇట్టి దరఖాస్తు అప్లై చేసుకోవాలి. 6. ఏజెన్సీ యొక్క సరైన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు. 7. సీల్డ్ టెండర్లను స్వీకరించే లేదా తిరస్కరించే అధికారం కమిషనర్, తూంకుంట వారికి ఉంటుందని తెలియజేయనైనది. 8. కమిషనర్, తూంకుంట మున్సిపాలిటీ పేరిట తీసిన రూ.5,000/- డిడి తో పాటుగా ఈవోఐని సమర్పించాలి. 9. కలెక్షన్ మరియు సైంటిఫిక్ డిస్పోజల్ కోసం ఏడాది కాల పరిమితి కోసం చెల్లింపునకు సంబంధించి కోటెడ్ ఫీ మొత్తాన్ని ఏజెన్సీ వారు చెల్లించాల్సి ఉంటుంది. **సీల్డ్ రూపంలో ఆసక్తి వ్యక్తీకరణ సమర్పణ కోసం చివరి తేదీ:22.04.2025, సమయం: 03:00గం.** ఇతర వివరముల కోసం అన్ని పని దినములలో తూంకుంట మున్సిపాలిటీలో మంజూరు సెక్షన్లో సంప్రదించాలని కోరడమైనది. సంప్రదించాల్సిన నెంబర్: కమిషనర్ - 7995307809.

**సం/- కమిషనర్, తూంకుంట మున్సిపాలిటీ, మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లా.**
**DIPR R.O. No. : 569-PP/CL/ADVT/1/2025-26, Date: 19-04-2025**

## వచ్చే ఏడాది ఫైడల్ కాస్ట్రో శతజయంతి చిలీలో జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరణ



ప్రఖ్యాత క్యూబా విప్లవకారుడు, చారిత్రక నాయకుడు ఫైడల్ కాస్ట్రో శతజయంతి వేడుకలు వచ్చే ఏడాది ఆగస్టు నెలలో జరుగుతాయి. ఈ సందర్భంగా బయోగ్రాఫర్, క్యూబా రచయిత్రి కటియుస్కా బ్లాంకో కాస్ట్రో జీవిత చరిత్రను గ్రంథస్థం చేశారు. ఈ పుస్తకాన్ని శాంటియాగోలో ఆవిష్కరించారు. ''ఆల్ ద టైమ్ ఆఫ్ సెడార్ ట్రీస్''అనే శీర్షికతో బ్లాంకో రాసిన పుస్తకాన్ని చిలీ రాజధాని శాంటియాగోలో పుస్తకావిష్కరణ జరిగింది. ఫైడల్ కాస్ట్రో కుటుంబ సంపూర్ణ చరిత్రను ఈ సంపుటాల్లో ఆవిష్కరించినట్లు ఈ సందర్భంగా కటియుస్కా బ్లాంకో చెప్పారు. కాస్ట్రో బాల్యం, యవ్వనం, విప్లవజీవితం, క్యూబా ప్రభుత్వాధిపత్యం, ఆయన కుటుంబ నేపథ్యమంతా ఈ సంపుటాల్లో ఉందని ముందుమాటలో గిల్లెర్మో కాబ్రెరా రాశారు. ''ఇరవై సంవత్సరాలక్రితం నేను చిలీకి వచ్చాను, కాస్ట్రో గురించి లెక్కకుమిక్కిలిగా అనేక వ్యాసాలు రాసిన జర్నలిస్టు వోలోడియా టిటెల్బోయిమ్ సహాయంతో రైటర్స్ సొసైటీని ఆధారం చేసుకుని ఈ గ్రంథాన్ని రచించినట్లు ఆమె చెప్పారు. ఫైడల్ కాస్ట్రో వంటి ప్రపంచ ప్రఖ్యాత నాయకుడి జీవితం, ఆయన గమనం, స్ఫూర్తి, పనివిధానం, ఆలోచనల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలనుకునేవారికి ఈ పుస్తకం ఎంతగానో దోహదపడుతుందని ఆమె చెప్పారు. మూమెంట్ ఆఫ్ సాలిడారిటీ విత్ క్యూబాకు చెందిన సభ్యులు, లాటిన్ అమెరికా వైద్యకళాశాల గ్రాడ్యుయేట్ వృత్తినిపుణులు, అనేకమంది మేధావులు, జర్నలిస్టులు, అభ్యుదయవాదులు, దౌత్యవేత్తల సమక్షంలో వారి ప్రశంసలమధ్య ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. క్యూబా విప్లవకారుడు, రాజకీయవేత్త కాస్ట్రో 1926వ సంవత్సరం ఆగస్టు 13వ తేదీన జన్మించారు. 2016 నవంబరు 25వ తేదీన తన 90వ యేట క్యూబా రాజధాని హవానాలో కన్నుమూశారు. వచ్చే ఏడాది ఆగస్టులో ఆయన శతజయంతి కార్యక్రమాలు జరుగుతాయి.

## బిహార్‌లో 'ఇండి' కూటమి పటిష్టత

ఈ సంవత్సరం చివర్లో జరిగే బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఇండియా, ఎన్‌డిఎ కూటములు రెంటికీ ప్రతిష్టాత్మకం. ఇరువైపులా వ్యూహ–ప్రతివ్యూహాలు అప్పుడే ప్రారంభమైనాయి. ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌ని ముఖ్యమంత్రిగా ఎన్‌డిఎ కొనసాగిస్తుందా అన్నది సందిగ్ధం. ఇండియా కూటమికి ప్రజలు అధికారం అప్పగిస్తే ముఖ్యమంత్రి ఎవరన్న ప్రశ్న ఉండనే ఉంది. నితీశ్‌కుమార్ పలుకుబడిపై ఆధారపడి రాష్ట్రంలో దీర్ఘకాలంగా అధికారంలో భాగస్వామిగా ఉన్న బిజెపి ఈ పర్యాయం ముఖ్యమంత్రి పదవికి గురిపెట్టిం ది. ''2025 నుంచి 2030 వరకు మళ్లీ నితీశ్' అనే పోస్టర్లు జెడియు కార్యాలయం ముందు దర్శనమివ్వగా, 'ప్రస్తుత డిప్యూటీ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి (బిజెపి) నాయకత్వం కింద ఎన్‌డిఎ బిహార్ ఎన్నికలు గెలుస్తుంది' అని హర్యానా ముఖ్యమంత్రి నయబ్‌సింగ్ సైని ప్రకటించటం గందరగోళం సృష్టించింది. సైని ఒబిసి నాయకుడు. నితీశ్‌కుమార్ మోదీ ప్రభుత్వంలో ఉప ప్రధాని అవుతారని అంతకుముందు మరో బిజెపి నాయకుడన్నారు. అయితే బిజెపి మాత్రం అధికారికంగా ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ నాయకత్వంలోనే ఎన్‌డిఎ ఎన్నికల్లో పోటీ చేస్తుందని ప్రకటించింది. నమ్మండి–నమ్మకపోండి!. బిజెపి సొంత అభ్యర్థి ముఖ్యమంత్రి పదవి చేబట్టని ఏకైక హిందీ భాషా రాష్ట్రం బిహార్. మహారాష్ట్ర అనుభవం మన కళ్లముందే ఉంది. శివసేనను చీల్చి ఏక్‌నాథ్ షిండె ముఖ్యమంత్రిగా సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బిజెపి, ఆయన నాయకత్వంలోనే కూటమి ఎన్నికలకు వెళ్లింది. ఎన్నిక ల్లో సహజంగానే పెద్దపార్టీగా అవతరించిన బిజెపి షిండెను పక్కకుతోసి ముఖ్యమంత్రి పదవి చేబట్టింది. బిహార్‌లో అలాగే జరగదన్న గ్యారంటీ ఏదీ లేదు. ఎల్‌జెపి(రాంవిలాస్) తిరిగి ఎన్‌డిఎలోకి వచ్చినందున, బిజెపియే అత్యధిక సీట్లకు పోటీ చేస్తుంది. గతంలో లాగా చెరిసగం సీట్లు డిమాండ్ చేసే స్థితిలో నితీశ్‌కుమార్ లేరు. ఎన్నికల తర్వాత పూర్తికాలమో, సగం కాలమో బిజెపికి ముఖ్యమంత్రి పదవి అప్పగించక తప్పదు. బిహార్‌లో ఎన్‌డిఎ ప్రచార కార్యక్రమానికి ప్రధాని, హోంమంత్రి స్వయంగా సారధ్యం వహిస్తున్నారు. అనుకూల మీడియాను ఉపయోగించి ఇండియా కూటమిలో గందరగోళం సృష్టించటం కూడా వారి వ్యూహంలో భాగమే.

ప్రజాపక్షం
20-04-2025, ఆదివారం


ఇదిలా ఉండగా, ఈనెల 17వ తేదీన పట్నాలో జరిగిన భాగస్వామ్య పక్షాల నాయకుల సమావేశంలో ఇండియా కూటమి సమన్వయకర్తగా ఆర్‌జెడి నేత, మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవటంతో బిజెపి ప్రేరేపిత దుష్ప్రచారానికి తెరపడింది. ఈ సమావేశానికి ఆర్‌జెడి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఐ (ఎం), సిపిఐ(ఎంఎల్) నాయకులతో పాటు ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న ముఖేశ్ సహానీ వికాశ్ శీల్ ఇన్‌సాన్ పార్టీ (విఐపి) కూడా హాజరుకావటం విశేషం. లోక్‌జనశక్తి చీలిక గ్రూపు నాయ కుడు పరశ్ పాశ్వాన్ ఇండియా కూటమిలో చేరేందుకు దరఖాస్తు చేసుకున్నారు. ఒబిసి, ఇబిసి, ముస్లింలు, యాదవుల తో బలమైన అలయెన్స్‌ను కాంగ్రెస్ తలపెడుతున్నది. తేజస్వి అంతకు ముందు ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ నేతలు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలతో చర్చలు జరిపి వచ్చారు.

ఎవరు ఎవరికీ బి టీమ్ కాదన్న సంకేతం ఇవ్వటానికే ఇండియా కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదు. అయితే ఆర్‌జెడి ఆధిపత్యాన్ని అదుపు చేసేందుకే సమన్వయ కమిటీ ఎన్నిక. ఉమ్మడి కనీస కార్యక్రమం తయారీకి కూడా కమిటీని వేశారు. సమష్టి నాయకత్వంతో పనిచేస్తామని ప్రజలకు సంకేతం ఇచ్చారు.

సమన్వయ కమిటీ నాయకులు జిల్లాలు, తాలూకాలకు తమ ప్రచారాన్ని ఐక్యంగా తీసుకెళతారు. ప్రజలు విశ్వాసముంచి మెజారిటీ సీట్లు ఇస్తే పెద్దపార్టీ నాయకుడైన తేజస్వీ యాదవ్ ముఖ్యమంత్రి కావటం సహజ పరిణామం.

## జీవిత పాఠాలను నేర్పిన పుస్తకాలే మననేస్తాలు!

ఏమిటండీ...? మొబైల్ ఫోన్ చూస్తూ మీలో మీరే ముసిముసి నవ్వు లు చిందిస్తున్నారు అంది భార్య...తన భర్తతో కొంచెం ఆశ్చర్యంగానే...! ఏం లేదోయ్..నీ మనవడు విక్రమ్ నాకు వాట్సాప్‌లో పెద్ద టెక్ట్ మెసేజ్ పంపాడు ఈసారి..! అన్నాడు సంతోషంతో ఆ భర్త. విక్రమ్...!మీకు వాట్సాప్‌లో సందేశం పంపడమా..! వింతగా ఉంది ఏమిటో కొంచెం సూక్ష్మంగా చెప్పండి అని అడిగింది భార్య. తాతయ్య...చాలా సందర్భాల్లో మీకు పెద్దగా స్నేహితులు లేరనీ, ఎప్పుడూ పుస్తకాలే చదువుతుంటారనీ ఎగతాళి చేసేవాణ్ణి. మీరు సున్నితంగా నవ్వుతూ నాకు చెప్పారు. పుస్తకాలే మన నేస్తాలనీ..! నీకది ఎప్పుడో ఒకప్పుడు అర్థమవుతుందిలే.. రా..! అనేవారు. నా జీవితంలో జరిగిన కొన్ని అనూహ్య సంఘటనల వల్ల ఇప్పుదర్థమైంది.




మనతో అధికారమో, అవసరమో, డబ్బో, ఉద్యోగమో వున్నప్పుడు మన వెంట వున్న వాళ్లందరూ మన శ్రేయోభిలాషులు కాదనీ. మనం బాగున్నప్పుడు కాకుండా మనం బాధలో ఉన్నప్పు డు ఉండే చాలా కొద్దిమందే మన స్నేహితులనీ..! ఇక అప్పటినుంచి పుస్తకాలు చదవడం ఆరంభించాను. ఆ పుస్తకాలు నాకు ఎన్నో జీవితపాఠాలను చెప్పాయి. స్ఫూర్తి గీతాలను వినిపించాయి. ఓటమి విలువను తెలియజేశాయి. ఆనందాన్నియిచ్చాయి. బ్రతకడం నేర్పాయి. పదిమందికి సాయపడేలా దారిని చూపాయి. నా వెంట నడుస్తూ నన్ను ముందుకే నడిపిస్తున్నాయి. థాంక్యూ తాతయ్య అని పంపాడు నీ మనవడు అంటూ ఆ భర్త ఇంట్లోని తన లైబ్రరీ రూమ్ లోకి వెళ్ళిపోయాడు. మన ఇంట్లో లైబ్రరీ అంటే మరో దేవాలయం వంటిదే కదా మరి..!

ఈ డిజిటల్ ఇ–బుక్స్ యుగంలో విక్రమ్ లాగా చాలా మంది సోషల్ మీడియా లోనో లేదా తమ వ్యక్తిగత జీవితాల్లోనో ఎంజాయ్‌మెంట్ ఎంటర్‌టైన్‌మెంట్ చేస్తూ దాన్నే స్నేహం అనుకుంటున్నారు. పుస్తకాలు చదవడం ఎప్పుడో మానేశారు. బతుకు పుస్తకాన్ని ఆస్వాదిస్తూ, శోధించడాన్ని పక్కన పెట్టేశారు. మొబైల్ ఫోన్లో సాంకేతికత చాటున తమ సమయాన్ని వినియోగిస్తూ కొన్ని సందర్భాల్లో విచక్షణను సైతం వదిలేస్తున్నారు. పుస్తకాల ప్రాధాన్యత గురించి చెప్పే వాళ్ళు కూడా చాలా తక్కువ అయ్యారు. పుస్తకాలను బహుమతులుగా ఇచ్చే పాత రోజులు మళ్లీ మన నవ ప్రపంచంలో పుట్టుకు రావాలి. మొక్కలు నాటి పెంచడం, పుస్తకాలు చదువు తూ జీవించడం మన నిత్యజీవితపు సంఘటనలు కావాలి. అలా జరిగితేనే బాధ్యత గల యువతరం మన సమాజ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది.

సత్యం, అహింస విశిష్టతను టాల్‌స్టాయ్ రచనల నుండి స్ఫూర్తి పొంది సత్యాగ్రహంను నడిపాననీ, జీవిత సంగ్రామంలో నిరాశ నిస్పృహలు ఆవరించినప్పుడూ భగవద్గీత నన్ను నడిపించిందనీ అంటారు మన మహాత్మా గాంధీజీ. ఆయన ఆత్మకథ 'ది స్టోరీ ఆఫ్ మై ఎక్స్ పెరిమెంట్స్ విత్ ట్రూత్' పుస్తకం ప్రపంచంలోని అన్ని ప్రముఖ భాషల్లో అనువాదం చేయబడింది. కోట్లమంది జీవితాలకు మార్గదర్శిగా నిలిచింది. దశాబ్దాలుగా కాలగమనానికి ముందుమాటలు రాస్తూనే ఉంది. ఎంతోమంది విశ్వవిఖ్యాతలకు గాంధీజీ ఆత్మకథ ఓ స్ఫూర్తి దీపపు శిఖరం. ప్రపంచ స్థాయి ఉద్యమాల్లో నేటికీ గాంధీజీ జీవన విధానాలే మనకు దారి చూపుతున్న మైలు రాళ్ళుగా వున్నాయి.

పేపర్ బాయ్ నుంచి నేను మీకు సందేశాన్నిచ్చే స్థాయిలో వున్నానంటే ''లైట్ ఫ్రమ్ మెనీ ల్యాంప్స్'' పుస్తకం నా జీవితాన్ని విపరీతంగా ప్రభావితం చేసిందంటారు భారతరత్న అబ్దుల్ కలాం. రామేశ్వరంలో ఓ సామాన్యునిగా ఆరంభమైన ఆయన జీవన పయనం అంతరిక్షంలో రాకెట్ల స్థాయిని దాటి వేల సంవత్సరాల చరిత్ర కలిగి 100 కోట్ల జనాభా ఉన్న దేశానికి రాష్ట్రపతిని చేసింది. కలాం ఆత్మకథ 'ది వింగ్స్ ఆఫ్ ఫైర్' నేటి తరం చదవాల్సిన పుస్తకం. మన ఆలోచనలకు రెక్కలనిచ్చి మన జీవితంలో ఎన్నో అద్భుతాలను సృష్టించేలా చేస్తుంది ఆ పుస్తకం.

దాస్ కాపిటల్, లాంగ్ వాక్ టు ఫ్రీడం, ఐ యామ్ మలాలా, ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్, వార్ అండ్ పీస్, ది ఫౌంటెన్ హెడ్ ప్రిన్సిపియా, గీతాంజలి, మహా ప్రస్థానం, అటామిక్ హాబిట్స్, రిచ్ డాడ్ పూర్ డాడ్ వంటి ఎన్నో వివిధ రకాల పుస్తకాలు మానవ పురోగతినే శాసించాయి. కాలానికి నూతన రహదారులను సృష్టించి నవ చరిత్రను రాశాయి. మనిషితనానికి దిక్సూచిగా నిలిచాయి. జీవన విలువలను సమాజంలోకి చొప్పించాయి. అందుకే మనం కూడా మన పిల్లలకు మంచి పుస్తకాలు కానుకగా ఇద్దాం. మనం చదువుతూ వాళ్ళ నీ చదివి ద్దాం. 'పుస్తకం అంటే ఒక ప్రపంచం. దాన్ని చదివితే ఎంతోమంది మహానుభావులు మానవ మనుగడకోసం చేసిన త్యాగాల ఫల పరిమళాలు మనల్ని విజ్ఞాన ప్రపంచంలో విహరింపజేస్తాయి అంటారు విఖ్యాత భౌతిక శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్ స్టీన్'. చెట్లు ఆక్సిజన్ ఇస్తూ మనల్ని బ్రతికిస్తున్నాయి. పుస్తకాలు మనకు ఆలోచనలనిస్తూ జీవించమని బోధిస్తున్నాయి.

(ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవం)



ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

## జనం అలవాటుపడ్డ మత్తుమందు – మతం



డాక్టర్ దేవరాజు మహారాజు

*సామాన్యుల్ని నోరెత్తకుండా ఉంచడానికి మతం ఒక మంచి మత్తు మందు. సామాన్యులు తిరగబడి ధనికుల్ని చంపక పోవడానికి కూడా అదే కారణం!*

*– నెపోలియన్ బోనపార్టే*

విషయాన్ని మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి భారత దేశంలో ఐదంచెలుగా ఉన్న విద్యా విధానాన్ని పరిశీలించాల్సి ఉంటుంది. పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయిల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయిన వారు డాక్టర్లు, ఇంజనీర్లు అవుతారు. లేదా కంప్యూటర్ రంగంలోనో, ఇతర సాంకేతికరంగంలోనో, పరిశోధనారంగంలోనో రాణిస్తారు. ఇక రెండో శ్రేణిలో ఉత్తీర్ణులయిన వారు యం.బి.ఎ చేస్తారు. పరిపాలనా విభాగంలో చేరుతారు. వీరికి ఉన్న సౌకర్యమేమంటే, ప్రథమ శ్రేణిలో ఉత్తర్ణులయిన వారిమీద అజమాయిషి చేయడం. తృతీయ శ్రేణిలో ఉత్తర్ణులయిన వారు రాజకీయాల్లో చేరి మంత్రులు, ఎం.ఎల్.ఎ లవుతారు. ప్రథమ, ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులై వివిధ రంగాలలో పనిచేస్తున్న వారిపై వీరు పెత్తనం చేస్తారు. అసలు ఎక్కడా దేనిలోనూ పాస్ కాని వారు డాన్‌లు, గుండాలు అవుతారు. బిజినెస్ మాగ్నెట్ లు అవుతారు. వీరు పైన చెప్పుకున్న మూడు రకాల వాళ్ళని కీలుబొమ్మలు చేసి ఆడిస్తారు. డిగ్రీలు కూడా సరిగ్గా లేనివాళ్ళు దేశ వ్యాపారరంగాన్ని గుప్పెట్లో పెట్టుకుని ప్రభుత్వాల్ని ఆటపట్టిస్తున్న విషయం అందరికీ తెలిసిందే! అయితే ఇది ఇంకా అయిపోలేదు. దేశంలో మరోరకం వాళ్ళు కూడా ఉన్నారు. అసలు మొత్తానికి చదువులేని అజ్ఞానులు – స్వాములు, మత గురువులూ అవుతున్నారు. సమాజంలోని అన్ని వర్గాల వారిని తమ పాదాల దగ్గరికి రప్పించుకుంటారు. ముందు చెప్పుకున్న నాలుగురకాలవారు తమ విచక్షణా జ్ఞానాన్ని పక్కనపెట్టి వీరి ఆశీస్సులకోసం 'క్యూ'లు కడుతుంటారు. ఈ 'క్యూలు కట్టే' వారిలో లోగడ రాజ్యమేలిన వారు, ఇప్పుడు ఏలుతున్న వారూ కూడా అందరూ ఈ కోవలోకే వస్తారు. కొద్దిపాటి మినహాయింపులు తప్ప – ఇక సామాన్య ప్రజానీకం సంగతేమిటీ? వాళ్ళు పెద్దవాళ్ళను అనుకరించాలనుకుంటారు గానీ, స్వయంగా, స్వంతంగా ఆలోచిద్దామని అనుకోరుకదా? తామూ మనుషులమేననీ, తమకూ మెదడుందని, దానితో కాస్త ఆలోచిద్దామ ని అనుకోరుకదా? అయితే ఈ సామాన్యులు తాము చాలా శక్తి సంపన్నులమని గుర్తుంచుకోవాలి. ప్రతిదీ హేతుబద్ధంగా ఆలోచించగలగాలి..

మతం ఎంత నిర్దాక్షిణ్యంగా సామాన్యులతో ఫుట్‌బాల్ ఆడుకుంటుందో గమనించడానికి, మీకిక్కడ ఒక మళయాళ సినిమాను పరిచయం చేస్తున్నాను. ఇందులోనివన్నీ వాస్తవ జగత్తులో జరిగినవే.. జరిగేవే! సినీ దర్శకుడు పి.ఎ.బేకర్, సంఘటనలన్నింటినీ ఒక క్రమంలో అమర్చుకుని ఒక కథ తయారు చేసుకున్నాడు. సినిమా పేరు 'మునిముజ హక్కం': తొలిసారి విడుదలయినప్పుడు ఘనవిజయం సాధించిన సినిమా అది – 'ఈ దేశంలో కులం మారదు. మతం మారుతుంది' అని అన్నాడొక ఆధునిక కవి. నిజమే! ఈ దేశంలో ఏ మతం నుండి ఏ మతంలోకైనా మారొచ్చు. కాని, మారితే ఒరిగేదేమిటీ? ఇంతటి సువిశాలమైన దేశంలో విశాల దృక్పథం కరువైనప్పుడు? జీవన ప్రమాణాలు మెరుగవకుండా, పైపై మెరుగులకోసం పరుగెడుతున్నప్పుడు? ఈ విషయాన్ని ఒక వ్యక్తి జీవితంలోంచి పరోక్షంగా ఫోకస్ చేసిన మళయాళ చలన చిత్రం – మునిముజ హక్కం (ఘంటారావం). హైదరాబాదు నిజాం పరిపాలన కాలంలో తెలంగాణలో చాలామందికి బలవంతంగా ముస్లిం మతం ఇప్పించారు. ఏవో కొన్ని ప్రయోజనాలకు ఆశపడి 1984–85లలో తమిళనాడులో వందలమంది క్రైస్తవం స్వీకరించారు. కాలక్రమేణా అడపాదడపా పత్రికల్లో మత మార్పిడి ప్రసక్తి వస్తూనే ఉంది. సంకుచితత్వానికి మతం ప్రతీకగా నిలబడుతోందన్న విషయాన్ని చిత్ర దర్శకుడు తేటతెల్లం చేశాడు.

ఈ కథలోని అంశాల్ని జాగ్రత్తగా పరిశీలించిన వారికి మతాలు మనిషికి ఏవిధంగా ఉపయోగపడుతున్నాయన్నది స్పష్టంగా అర్థమౌతుంది. చిత్రకథ ఇలా ఉంది:

జోస్ పాల్ తన వ్యక్తిత్వాన్ని తాను నిలుపుకోవాలనుకుని ఎన్నో వైరుధ్యాల మధ్య జరిపిన జీవిత పోరాటమే ఇది...జోస్ పాల్ వందల కొద్ది అనాథ పిల్లల మధ్య పెరుగుతాడు. అదొక చిన్న ప్రపంచం. స్కూలు పరీక్షల్లో అత్యుత్తమంగా ఉత్తీర్ణుడవుతాడు. ఫాదర్ ఫ్రాన్సిస్ దయతో, ప్రేమాభిమానాలతో కాలేజిలో చేరతాడు. అప్పుడే మొట్టమొదటిసారి ఈ విశాల ప్రపంచంలో అడుగు పెడతాడు. మొదట్లో కళాశాల అతనికి దిగ్భ్రమ కలిగిస్తుంది. తబ్బిబ్బు చేస్తుంది. ఒక ధనవంతుల అమ్మాయి పరిచయమయ్యాక అతనికి కొంత కొత్త ధైర్యం వస్తుంది. అతని మీద అతనికి నమ్మకం పెరుగుతుంది. కాని అనాథ శరణాలయంలో పెరిగాడని తెలిసిన మరుక్షణమే ఆ అమ్మాయి అతణ్ణి ఒంటరిని చేస్తుంది. అతని హృదయం విలవిల్లాడుతుంది. మనసు ముక్కలవుతుంది. అనాథ శరణాలయానికి తిరిగి వచ్చేస్తాడు. సుపరిచితమైన వాతావరణంలో రోజులు గడుస్తుంటాయి.

అప్పుడు అతని పూర్వపు కుటుంబంలోని పినతండ్రి వెతుక్కుంటూ వచ్చి – జోస్ తమ వాడని గుర్తించి, ఆధారాలు చూపించి తమ ఇంటికి తీసుకుపోతాడు. దాంతో జోస్ పాల్ మరో కొత్త ప్రపంచంలోకి అడుగు పెడతాడు. పినతండ్రి ధనవంతుడైనందువల్ల భోగభాగ్యాలకు కొదువ ఉండదు. కుటుంబ సభ్యుల మమతానురాగాలకు లోటుండదు. కాని చిన్నప్పటి నుండి తనలో పెరిగిన క్రైస్తవ మత విశ్వాసాల్ని వదులుకోవాలని వాళ్ళు నెమ్మదిగా ఒత్తిడి చేస్తుంటారు. అప్పటికే ఆ ఇంట్లో అతని పేరు జోస్ నుండి రాజన్‌గా మారుతుంది. ఆ కుటుంబానికి సన్నిహితుడైన ఒక పెద్ద మనిషి కూతురు వాళ్ళింటికి తరచూ వస్తుంటుంది. ఆమెతో రాజన్‌కు మంచి పరిచయం ఏర్పడుతుంది. చాలా దగ్గరైపోతారు. కానీ, అతను క్రైస్తవ మతాచారాల ప్రకారం పెరిగాడని తెలియగానే, ఆ హిందువుల అమ్మాయి అతణ్ణి, అతడి స్నేహాన్ని తిరస్కరిస్తుంది. ప్రతిచోటా వంచించబడి అతను బతుకుదెరువు కోసం మద్రాసు చేరుకుంటారు. మళ్ళీ జోస్‌గా గుర్తింపబడతాడు. అతనితో పనిచేసే క్రైస్తవ మిత్రుడొకడు సదభిప్రాయం వెలిబుచ్చి, తన చెల్లెలినిచ్చి పెళ్ళి చేయడానికి సిద్ధమౌతాడు. కానీ, జోస్ మూడోసారి కూడా దెబ్బతింటాడు. పేరు జోస్ అయినప్పటికీ, క్రైస్తవ మత విశ్వాసాలతో పెరిగినప్పటికీ అతని పూర్వీకులు హిందువులని తెలియగానే.. ఆ స్నేహితుడు ప్రయత్నం మానుకుని తన చెల్లెలి నివ్వడానికి నిరాకరిస్తాడు. జోస్ తనకు తానుగా గుర్తింపబడాలని, ఒక మనిషిగా సమాజంలో స్థానం సంపాదించుకోవాలనీ చేస్తున్న ప్రయత్నం కొనసాగుతూనే ఉంటుంది. చలన చిత్రం ముగుస్తుంది. చలనచిత్రంలో కథ ముగిసిందేమో గానీ, సమాజంలో ముగియలేదు. మత ప్రబోధకులు చేసే ఆగడాలు, అఘాయిత్యాలు రోజూ వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. మతంతోకాదు, మనిషితత్వంతో గుర్తింపు బడాలన్న ధ్యాస జనంలో రావాలి.

మత ప్రబోధకుల గిమ్మిక్కులు చూడండి. పాస్టర్ ప్రవీణ్ కొబ్బరి నూనెతో ఎయిడ్స్ తగ్గించానని ప్రకటించుకున్నాడు. నేనేం తక్కువ తిన్నానా అని సిస్టర్ షారోన్ అదే కొబ్బరి నూనెతో చచ్చిన మనిషిని బతికించానని ప్రకటించుకుంది. కొబ్బరి నూనె ముక్కులో వేస్తే ఆగిన శ్వాస మళ్లీ ప్రారంభమైందట. ఏమీ డ్రామా ఇదీ ? దీన్ని రుజువు పరచగలరా? ఈ చెప్పే వాళ్ళు, జనమంతా వెర్రిగొడ్డులేనని అనుకుంటున్నారా? సిగ్గు వదిలిన వాళ్ళు ప్రకటించుకోవడం, అమాయకులు వాటిని నమ్మడం – మత మౌఢ్యానికి బలి కావడం ఏమి సబబూ? పైగా ఈ మధ్య ఇలాంటి మత మోసగాళ్ళను రాజకీయాలు బలపరుస్తున్నాయి. రాజకోణీయ నాయకుల్ని మత బోధకులు బలపరుస్తున్నారు. దీంతో విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. దీన్ని ముందే ఊహించిన డా.బి.ఆర్. అంబేద్కర్ ఓ మాట అన్నారు – ''మతంలో భక్తి ఉంటే అది పునర్జన్మ రాహిత్యానికి కారణమవుతుందని నమ్ముతారు. అదే భక్తి రాజకీయాల్లో ఉండి వ్యక్తి ఆరాధనకు దారితీస్తే, చివరకు అది దుర్మార్గపు చండశాసనానికి దారి తీస్తుంది'' అని. ఈ విషయం ప్రాంతీయ పార్టీల్లోనే కాదు, జాతీయ పార్టీల్లో కూడా ప్రస్ఫుటంగా చూస్తున్నాం. అయితే అన్ని విషయాల్లో లాగానే, ఈ విషయంలో కూడా కొద్దిపాటి మినహాయింపులున్నాయి. కొన్ని ఎగరలేని పక్షులు తాము ఎగురగలమని చెప్పుకోవడానికి చప్పుడు వచ్చేలా రెక్కలు టపటపలాడిస్తాయి. కొద్దిగా పైకిలేచి కిందపడతాయి. కానీ, నింగిలోని పక్షులు అంత ఎత్తులో అవలీలగా, హాయిగా విహరిస్తుంటాయి. గొప్పదనం చెప్పుకుంటే వచ్చేది కాదు. శక్తి సామర్థ్యాలను అనుసరించి వచ్చేదే గుర్తింపు. డబ్బాలోని గులకి రాళ్ళలాగా కొందరు తమ మనసులోని మాటతో జనాన్ని హింసిస్తుంటారు. తమ రెక్కల చప్పుడు అన్ని మాధ్యమాల్లో వినపడాలనుకుంటారు. ప్రపంచంలో మహా మేధావులెంతో మంది ఉన్నారు. వారు మాధ్యమాల్ని దుర్వినియోగం చేయరు. వారిధ్యాసంతా వారుచేసే పనిమీదే ఉంటుంది. ప్రచార ఆర్భాటాల మీద ఉండదు. పాపం.. మతానికీ, రాజకీయాలకు ఇది తప్పనిసరిగా కావల్సి వస్తోంది!

మతం ఎప్పుడూ మానవుడి స్థాయిని, హుందాతనాన్ని, భావ ప్రకటనా స్వేచ్ఛని తక్కువచేసి చూపుతుంది. ఒక నాయకుడు ఒక యూనివర్సిటీ విద్యార్థి తలకు వెలకడతాడు. మరొకరు ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి తల నరికితే ఇన్ని కోట్లిస్తానంటాడు. అమెరికా అధ్యక్షుణ్ణి తిట్టుకోవడం అలా ఉంచి, దేశంలో జరుగుతున్నదేమిటో ఆలోచించాలి. బీభత్సమైన ప్రకటనలు, హత్యలు, దాడులు, నిందితులు దొరకకపోవడాలు ఎందుకు జరుగుతున్నాయో? దేశం సుభిక్షంగా, ప్రశాంతంగా ఏమైనా ఉందా? ఏకంగా దేశానికి ఓ రంగు పులిమే ప్రయత్నాలు జరుగుతున్నాయి కదా? అమాయక జనానికి తీపి మాటలు చెప్పి, మోసపు వాగ్దానాలు చేయ గలిగినవాడే ఎన్నికలలో గెలిచి వస్తున్నాడు కదా? మసిపూసి మారేడుకాయ చేయగలిగిన వాడే నేత అవుతున్నాడు కదా? 'డబ్బులు పంచిన వాడికే మన ఓటు' – అన్న ఆలోచన సామాన్యుల్లో ఉంటే పరిస్థితి మారదు. ప్రచార ఆర్భాటాలకు జనం ఆకర్షింపబడుతూ ఉన్నంతకాలం పరిస్థితి మారదు. జనంలో హేతుబద్ధత పెంచాలి. ఏది నిజం? ఏది అబద్ధం? అన్నది ఆలోచించగలగాలి. హేతువాదులు, మానవ వాదులు, సైన్సు కార్యకర్తలు మరింత బాధ్యతతో జనం మూఢత్వాన్ని పటా పంచలు చేయగలగాలి. కష్టమైన పనే! కాని, అసాధ్యం కాదు.

సద్దాం హుస్సేన్ (25)జార్ఖండ్ యువకుడు ఇంజనీరింగ్ పాసయి ఉద్యోగంకోసం నలభై కంపనీలు తిరిగాడు. అందరూ తిరస్కరించారు. కారణం అతనికి ఒకప్పటి ఇరాక్ పాలకుడైన సద్దాం హుస్సేన్ పేరు ఉండడమే! విసిగిపోయి ఆ యువకుడు పేరు మార్చుకునే అవకాశమివ్వాలని హైకోర్టు నాశ్రయించాడు. సమాజంలో మూర్ఖత్వం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఇటీవల అన్ని పత్రికల్లో ప్రముఖంగా వచ్చిన ఈ వార్తను గుర్తు చేస్తున్నాను. పెద్ద చదువులు చదివి, పెద్ద కంపనీలకు సిఇఓలయిన వారికే ఇంగిత జ్ఞానం ఉండడం లేదు. పేరు, వస్త్రధారణ కాదు చూడాల్సింది. కష్టపడి పనిచేసే తత్వం చూడాలి. నిజాయితీ చూడాలి. అతడి ఆలోచనలూ దృక్పథాలూ చూడాలి. అయినా ఆ యువకుడి నేపథ్యం తెలుసుకోవడం పెద్ద కష్టమైన పనేకాదు. ఎవడూ తనకు తానుగా పుట్టినప్పుడు పేరు పెట్టుకోలేదు కదా? పెద్దలెవరో పెట్టిన పేరుకు ఈయువకుడి జీవితం నాశనం కావాలా?ప్రతివాణ్ణీ ఏదో మతానికీ ప్రతినిధిగా తప్ప, మనిషిని మనిషిగా చూడలేమా?

సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త


## బిఆర్‌ఎస్ తిరిగి టిఆర్‌ఎస్ అవుతుందా?

సరిగ్గా వచ్చే ఆదివారం నాటికి తెలంగాణ రాష్ట్ర సమితి 25వ ఏటలోకి అడుగుపెట్టబోతుంది. దీనిని పురస్కరించుకొని వరంగల్‌లో భారీ సభ ను ఏర్పాటు చేస్తున్నారు గులాబీ నేతలు. ఆ సభకు తెలంగాణ ప్రజల ఇంటి పండుగగ నామకరణం చేశారు. తొమ్మిదిన్నరేళ్ళ పరిపాలన తరువాత ప్రతిపక్షంలోకి వచ్చి, పార్టీ ఏర్పాటైనప్పటి నుంచి తొలిసారిగా లోక్‌సభ ఎన్నికలలో ఒక్క స్థానం కూడా పొందని నేపథ్యంలో ఈ సభ జరుగుతోంది. అయితే, ఉద్యమ ఆకాంక్షలతో 2001 ఏప్రిల్ 27న జలదృశ్యంలో ఏర్పాటైన నాటి తెలంగాణ రాష్ట్ర సమితికి, అధికారం అనుభవించి, మరోసారి అధికారం కోసం ప్రయత్నిస్తున్న పార్టీకి ప్రజల్లో ఆదరణలో ఎలాంటి తేడా ఉందో ఒక్కసారి పరిశీలిద్దాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2000 సంవత్సరంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణ వివక్షపై తీవ్ర స్థాయిలో అధ్యయనం చేశారు. అప్పటికే కొన్ని సంస్థలు తెలంగాణ ఏర్పాటు కోసం సభలు నిర్వహిస్తూ ప్రజలను సమాయత్తం చేస్తున్నాయి. ప్రజల్లో నివురుగప్పిన నిప్పులా ఉన్న తెలంగాణ కాంక్ష కెసిఆర్ తన డిప్యూటీ స్పీకర్ పదవికి, శాసనసభ సభ్యత్వానికి, టిడిపి సభ్యత్వానికి రాజీనామా చేసి టిఆర్‌ఎస్‌ను ప్రకటించిన తరువాత రాజకీయ రూపం తీసుకున్నదనేది కాదనలేని నిజం.

టిఆర్‌ఎస్‌ను ప్రజలు ఒక రాజకీయ పార్టీగా కాకుండా ఉద్యమ ఆకాంక్ష వేదికగా చూసి, అక్కున చేర్చుకున్నారు. ఆ పార్టీ ఎన్నికల గుర్తు మారినా పట్టం గట్టడమే నిదర్శనం. తొలుత సిద్ధిపేట ఉప ఎన్నికల్లో కెసిఆర్ బస్సు గుర్తుపై పోటీ చేసి ఘన విజయం సాధించారు. ఆ తరువాత స్థానిక సంస్థల ఎన్నికల్లో నాగలి పట్టిన రైతు గుర్తుపై పోటీ చేసి రెండు జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాలు, పెద్ద సంఖ్యలో మండలపరిషత్‌లను గెలుచుకొని సంచలనం సృష్టించింది. చివరకు కారు గుర్తును ఎన్నికల గుర్తుగా ఎంచుకున్నా కూడా ప్రజలు ఆదరించారు. ఇదంతా తెలంగాణ ఆవశ్యకతను సులభతరంగా సామాన్యుల భాషలో వివరించడంలో కెసిఆర్ వాహకంగా నిలవడమే కారణం. అందుకు ఆయనకు సమాచారం అందించిన వారిలో ప్రొఫెసర్ జయశంకర్, అనేక మంది ఉద్యమకారులు ఉన్నారు. తెలంగాణలోని అన్ని పార్టీల నాయకులు తెలంగాణ జెఎసి నేతృత్వంలో ప్రజలను ఏకీకృతం చేయడంతో 2014లో తెలంగాణ స్వప్నం సాకారమైంది. వెంటనే వచ్చిన ఎన్నికల్లో ఉద్యమ ఫలితాన్ని టిఆర్‌ఎస్‌కు అధికారం కట్టబెట్టడం ద్వారా ప్రజలందించారు.

కానీ, అసలు కథ అధికారంలోకి వచ్చిన తరువాతే మొదలైంది. తెలంగాణ ఆత్మనే ప్రజాస్వామ్య ఆకాంక్ష. అలాంటిది ప్రజాస్వామ్యాన్ని, ధర్నాలు, నిరసనలను అణచివేసి, చివరకు జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ఇంటి తలుపుల పగులగొట్టించి మరీ అరెస్టు చేయడం తెలంగాణ సమాజం మరిచిపోలేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఎంఎల్‌ఏల ఫిరాయింపులకు బాధితురాలైన టిఆర్‌ఎస్, అధికారంలోకి వచ్చిన తరువాత అదే బాటలో నడిచి ప్రతిపక్ష పార్టీల ఎంఎల్‌ఏలను టోకుగా ఫిరాంచేలా పురికొల్పడం తెలంగాణ ప్రజలకు పెద్ద దిగ్భ్రాంతి. వీటన్నిటికీ ప్రజలు ఎన్నికల్లో సమాధానం చెప్పేందుకు సిద్ధపడగా 2018లో శాసనసభకు జరిగిన ముందస్తు ఎన్నికలో చంద్రబాబును బూచిగా చూపడం, ప్రతిపక్షాల సీట్ల పంపకంలో ఆలస్యం జరగడాన్ని సానుకూలంగా మలుచుకొని టిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ రెండవసారి ముఖ్యమంత్రి అయ్యారు. మూడింట రెండొంతుల మెజారిటీ లభించినా మళ్ళీ ప్రతిపక్ష ఎంఎల్‌ఏల ఫిరాయింపును ప్రోత్సహించడం విస్మయం కలిగించింది. రెండవసారి అధికారంలో అణిచివేత మరింత పెరిగిపోయింది. ఎన్నిక ఏదైనా ఊహించని మొత్తంలో డబ్బులు వెదజల్లి అధికారమే పరమావధిగా పాలన సాగింది. చివరకు ప్రతిపక్షం ఉనికే లేకుండా చేద్దామనేంతగా ప్రయత్నించారు కెసిఆర్. దీంతో ఉద్యమకారులు, శక్తులు టిఆర్‌ఎస్ నుంచి దూరమయ్యాయి. వంత పాడిన ఉద్యమకారులకే కాకుండా, నాడు ఉద్యమాన్ని వ్యతిరేకించి టిఆర్‌ఎస్ పంచన చేరిన వారికి అందలాలు అందాయి.

ఏ తెలంగాణ తన అడ్రస్‌గా మారిందో ఆ పదాన్ని తొలగిస్తూ 2022 అక్టోబర్ 5న భారత రాష్ట్ర సమితిగా టిఆర్‌ఎస్ రూపాంతరం చెందినప్పటి నుంచి ఆ పార్టీ తెలంగాణ ప్రజల నుంచి అనుబంధాన్ని కోల్పోవడం ప్రారంభించింది. కేంద్రంలో ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తామని, తమిళనాడు, మహారాష్ట్ర, ఢిల్లీ, కర్నాటక, పశ్చిమ బెంగాల్‌లోని ప్రాంతీయ పార్టీ ముఖ్యమంత్రులను, ప్రతిపక్ష నేతలను కెసిఆర్ కలిసారు.




వారి విశ్వాసం చూరగొనడంలో విఫలమై చివరకు స్వంతంగా ఏర్పాటు చేసుకున్న బిఆర్‌ఎస్‌ను విస్తరించేందుకు మహారాష్ట్ర, ఒడిషాలో మాజీ ఎంఎల్‌ఏలను, వివిధ పార్టీల నాయకులను పెద్ద ఎత్తున చేర్చుకున్నారు. దాని వెనుక డబ్బు సంచులు ఉన్నాయనేది జగద్విదితమే. జాతీయ పార్టీగా ఎదగాలని ఎన్ని రకాలుగా ప్రయత్నాలు సాగించినా వృథా ప్రయాసగానే మిగిలిపోయింది. చివరకు 2023 డిసెంబర్‌లో శాసనసభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పరాజయం పాలైంది. చివరకు స్వయంగా ముఖ్యమంత్రి పదవిలో ఉండి పోటీ చేసిన రెండవ స్థానం కామారెడ్డిలో కూడా కెసిఆర్ ఓడిపోయారు.

శాసనసభలో గణనీయమైన స్థానాలతో ప్రతిపక్ష పార్టీ హోదా లభించినప్పటికీ ప్రతిపక్ష నేతగా కెసిఆర్ ఏడాదిన్నరలో రెండుసార్లు లాంఛనంగా తప్ప శాసనసభకు హాజరవుతున్న దాఖలాలు లేవు.

### ఆత్మావలోకనం చేసుకునేనా?

ప్రతిపక్ష పాత్రలోకి వచ్చిన తరువాత బిఆర్‌ఎస్ తీరు ఇంకా మారకపోవటాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్ష నేత హోదా కలిగిన బిఆర్‌ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు శాసనసభకు రాకపోవడాన్ని, ప్రధాన స్రవంతికి దూరంగా ఉండడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. అడపాదడపా ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో పార్టీ ముఖ్యులు, నేతలను కలిసినప్పుడు ప్రకటనలు రావడమే తప్ప క్రియాశీలంగా కనిపించడం లేదు. ఇక బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆరే అంతా తానై పార్టీని నడుపుతున్నారు. వివిధ అంశాలపై ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు సోషల్ మీడియానే ఆ పార్టీ నమ్ముకుంది. చివరకు తప్పుడు ఫోటోలు, వీడియోలను కూడా వాడుకుంటున్న ఉదంతాలు మొన్న కంచ గచ్చిబౌలి వ్యవహారంలో వెలుగులోకి వచ్చింది. శాససభ ఎన్నికల తరువాత వచ్చిన లోక్‌సభ ఎన్నికలలో బిఆర్‌ఎస్ ఓట్లు భారీగా పడిపోయాయి, ఒక్క సీటూ గెలవలేక అవమానం పాలైంది. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎంఎల్‌సి నియోజకవర్గం ఎన్నికకు కూడా ఆ పార్టీ దూరంగా ఉంది. ఇదంతా కూడా తమ బలహీనత బైటపడొద్దనే ఎత్తుగడలో భాగమేనని పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఎరిగిన, మూలమూలలు తెలిసిన పార్టీగా బిఆర్‌ఎస్ మనుగడ సాగించాల్సిన అవసరం ఉన్నది. అందుకు ఆ పార్టీ తనను తాను ప్రజాస్వామికీకరించుకొని, ప్రజల పార్టీగా మలచుకోవాలి. అలాగే విశ్వసనీయత పెంచుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అధికారం, అవసరం కోసం ఆపద్ధర్మంగా అప్పటికప్పుడు అనేక నాయకులు, రాజకీయ పార్టీల వద్దకు వెళ్ళి మద్దతు తీసుకోవడం, అక్కర తీరగానే దూరం జరగడాన్ని చూసాం. అదే ఆ పార్టీకి చేటు చేసి, చివరకు అధికారం కోల్పోయేలా చేసింది. రాజకీయాలకు అర్థాన్ని మార్చేసి, అధికార దుర్వినియోగంతో ధన, ఫిరాయింపు రాజకీయాలను పరాకాష్ఠకు చేర్చడాన్ని, నిరసనలు, ఉద్యమాలను అణచివేయడం ప్రజల స్మృతి పథంలో సజీవంగానే ఉంది.ఆ ముద్ర తొలగిపోవడం అంత సులభం కాదు.

ఓటములను ధైర్యంగా ఎదుర్కొని, ప్రజాస్వామ్య విధానంలో సాగితేనే భవిష్యత్తు ఉంటుంది. తెలంగాణ ఏర్పాటే ఏకైక లక్ష్యంగా ఏర్పాటైన తన సిద్ధాంతాలను నిర్వచించుకోవాల్సిన ఆశ్యకత నేడు ఏర్పడింది. ఎందుకంటే, ఆ పార్టీ కాంగ్రెస్, బిజెపి కూటములతో జతగట్టిన సందర్భాలు తెలుసు. వర్తమాన రాజకీయాలలో సైద్ధాంతిక పోరాటాలకు ప్రాముఖ్యత పెరిగిన తరుణంలో అవకాశవాదంతో కాకుండా ఎటువైపు ఉండాలో ప్రజలకు తెలియజెప్పాల్సిందే. అన్నిటికంటే ముఖ్యంగా పార్టీ మకుటంలో తెలంగాణ ఊసే లేకుండా పోవడంతోనే ఆపార్టీ తెలంగాణ ప్రజలకు దూరమవడం ప్రారంభమైందని, ఆ పార్టీ శ్రేణులే చెబుతున్నాయి. ఈ మధ్య కరీంనగర్‌లో కెటిఆర్ దాన్ని దాదాపు అంగీకరిస్తూ మాట్లాడారు. భారత రాష్ట్ర సమితిగా పేరు మారినప్పటికీ మా పార్టీ డిఎన్‌ఎ, తెలంగాణవాదం ఎప్పటికీ మారలేదని అన్నారాయన. అవాస్తవాలతో సోషల్‌మీడియా ఉద్యమాలు, అనునిత్యం కాంగ్రెస్‌పై తిట్ల దండకంకంటే, ప్రజలతో మమేకమై, తిరిగి విశ్వాసం పొందేందుకు ప్రయత్నించాలి. ఇప్పుడు కెసిఆర్ పార్టీ మూడవ దశలో ఉంది. మొదటి దశలో 2001 నుంచి 2014 వరకు ఉద్యమ పార్టీ, రెండవ దశలో 2014 నుంచి 2023 వరకు అధికార పార్టీ. ప్రస్తుత మూడవ దశలో ప్రతిపక్ష పార్టీగా ఉన్న తనను తాను పునర్‌నిర్వచించుకొని, ముందుకుసాగితే మేలు. తమ పార్టీ బలహీనపడుతున్న మేరకు బిజెపి బలపడటం వాస్తవం. కాంగ్రెస్ పట్ల గుడ్డి వ్యతిరేకతతో బిజెపి ప్రమాదాన్ని ఎదిరించకపోతే రాష్ట్రానికే కాదు, దేశానికే చేటు చేసిన వారవుతారు.

# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఢిల్లీలో భవనం కూలి నలుగురు మృతి

**న్యూఢిల్లీ :** ఈశాన్య ఢిల్లీలోని శక్తి విహార్ ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున బహుళ అంతస్తుల నివాస భవనం కూలిపోవడంతో నలుగురు మృతి చెందగా, అనేక మంది శిథిలాల కింద చిక్కుకున్నారని అధికారులు తెలిపారు. దేశ రాజధానిలోని ముస్తఫాబాద్ ప్రాంతంలో భవనం కూలిపోయిన ప్రదేశంలో ఉన్న దాదాపు 11 మందిని ఏజెన్సీలు రక్షించాయి. శిథిలాల కింద సుమారు 810 మంది ఉన్నట్లు భావిస్తున్నారు, అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (నార్త్ ఈస్ట్) సందీప్ లామా తెలిపారు. దయాల్పూర్ పోలీస్ స్టేషన్‌లో తెల్లవారుజామున 3.02 గంటల ప్రాంతంలో భవనం కూలిపోయినట్లు గుర్తించిన గాలి నంబర్ 1, శక్తి విహార్‌కు పోలీసు బృందం చేరుకుంది. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఢిల్లీ అగ్నిమాపక సేవలు, అంబులెన్స్ సేవల నుండి సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగాయని అధికారులు తెలిపారు. భవనం కూలిపోయినప్పుడు దాదాపు 22 మంది చిక్కుకున్నట్లు సమాచారం అందిందని పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు 15 మందిని రక్షించి జిటిబి ఆసుపత్రికి తరలించామని, వారిలో నలుగురు మరణించారని వైద్యులు ప్రకటించారని తెలిపారు. ఆరుగురు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారని, ఐదుగురు చికిత్స పొందుతున్నారని వారు తెలిపారు.

## 'సత్యం, ధైర్యం' నెహ్రూ నుంచే వారసత్వంగా పొందాం: రాహుల్



**న్యూఢిల్లీ :** అణచివేతను ఎదిరించడానికి, స్వేచ్ఛను పొందటానికి జవహర్‌లాల్ నెహ్రూ గొప్ప వారసత్వం భారతీయులకు ధైర్యాన్ని ఇచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. దేశ మొదటి ప్రధాన మంత్రి, తన ముత్తాత నుండి 'సత్యం–ధైర్యం' వారసత్వంగా పొందానన్నారు. పార్టీ నాయకుడు సందీప్ దీక్షిత్‌తో స్వేచ్ఛగా జరిగిన సంభాషణను రాహుల్ ఎక్స్, యూట్యూబ్ ఛానెల్‌లో పోస్టు చేశారు. సత్యం కోసం అన్వేషిస్తానని, ఎట్టి పరిస్థితుల్లోనూ దానికి మద్దతు ఇస్తానన్నారు. నెహ్రూ మనకు రాజకీయాలు నేర్పించలేదు, భయాన్ని ఎదుర్కోవటాన్ని, సత్యం వైపు నిలబడటాడాన్ని నేర్పించారన్నారు. అణచివేతను ఎదిరించడానికి, చివరికి స్వేచ్ఛను పొందటానికి ఆయన భారతీయులకు ధైర్యాన్ని ఇచ్చారని రాహుల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆయన గొప్ప వారసత్వం సత్యాన్ని నిరంతరం అన్వేషించడంలో ఉందన్నారు. ఈ వీడియోను గాంధీ యూట్యూబ్ ఛానెల్‌లో 'సత్యం–ధైర్యం నేను నెహ్రూ నుండి వారసత్వంగా పొందినది' అనే శీర్షికతో అప్‌లోడ్ చేశారు. నెహ్రూ కేవలం రాజకీయ నాయకుడు కాదు. ఆయన ఒక అన్వేషకుడు, ఆలోచనాపరుడు, చిరునవ్వుతో ప్రమాదంలోకి నడిచి బలంగా బయటపడిన వ్యక్తి అని గాంధీ వీడియో ఆ వీడియోలో పేర్కొన్నారు. 'అన్వేషించడం, ప్రశ్నించడం, ఉత్సుకతో పాతుకుపోవడం ఇది నా రక్తంలోనే ఉంది. నా జీవిత లక్ష్యం కూడా సత్యాన్ని అన్వేషించడమే. ఆ సత్యాన్వేషణే ఆయన జీవితాన్ని నిర్మించిన ప్రాథమిక సూత్రం. భయంతో స్నేహం చేయడం ఎలా అని గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, పటేల్, బోస్ బోధించేది అదే. గాంధీజీ సత్యం తప్ప మరేమీ లేని సామ్రాజ్యాన్ని నిలబెట్టారు' అని అన్నారు. ఇక తన అమ్మమ్మ, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, నెహ్రూ గురించిన అనేక కథలు తనకు చెబుతూ ఉండేవారని అన్నారు. నెహ్రూ ఎలా తనకు ఇష్టమైన పర్వతాలలో మంచు గడ్డల మధ్య వెళ్లి ప్రమాదంలో పడిపోవడం, జంతువులు ఎలా కుటుంబంలో భాగంగా ఉండేవి, వ్యాయామాన్ని ఎంత మాత్రం మిస్ అవ్వకుండా ఉండేవారని చెప్పేవారని తెలిపారు. ' నా తల్లి ఇప్పటికీ తోటలో పక్షులను గమనిస్తారు. నేను జూడో చేయగలను. ఇవి కేవలం అభిరుచిలే కాదు. అవి మనం ఎవరో తెలుసుకోవడానికి చెప్పే ఒక కిటికీ లాంటివి. మేం అన్నింటిని గమనిస్తూ చుట్టూ ఉన్న ప్రపంచంతో మమేకం అయి ఉంటాం. నిశ్శబ్ద శక్తితోనే సవాళ్లను ఎదుర్కొనే ప్రవృత్తిని కలిగి ఉన్నాం. బిల్‌గేట్స్ లాంటి పెద్దవాళ్లు లేదా సామాన్యులతో మాట్లాడుతున్న ఒకే విధమైన ఆసక్తితో మాట్లాడతాం. నిజమైన నాయకత్వం అంటే నియంత్రణ కాదు. అది మనిషిపై ప్రేమ. ప్రస్తుత భారతదేశంలో సత్యం అనేది లేకపోయినా నేను నిజం కోసమే నిలబడతా' అని రాహుల్ గాంధీ చెప్పారు.

# హిందీ తప్పనిసరి అమలును అంగీకరించం

### మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్ థాక్రే స్పష్టీకరణ



**ముంబయి :** మహారాష్ట్రలో 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు హిందీని తప్పనిసరి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే హిందీని తప్పనిసరి చేయాలనే నిర్ణయాన్ని తమ పార్టీ అంగీకరించబోదని శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాక్రే స్పష్టం చేశారు. శివ సేన (యుబిటి) కార్మికుల విభాగం భారతీయ కామ్‌గర్ సేన నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ తమ పార్టీకి హిందీ భాషపై విముఖత లేదని, కానీ దానిని ఎందుకు బలవంతంగా అమలు చేస్తున్నారని థాక్రే ప్రశ్నించారు. ప్రజలను ఏకం చేయనివ్వకపోవడం, వారిని నిరంతరం ఒత్తిడిలో ఉంచడం, తద్వారా వారు తమ ఆందోళనలతో మునిగిపోవడమే పాలక బిజెపి ధ్యేయమని థాక్రే ఆరోపించారు. మహారాష్ట్రలో హిందీని తప్పనిసరి చేయడానికి తాము ఎంత మాత్రమే అనుమతించబోమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మరాఠీ, ఇంగ్లీష్‌మీడియం పాఠశాలల్లో 1 నుంచి 5 తరగతుల విద్యార్థులకు రెండు భాషలను అభ్యసించే పద్ధతికి భిన్నంగా హిందీని తప్పనిసరి మూడవ భాషగా చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో థాక్రే వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తమను ప్రేమతో అడిగితే అన్నీ చేస్తామని, అలా కాకుండా ఏకపక్షంగా ఏదైనా అమలు చేస్తే దానిని తాము కచ్చితంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు. హిందీ నేర్చుకోవాలని ఎందుకు బలవంతం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో మరాఠీ నేర్చుకోవడాన్ని తప్పనిసరి చేయాలని నిర్ణయించింది తమ ప్రభుత్వమేనని మాజీ ముఖ్యమంత్రి గుర్తుచేశారు. రాష్ట్రంలో నివసించాలనుకుంటే జై మహారాష్ట్ర అనాలి అని థాకరే సూచించారు. మహారాష్ట్ర, మరాఠీని అంతం చేయాలనుకునే వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందా అని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నేతృత్వంలోని మహాయుతిని లక్ష్యంగా చేసుకుని ఆయన నిలదీశారు. ఉప ముఖ్యమంత్రి, శివసేన నాయకుడు ఏక్‌నాథ్ షిండేపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. మరాఠీకి అన్యాయం చేసేవారికి ఆ పార్టీ లొంగిపోయి, బాల్ థాక్రే వారసత్వానికి వారసులమని ఎలా చెప్పుకోగలదని ప్రశ్నించారు. ముంబయికి వచ్చే ఏ వ్యక్తి అయినా తప్పనిసరిగా మరాఠీ నేర్చుకోకపోవచ్చునని గతంలో సీనియర్ ఆర్‌ఎస్‌ఎస్ నాయకుడు భయాజీ జోషి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, నగరంలోని గుజరాతీ మాట్లాడే శివారు ప్రాంతమైన ఘట్‌కోపర్‌లో మరాఠీని తప్పనిసరి చేయాలని సేన (యుబిటి) చీఫ్ అన్నారు. వక్ఫ్ సవరణ చట్టం 2025పై, ముస్లిమేతరులు వక్ఫ్ బోర్డులో నియమితులవుతున్నందున తమ పార్టీ చట్టాన్ని వ్యతిరేకించిందని ఆయన పేర్కొన్నారు. హిందూ మత సంస్థలకు హిందువులు కాని వారిని ఈ ప్రభుత్వం నియమించదని హామీ ఏమిటి? వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని అడిగిన ప్రశ్న ఇదే అని థాక్రే వ్యాఖ్యానించారు. ఒక ముఖ్యమంత్రిగా, రాష్ట్రంలో కార్మిక కోడ్‌ల అమలును తాను నిలిపివేసినందున తన ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. భారతీయ కామ్‌గర్ సేన యూనియన్ ఉనికిలో ఉన్న కార్యాలయాల్లో, ఖాళీలను భర్తీ చేయడానికి పార్టీ వ్యక్తులను నియమించాలని సూచించారు.

## జెఇఇ మెయిన్‌లో 110 మంది ఫోర్జరీ

### విత్‌హెల్డ్‌లో ఫలితాలు
### జెఇఇ మెయిన్ ఫలితాలు విడుదల చేసిన ఎన్‌టిఎ

**న్యూఢిల్లీ :** జెఇఇ మెయిన్ పరీక్ష ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) శుక్రవారం అర్ధరాత్రి విడుదల చేసింది. ఈ సందర్భంగా పరీక్షల్లో 110మంది ఫోర్జరీ చేసినట్లు గుర్తించామని పేర్కొంది. అందుకే వారి ఫలితాలను విత్‌హెల్డ్ చేసినట్లు వెల్లడించింది. కాగా, జెఇఇ మెయిన్ ఫలితాల్లో 24 మంది అభ్యర్థులు 100 శాతం స్కోరు సాధించారు. ఇందులో తెలంగాణ నుంచి బనిబ్రత మాజీ, హర్ష్ ఎ.గుప్తా, అజయ్ రెడ్డి ఉండగా, ఎపి నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ ఉన్నారు. ఇక అత్యధిక టాప్ స్కోర్లు సాధించిన రాష్ట్రాల్లో రాజస్థాన్ మొదటి స్థానంలో ఉంది. అయితే ప్రస్తుత ఫలితాల్లో ఇచ్చిన సాధారణ పర్సంటైల్, జెఇఇ అభ్యర్థులు సాధించిన మార్కుల పర్సంటేజ్‌తో సమానం కాదని ఎన్‌టిఎ అధికారులు తెలిపారు. రెండు సెషన్లలో జరిగిన పరీక్షలో విద్యార్థులు సాధించిన మార్కులను 0–100 మధ్య స్కోరుగా మారుస్తారని తెలిపారు. జెఇఇ (మెయిన్) సెషన్ 1, 2 పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని ర్యాంకులు కేటాయించారు. అలా జెఇఇ (మెయిన్) పేపర్–1, పేపర్–2లో వచ్చిన ఫలితాల ఆధారంగా అభ్యర్థులను జెఇఇ (అడ్వాన్స్‌డ్)కు ఎంపిక చేస్తారు. ఆ తర్వాత సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50 లక్షల మందిని జెఇఇ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటిఇల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఇందుకోసం మే 18న జరిగే జెఇఇ (అడ్వాన్స్‌డ్) పరీక్షకు ఏప్రిల్ 23 నుంచి మే 2 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. కాగా దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటిలు, ట్రిపుల్ ఐటిల్లో బిఇ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏప్రిల్ 2, 3, 4, 7, 8 తేదీల్లో పేపర్ 1 పరీక్షలు జరిగాయి.

## భారత్ రానున్న ఎలాన్ మస్క్



**న్యూఢిల్లీ :** ప్రపంచంలోనే అత్యంత టెక్ బిలియనీర్లలో ఒకరైన ఎలాన్ మస్క్ ఈ ఏడాది చివర్లో భారత పర్యటనకు రానున్నట్లు ప్రకటించారు. ఈ పర్యటన, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత తెలుపడం విశేషం. ఇది అమెరికా, భారత్ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే విషయంలో కీలకం కానుంది. దురదృష్టవశాత్తు, టెస్లాలో పనిభారం కారణంగా భారతదేశ పర్యటన ఆలస్యం అయిందన్నారు. కానీ ఈ సంవత్సరం చివర్లో జరిగే పర్యటన కోసం తాను చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎలాన్ మస్క్ భారత పర్యటన ఇప్పటికే అనేక సార్లు వాయిదా పడింది. వాస్తవానికి ఎలాన్ మస్క్ ఏప్రిల్ 21–22 తేదీలలో భారతదేశానికి రావాల్సి ఉంది. కానీ 21, 22 తేదీల్లో భారతదేశంలో ఉంటారని ముందుగా వార్తలు వచ్చాయి. ఈ సమయంలో ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కూడా కలుస్తారని, దీంతో పాటు, టెస్లా సిఇఒ, అతని బృందం ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ ప్రతినిధులను కలుస్తారని వార్తలొచ్చాయి. కానీ ఇవి ఖరారు కాలేదు. దీనికి ముందు కూడా మస్క్ భారత్ పర్యటన పలు మార్లు వాయిదా పడింది.

**మోదీ, మస్క్ రెండుసార్లు భేటీ**

ఈ క్రమంలో ఎలాన్ మస్క్ వచ్చే పర్యటన భారతదేశానికి మొదటి సందర్శన అవుతుంది. ఈ సమయంలో మస్క్ భారతదేశంలో టెస్లా తయారీ కర్మాగారం గురించి కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. మోదీ, మస్క్ ఇప్పటివరకు రెండుసార్లు కలిశారు. వీరిద్దరూ 2015లో కాలిఫోర్నియాలోని టెస్లా ఫ్యాక్టరీలో కలిశారు. ఆ తర్వాత జూన్ 2023లో న్యూయార్క్‌లో కలుసుకున్నారు. ఎలాన్ మస్క్ భారతదేశంలో 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడి గురించి ప్రణాళికలను ప్రకటించనున్నారు.

**టెస్లాతోపాటు..**

టెస్లా భారతదేశంలో కార్లను తయారు చేయడమే కాకుండా, ఇక్కడి నుంచి ప్రపంచ దేశాలకు కూడా ఎగుమతి చేయనున్నారు. మరోవైపు చైనా, అమెరికా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న వేళ టెస్లా కార్ల తయారీకి ఇప్పుడు భారత్ మంచి అవకాశమని ఆర్థిక నిపుణులు అంటున్నారు. దీంతో పాటు ఇండియాలో తయారు చేసి విదేశాలకు కూడా ఎగుమతి చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే ఐఫోన్లను తయారు చేస్తున్న భారత్, త్వరలో టెస్లా కార్లను కూడా సిద్ధం చేయనుంది. ఇది కాకుండా, మస్క్ త్వరలో భారతదేశంలో ఉపగ్రహ ఆధారిత బ్రాడ్‌బ్యాండ సేవలను కూడా ప్రారంభించవచ్చు. స్టార్‌లింక్‌కు నియంత్రణ అనుమతులు చివరి దశలో ఉన్నాయని, త్వరలోనే ఆ కంపెనీ లైసెన్స్ పొందే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి.

# కులగణన నివేదిక 'అత్యంత శాస్త్రీయ కసరత్తు'

### విపక్షాల విమర్శల నేపథ్యంలో కర్ణాటక హోంమంత్రి కితాబు



**బెంగళూరు :** కులగణన ప్రాధాన్యతను పలు రాష్ట్రాలు గుర్తిస్తున్నాయి. కులగణన 'ఒక అత్యంత శాస్త్రీయమైన కసరత్తు' అని శనివారం కర్నాటక హోం శాఖ మంత్రి జి.పరమేశ్వర ప్రస్తుతించారు. మంత్రులు అందరి అభిప్రాయాలు విన్న తర్వాత దీని అమలు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సర్వేపై ప్రతిపక్షాలు సహా సమాజంలోని వివిధ వర్గాలు అశాస్త్రీయం అని వ్యక్తం చేయడంతో వ్యతిరేకత వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఆయన తాజాగా ఈ వ్యాఖ్యలు చేశారు. దానిని తిరస్కరించి తాజాగా సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. జనాభా గణన నివేదికపై చర్చించేందుకు గురువారం ఏర్పాటు చేసిన కేబినెట్ సమావేశం అసంపూర్తిగా ముగియడంతో ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ విషయమై కేబినెట్ మే 2న మరోసారి చర్చించడానికి షెడ్యూల్ ఖరారైంది. 'మంత్రులు అందరినుంచి వారి అభిప్రాయాలను తెలుసుకుంటారు. కేబినెట్ సమావేశంలో కొంతమంది చర్చల్లో పాల్గొంటారు. చర్చలు కొనసాగుతాయి. ప్రతీ ఒక్కరూ వారి అభిప్రాయాన్ని తెలియజేస్తారు. ప్రతీ ఒక్కరి అభిప్రాయం విన్న తర్వాత కేబినెట్ నిర్ణయం తీసుకుంటుంది. కుల గణనపై నిర్ణయం కేబినెట్ తీసుకుంటుంది. వ్యక్తులకు సంబంధించిన అభిప్రాయం, ముఖ్యమంత్రులది కాదు' అని పరమేశ్వర చెప్పారు. ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడతూ'కొన్ని సామాజిక వర్గాలు తమ జనాభా బలాన్ని సర్వేలో తక్కువ చేసి చూపించారని ఆరోపించినట్లు తెలియజేశారు. సర్వేను అధ్యయనం చేసిన తర్వాత ఇది ఒక అత్యంత శాస్త్రీయమైన కసరత్తు అని హోంమంత్రి పరమేశ్వరన్ చెప్పారు. బోర్‌వెల్‌ను తవ్వేవ్యక్తి లోతుగా తవ్విన తర్వాతనే సరిపోను నీరు పడేది లేదా ఎండిపోయేది చెప్పగలరు' అని ఉదాహరించారు. లోతుగా చూస్తేనే కదా స్పష్టంగా అర్థమయ్యేది అని దానితో పోల్చి చెప్పారాయన. ప్రతీ కుటుంబం నుంచి డేటా సమీకరించిన ఆ కుటుంబంతో పాటు సూపర్‌వైజర్ల సంతకాలు కూడా తీసుకోవడం జరిగిందని, 1.37 కోట్ల కుటుంబాల డేటా లభ్యమైందని, సంబంధించి వారి సంతకాలు కూడా ఉన్నాయని ఆయన చెప్పారు.గురువారం జరిగిన సమావేశంలో కొంతమంది మంత్రులు సర్వేలో రిజర్వన్లు అశాస్త్రీయంగా ఉందని, కాలం చెల్లిందని, కొన్ని సామాజిక వర్గాల జనాభా బలాన్ని తగ్గించి చూపారని అభిప్రాయాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంత్రులు అందరూ వారి అభిప్రాయాలను నేరుగా లేదా రాతపూర్వకంగా చెప్పాలని కోరారు. వివిధ సామాజికవర్గాలు ముఖ్యంగా కర్ణాటకలోని రెండు ప్రధాన సామాజికవర్గాలు వొక్కలిగలు, వీరశైవ లింగాయత్‌లు సర్వే అశాస్త్రీయంగా జరిగిందని, దానిని తిరస్కరించి తాజా సర్వే నిర్వహించాలని గట్టిగా డిమాండ్ చేశారు. సమాజంలోని వివిధ వర్గాలు తీవ్రస్థాయిలో తమ అభ్యంతరాలను లేవనెత్తారు. ముఖ్యంగా వారు అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తమ బలమైన గొంతుకను వినిపించారు. సర్వే కోసం దాదాపు రూ.160కోట్ల డబ్బును వెచ్చించినట్లు ప్రభుత్వం తెలియజేసింది. ఎ క్కడో ఒక మూలకు కూర్చుని కులగణన నివేదికను రూపొందించారని ప్రతిపక్షం విమర్శించిన నేపథ్యంలో ప్రభుత్వం అన్ని విమర్శలను, వ్యాఖ్యలను పరిగణనలోనికి తీసుకుంటుందని హోం మంత్రి సమాధానం ఇచ్చారు. దానిపై ప్రభుత్వం చర్చించింది. పలు దఫాలుగా చర్చలు, అభిప్రాయాల సేకరణ అనంతరం ప్రభుత్వంఅంగీకారం తెలియజేసిన తర్వాత వివిధ కార్యక్రమాలు, పథకాలను కులగణన నివేదిక ఆధారంగా సిద్ధం చేస్తారు అని పరమేశ్వర తెలియజేశారు.

## ఆఫ్రికా నుంచి మరో 8 చీతాలు



**న్యూఢిల్లీ :** దేశంలో అంతరించిపోయిన చీతాల పునరుద్ధరణ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. ప్రాజెక్ట్ చీతాలో భాగం గా ఆఫ్రికా నుంచి విడతల వారీగా చీతాలను భారత్‌కు తీసుకొస్తున్నారు. గతంలో దక్షిణాఫ్రికా, నమీబియా నుంచి విడతల వారీగా చీతాలను భారత్‌కు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. తాజా గా మరో 8 చీతాలు రానున్నాయి. దక్షిణ ఆఫ్రికాలోని బోట్స్‌వానా నుంచి రెండు విడతల్లో చీతాలను భారత్‌కు తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి జాతీయ పులుల సంరక్షణ అథారిటీ సమాచారం ఇచ్చింది. తొలి విడతలో భాగంగా మేలో 4 చీతాలను తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత మరో నాలుగు చిరుతలను తీసుకొచ్చేందుకు ప్లాన్ చేసినట్లు వెల్లడించారు. దేశంలో చి రుత ప్రాజెక్ట్ కోసం ఇప్పటివరకు రూ.112 కోట్ల కు పైగా ఖర్చు చేసినట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. అందులో 67 శాతం మధ్యప్రదేశ్‌లో చిరుత పునరావాసానికి వెళ్లిందని వెల్లడించా రు. కాగా, ప్రాజెక్ట్ చీతాలో కేంద్రం 2022, సెప్టెంబర్ 17న నమీబియా నుంచి ఎనిమిది చిరుతలను భారత్‌కు తీసుకొచ్చింది. ఆ తర్వాత ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికా నుంచి మరో 12 చిరుతలు వచ్చా యి. వీటన్నింటినీ మ ధ్యప్రదేశ్‌లోని కూనో నేషనల్ పార్క్‌లో వదిలారు. ఆ తర్వాత అనారోగ్య కారణాలతో పలు చిరుతలు మృతి చెందాయి. ప్ర స్తుతం కూనో పార్క్‌లో 26 చిరుతలు ఉన్నాయి. వాటిలో 14 భారత్‌లో జన్మి ంచిన కూన పిల్లలు. దేశంలో 71 ఏండ్ల క్రితం అంతరించి పోయిన చీతాలను ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరిస్తున్నది. ఇ ందులో భాగంగా ఆఫ్రికా దేశాల నుంచి విడుతల వారీగా దిగుమతి చేసుకుంటున్నది. కాగా, ప్రపంచంలోని 7 వేల చిరుతల్లో అధికంగా దక్షిణాఫ్రికా, నమీబియా, బోట్స్‌వానాలో నివసిస్తున్నాయి. అయితే నమీబియాలోనే చీతాలు అత్యధికంగా ఉన్నాయి.

# ఆదివాసుల అతిపెద్ద గిరిజన తిరుగుబాటు

### ఇంద్రవెల్లి నెత్తుటి గాయనికి 44ఏళ్ళు

**అ**డివి పైన హక్కు కోసం, అటవీ ప్రకృ తి, సంపద ఆధారంగా బతికే నైతిక భరోసా కోసం, ఆకు కోసం పోడు కోసం, ఆదివాసీ సాంస్కృతిక జీవనం కోసం చైతన్య వంతులవుతు, ఒక సంఘం పెట్టుకొని ఒక సభ జరుపుకుందా మని సమావేశమైన అడివి బిడ్డలపై అమానుషంగా, నిర్ధాక్షిణంగా జరిపిన కాల్పుల ఘటన దేశాన్ని కుదిపేసింది. ఇంద్రవెల్లి లో జరిగిన ఈ మారణ కాండకు నేటికీ 44ఏళ్ళు నిండాయి. జగిత్యాల జైత్ర యాత్ర స్ఫూర్తి 1980లో ఆవిర్భవించిన పీపుల్స్ వార్ నేతృత్వం లో జిల్లా లో ఆదివాసుల లో రగల్ జెండా రెపరెపలు ఉపందుకుంటున్నాయి. తూర్పున కార్మిక రంగంలో రైతంగం లో, పశ్చిమం లో గిరిజనుల లో అలజడి చైతన్యం మొదలయింది. గిరి పుత్రు లు వారి సమస్యల పై, సౌకర్యలపై, సర్కార్ ను ఎదిరించాలనే మాటలు పొరకల సార్ల దగ్గర వింటున్నారు. చదువుకున్న విద్యావంతులు గిరిజనుల దగ్గరికి పోయి వారి బాష నేర్చుకుని, వారి మాట నేర్చుకుని వారిని సంఘటీతం చేస్తూ గుడాల ల్ల సంఘాలను ఏర్పరిచింద్రు.

ఈ నేపథ్యం లోనే 1981లో గిరిజన రైతుకూలి సంఘాన్ని ఏర్పరిచిండ్లు. గోండులు పోడు వ్యవసాయం చేసుకుంటే అడ్డు పడుతున్న ఫారెస్ట్ వారిని ఎ దిరిస్తున్నారు. చెట్టుకొడితే, ఆకుల కొస్తే కూలి రేట్ల కోసం అడుగుతున్నారు.

ఈ పరిస్థితుల్లో పోడు పై అడ్డుకునే చౌకి దార్ల కు అడ్డుకట్ట వేశారు. గోండు గ్రామలైన పిప్పల్దరి ధన్నాపూర్, కేస్లీ గూడ, తిప్పిరి, పిట్ట బొంగారం, ఇంకా పలు గ్రామాలలో గిరిజనుల పోడు ను అడ్డుకొని కేసులు పెట్టారు. అయినా వెనుకడుగు వేయ కుండా, గిరిజనులు జొన్న మక్క, సొయా కందులు, వేసి పండిస్తుంటే అడ్డుపడుతున్న వాచ్‌మెన్ లను వెళ్లగొట్టిండ్లు. ఫారెస్ట్ వాళ్ళు గిరిజనుల పోడును అడ్డుకోడానికి పోలీస్ ల కు ఫిర్యాదు చేసారు. గుడాల్లోకి పోలీస్ లను ఉసిగొల్పారు. ఉట్నూరు సమీప గ్రామాల లోకి వచ్చి గిరిజనుల పై జులుం చేస్తూ వారి పోడు వ్యవసాయం అడ్డుకున్న ఏడుగురు పోలీస్ లను తరిమికొట్టారు. దీనితో గోండు గ్రామాల ల దాడులు పెరిగాయి.

గిరిజనులు అన్నల అండ తోనే ఎదురు తిరుగు తున్నారని,వీరి వెనుక విప్లవ కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఉద్దేశ్యం తో ఆదివాసుల పై పోలీస్ దాడులు, నిఘా కుడా ఎక్కువయ్యింది.ఈ నేపథ్యం లో గిరిజనులు తమ హక్కుల పై పోరాడేందుకు,సంఘటితం అయ్యేందుకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలనీ నిర్ణయించి గిరిజన రైతు కూలీ సంఘాన్ని ఏర్పాటు చేసారు. సంఘానికి తోడుసం కట్టీ ని కార్యదర్శి గా పెట్టారు. జిల్లాలోని అన్ని తాలూకా లలో గ్రామాల్లో సంఘాన్ని నిర్మించాలనే లక్ష్యం తో గిరిజన రైతు కూలి సంఘం తొలి సభ ను ఇంద్రవెల్లి లో ఏర్పాటు చేయాలనీ ఏప్రిల్ 20 1981 జరుపతలపెట్టారు.ఈ సభను విజయవంతం చేసేందుకు వార్ ముఖ్యనాయకులు కటకం సుదర్శన్, గజ్జల గంగారాం లు మొదటి నుంచి పూర్తి స్థాయి లో కార్యక్రమాలు నిర్వహించారు. నెల రోజుల ముందే సన్నాహక కార్యక్రమాలు ప్రారంభించారు. పార్టీ ఏర్పడిన ఏడాది లో ప్రజాసంఘాల నిర్మాణాన్ని బలోపేతం చేస్తూ వచ్చారు. కొల్‌బెల్ట్ ఏరియా బెల్లంపల్లి చెందిన 20మంది ముఖ్య నాయకులు కార్య కర్త లను కాగజ్ నగర్ నుంచి కొందరిని వీరు ఆదిలాబాద్ పంపించి ఆదిలాబాద్ లో దగ్గర ఉండి ఉండి మొత్తం సభ ఏర్పాట్ల ను పర్యవేక్షించారు. ఉట్నూరు, నిర్మల్, గుడిహేట్నూర్, ఖానాపూర్, బోథ్, జైనూర్ చుట్టుప్రక్క ప్రాంతాలలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేసారు. హిందీ, తెలుగు లో కరపత్రాలు, పోస్టర్లు ముద్రించారు.చందాలు ఉట్నూరు నిర్మల్ లో అడిగితే ఎక్కడ వసూలు కాలేదు ఇంద్రవెల్లిలోనే కొంత వసూల్ అయ్యాయి.

ఆదిలాబాద్ ఉట్నూర్ లో వాల్ రైటింగ్, చేసారు. సభకు వక్తలుగా కొబాడ్ గాంధీ, ఎం. రంగనాథ్, పౌరహక్కుల సంఘం, వరవరరావు, అర్‌ఎస్‌యు అధ్యక్షుడు లింగమూర్తి, గద్దర్ పేర్లు ముద్రించారు. ఆదిలాబాద్ డిగ్రీ కాలేజీ ముందు ప్రత్యేకంగా ఒక రూమ్ తీసికొని ఇంద్రవెల్లి సభ సన్నాహాలు అక్కడి నుంచి చేసారు. సభ కు పర్మిషన్ సంఘం కార్యదర్శి గా ఉన్న కట్టీ నీ 4రోజుల ముందే పంపించారు. కరపత్రం లో పోడు ను అడ్డుకున్న పోలీస్ లను గిరిజనుల ను తర్మికొట్టారని కూడ ఉంది. పర్మిషన్ ఇవ్వక పొగా, అనుమతి కోసం వెళ్లిన కటి ని పోలీస్ లు అరెస్ట్ చేసి ఆదిలాబాద్ పోలీస్ స్టేషన్ లో పెట్టారు. ముందునుంచే సభ ను జరగనివ్వరాదని పోలీస్ నిర్బంద పరిస్థితులు కల్పించారు. 18వ తేదీ ఉదయం పోస్టర్లు వేస్తున్న అరుగురి నీ అరెస్ట్ చేసారు. అదే రాత్రి అద్దె రూమ్ పై దాడి చేసి 15మందిని అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. రెండు రోజుల ముందునుంచే 144సెక్షన్ విధించి నిషేదా జ్ఞలు విధించారు. సభ గురుంచి ముందే తెలిసిన గిరిజనులు సభకు అనుమతి ఇవ్వలేదన్న సంగతి తెలియదు. 1981,ఏప్రిల్ 20సోమవారం. ఇంద్రవెల్లి సభకు ఆదివాసులు తరలింద్రు, తుడుం మోగించి,బుర్రలు ఉదుతు నృత్యాలు చేస్తూ ఇంద్రవెల్లి చేరుకున్నారు. అదే రోజు గిరిజన జాతర, సంత కూడ ఉంది. గుంపులు గుంపులు గా జనం చేరుకుంటున్నారు. ఇంద్రవెల్లి వచ్చే రహదార్లను జన్నారం, ఆసిఫాబాద్ రూట్ల నుంచి ఎవరు రాకుండా నిలిపివేశారు. తాక తాక మున్నే థాక కోయాదాద అంటూ పాటలు పాడుతూ కొందరు కదులు తున్నారు. చుట్టూ పోలీస్ లు మొహరించారు. అనుమతి లేని సభ దగ్గరకు రాకుండ పోలీస్ నిఘా పెంచారు. ఒక వైపు సంత, ఇందిరాయి దేవత జాతర, మరోదిక్కు గిరిజన రైతు కూలి సంఘం సభ తో ఇంద్రవెల్లి కొలహాలంగా మారింది. చెట్లమీద కూడ పోలీస్ లు కూర్చుని గమనిస్తున్నారు. సభ వైపు వచ్చే వారిని నిలువరిస్తున్నారు. అయితే గిరిజనులు మాత్రం భయపడకుండా అటువైపు వెళుతున్నారు. వెనక్కి నెట్టుతున్న పోలీస్ లను ఎదిరించి మహిళలు, అక్కడికి వచ్చిన గిరిజనులు ముందుకు వెళ్తుండగా అదుపు తప్పి ఆర్డీఓ కాల్పుల కు ఆదేశాలిచ్చారు. దీనితో ఫైరింగ్ మొదలు పెట్టి విచ్చాలవిడిగా కాల్పులు జరిపారు. ఆదివాసులపై తుటాల వర్షం కురిపించారు. చెల్లా చెదురుగా పరుగులు తీశారు. ప్రక్క నున్న చేన్ల లోకి, పొలాల్లోకి, ఉరికిండ్లు. అనేక మంది నేల కొరిగారు. మహిళ చేతిలోని కొడవలికి పోలీస్ బలయ్యా డు. తమ హక్కుల కోసం మీటింగ్ పెట్టుకున్న ఆదివాసులకు అనుమతి ఇవ్వక పోగా 63మందిని కిరాతకంగా పొట్టన పెట్టుకుంది. మూగ జీవాలపై తుపాకీలు ప్రయోగించి రాక్షసత్వాన్ని ప్రదర్శించింది. ఇంద్రవెల్లి లో నెత్తురు ఏరులై పారింది. పచ్చని ఆకులన్నీ నెత్తుటి గాయాలా చిహ్నాలైన్నాయి. దేశంలో ప్రజాస్వామిక శక్తులను, నివ్వెర పరిచ్చింది. అనేక మంది తుటాలకు కాళ్ళు చేతులు కొల్పయి అంగవైకల్యం చెందరు. చనిపోయిన 20మంది పేర్లను సేకరించి గిరిజన సంఘాలు ప్రకటించాయి. ప్రభుత్వం 13మందిచనిపో యినట్లు ప్రకటించింది. చనిపోయిన వారిలో పిట్టబొంగరం కు చెందిన మడవి రాము కొట్నాక్ ఘూ గ్రు, మంద జంగు, ఎర్నదేవ్ రావు, వెట్టి ఇశ్రు బాయి, వాడగం నుండి కనకం సోము, జాకెట్ గూడ కు చెందిన డోంగు రావు, ఏగోటి రావు, తొడసం బింరావ్ (జోరు పల్లి ) కుమ్మరా కొద్దు (ఖానాపూర్ )పెండోర్ దేవ్ రావు, (నిజాం గూడ )ముత్తు గౌరవపూర్, (డొమ్ గలగ్రామ్) హెలే కొమ్రా (భోజర్ గూడ )అరక గంగు (మొహంగూడ )సైడం బాపూరావు (బంగారు గూడా )మెస్రం సురేష్( మామిడి గూడా )పెండూర్ బందు (ఇచోడా )పెందురు గంగు (సిరి కొండ )లు ఉన్నారు.



గాయపడ్డ వారిని ఆదిలాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణ మారణ కాండ ను చూసి దేశం లోని పౌరులు, ప్రజాస్వామిక వాదులు గోల్లుమన్నారు. గిరిజనుల వైపు ఎన్నడూ చూడని, వారి సమస్యలు పట్టించుకొని పాలకుల వెన్నులో గిరిజనుల రక్త పాతం వణుకు పుటించింది. 44ఏళ్ళు గడిచిన ఇంద్రవెల్లి లో జరిగిన మహోత్తార పోరాటాన్ని ప్రజలు, ఆదివాసులు ఇంకా మర్చి పోలేదు. అప్పటినుంచి ఇంద్రవెల్లి అమరులకు ప్రతీ ఏటా ప్రజలు నివాళులు అర్పిస్తూనే ఉన్నారు. ఇంద్రవెల్లి మారణ కాండ మానని గాయం గా ఇంకా ఆదివాసీ హృదయాలను తొలుస్తూనే ఉంది. నాటినుంచి ఇప్పటి దాకా ఆదివాసీ ప్రాంతాల పై కేంద్ర ప్రభుత్వాలు అంచివేత సాగిస్తూనే ఉన్నాయి. ఆపరేషన్ కగార్ పేరుతో మధ్యభారత గిరిజన ప్రాంతాలను, దండ కారణ్యాం లో మారణ హోమం సాగిస్తూఅటవీనుంచి గిరిజనులను వేరుచేసి శవాల దిబ్బలు గా కేంద్రం మారుస్తుంది.ఇంద్రవెల్లి నుంచి బస్తర్, మధ్య భారతం దాకా ఈ దేశం లోని అడివి బిడ్డలపై జరుగుతున్న దాడిని అడ్డుకోడానికి మేధావులు, ప్రజా స్వామ్య వాదులు, లౌకిక వాదులు, ఐక్యం కావాల్సినఅవసరం ఏర్పడింది.

ఏబూసి
9849157969

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ రైస్ మిల్లుల్లో పనిచేసే దినసరి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టీఎన్‌టీయూసీ జిల్లా ముఖ్య సలహాదారుడు ముక్కెర అంజిబాబు అన్నారు. శనివారం ఆయన పట్టణంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైస్ మిల్లు దినసరి కూలీల వేతన ఒప్పందం 2025 జనవరి 31న ముగిసిందని నోటీసు ఇవ్వడం జరిగిందని, కాని మిల్లుల యాజమాన్యం వారు మే మొదటి వారం వరకు సమయం అడిగారని అన్నారు. కార్యక్రమంలో ఆకులపల్లి వెంకన్న, జక్కుల శంకర్, సూర సైదులు, షేక్ హుస్సేన్, పిచ్చయ్య, అంజయ్య, వెంకన్న, నాగేందర్, నామా వెంకన్న, లోహిత్‌రెడ్డి, సైదులు, పద్మా, సంధ్యా, బుజ్జిబాబు, కనకయ్య, అలివేలమ్మ పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యఆరోగ్య అధికారుల తనిఖీలు



ప్రజాపక్షం/సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో శనివారం జిల్లె వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం మాట్లాడుతూ పలు ఆసుపత్రుల్లో వైద్యులు లేకుండానే వైద్యం అందిస్తున్నారనే సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బృందం డాక్టర్ అనిత, డాక్టర్ శ్రీశైలం, మనోహరరాణి, వీరయ్య, సిబ్బంది ఉన్నారు.



## ధాన్యం వెంటనే దిగుమతి

### జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

ప్రజాపక్షం/సూర్యాపేట: కొనుగోలు కేంద్రాల నుండి తీసుకవచ్చిన ధాన్యంను రైతులు వెంటనే దిగుమతి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని పిల్లలమర్రిలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రం నుండి ఇప్పటి వరకు 3200 క్వింటాల ధాన్యంను మిల్లుకు ఎగుమతి చేసినట్లు తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. అనంతరం నాగారం మండలం డికొత్తపల్లి గ్రామంలో శివలింగ ఎంఎసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. తూకంలో ఏలాంటి తేడాలు రాకుండా చూడాలన్నారు. అనంతరం వాసవి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతిని పరిశీలించారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ పద్మ, సెంటర్ ఇన్‌చార్జ్ నాగరాజు, వీరయ్య, సిబ్బంది ఉన్నారు.

## మున్సిపాల్టీ ఎదుట మహిళల ధర్నా



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి లేకుండా తాగునీరు అందించాలని 43వ వార్డుకు చెందిన మహిళలు మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ వేసవి కాలంలో తీవ్ర మంచినీటి ఎద్దడి ఉందని చెప్పారు. మూడు రోజులకు ఒకసారి అరగంట మాత్రమే నల్లాలు వస్తే నీళ్ల సరిపోవడం లేదని అన్నారు. మున్సిపల్ అధికారులు పూర్తి స్థాయిలో అయిన నీటిని అందించాలని లేదా మున్సిపల్ అధికారులు తీసుక వచ్చిన తమ మోటార్లను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు రమణ, సూరపల్లి భాగ్య, స్వాతి, సౌడం సక్కుబాయి, రాధా, రుక్మిణి, నీరజ, ఇందిరా, భాగ్యమ్మ, సత్తెమ్మ పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



ప్రజాపక్షం/చిట్యాల: అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా నష్టపోయిన రైతాంగానికి పంట నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని సిపిఐ జిల్లా కమిటి సభ్యులు బొడిగె సైదులు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో వడగండ్ల వాన, ఈదురు గాలులకు నేల కొరిగిన వరిచేలను శనివారం సిపిఐ నాయకులు మండల వ్యవసాయాధికారి వీణతో కలిసి పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటల కోసం అప్పులు చేసి, ఆరు కాలాలు కష్టపడి పండించిన పంట కోసి అమ్ముకునే దశలో అకాల వర్షం కారణంగా తీవ్ర పంట నష్టం వాటిల్లిందన్నారు. గుండ్రాంపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించి వారం రోజులు గడుస్తున్నప్పటికి వరిధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలలో రాశుల కొద్ది ధాన్యం నిల్వ ఉండటంతో వర్షాలకు తడిసి ముద్దవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సైదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జిల్లా లక్ష్మయ్య, జిల్లా సత్యం, బొబ్బల శంకర్‌రెడ్డి, సీమ అంజయ్య, జిల్లా యాదయ్య, సీమ వెంకటేశం, గోపగోని శేఖర్, నమ్ముల బుచ్చయ రత్నం లింగస్వామి రైతులు జిట్ట మల్లేష్, సీమ మల్లేష్,సీమ రాములు, జి అచ్చులు, కొత్త రమేష్, సాలయ్య పాల్గొన్నారు.

## 'గేట్' ఇంజినీరింగ్ కళాశాలలో దారుణం

### భవనంపై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న కళాశాల విద్యార్థిని

### అనుమానాస్పదంగా కేసు నమోదు చేసిన పోలీసులు



ప్రజాపక్షం/కోదాడ (చిలుకూరు):గేట్ కళాశాలలో చదువుతున్న ఓ విద్యార్థిని భవనంపై నుండి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కట్టకొమ్ము గూడెం గ్రామ శివారులో ఉన్న గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం దారుణం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గేట్ కళాశాలలో బిటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న గంగాధర్ కృష్ణావేణి ఉదయం ఆరు గంటల సమయంలో భవనంపై నుండి దూకి ఆత్మహత్య చేసుకుంది. కృష్ణవేణి స్వగ్రామం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం కాగా కృష్ణవేణి ఉగాది పండుగకు సెలవులకు స్వగ్రామం వెళ్లి శుక్రవారం తన తల్లితో గేట్ కళాశాలకు రాత్రి వచ్చింది. కృష్ణవేణి తల్లి కూడా రాత్రి కళాశాల హస్టల్‌లోనే కూతురు వెంట ఉన్నది. తెల్లవారుతుండగా కృష్ణవేణి భవనంపైకి ఎక్కి తల్లి చూస్తుండగానే పైనుండి దూకి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి దర్యాప్తు చేపట్టారు. కృష్ణవేణి తల్లి ఫిర్యాదు మేరకు అనుమానస్పద కేసును నమోదు చేశారు. కాగా ఈ ఘటనతో కళాశాలలో విషాదచాయలు అలుముకున్నాయి.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

### ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాపక్షం/హాలియా: రాష్ట్ర ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో శనివారం (తెలంగాణ భూభారతి చట్టం భూముల హక్కుల రికార్డు 2025) పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం రైతులకు వాగ్దానం చేసిన మేరకు ధరణి స్థానంలో భూభారతి వంటి మంచి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేలా భూభారతి లాంటి చారిత్రాత్మక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. మే 2 నుంచి మండలాలను పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసి చట్టం అమలు చేస్తామన్నారు. ధరణి పోర్టల్ కంటే ముందు పట్టాదారు అనుభవ కాలం ఉండేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

**భూ భారతితో పేదల భూములకు భద్రత**
**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్**

ప్రజాపక్షం/తిరుమలగిరి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన భూ భారతి చట్టంతో పేదల భూములకు భద్రత ఉంటుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో, నాగారం మండలం ఫణిగిరి గ్రామమంలోని ఆనంద్ గార్డెన్‌లో భూ భారతి2025పై ప్రజలకు అవగాహన సదస్సులో ఆయన అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి మాట్లాడారు. భూ భారతికి రైతులకు విడదీయరాని అనుబంధం ఉంటుందన్నారు. గత పాలకులు పేద వారి స్వంత భూమికి వారు దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా ధరణి పేరుతో భూములను దోచుకున్నారని నేడు భూ భారతితో ధరణి దరిత్రం వదిలిపోతుందన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్‌లు హరిచంద్రప్రసాద్, బ్రహ్మయ్య, ఎంపిడిఓ మారయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతినరేష్, వైస్ చైర్మన్ వెంకన్న, పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# శాంతి భద్రతలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ 'నెంబర్ వన్'

### సమాజ సేవలో పోలీస్ శాఖ ముందంజ

### ఎమ్మెల్యే బాలునాయక్



ప్రజాపక్షం/చందంపేట : చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామంలో నల్గొండ జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్‌తో కలిసి దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సమాజ సేవలో పోలీస్ శాఖ ముందుంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మారుమూల గ్రామాల్లోని గిరిజనులు అనారోగ్యం, దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడుతున్నారని గుర్తించిన పోలీస్ శాఖ తరుపున వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గిరిజనులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ముఖ్యంగా మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అన్ని రకాల స్పెషలిస్టు వైద్యులతో వైద్య శిబిరాన్ని పోలీస్ శాఖ వారు నిర్వహిస్తున్నారని ప్రజల రక్షణకే పోలీసులు పనిచేస్తున్నారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచితంగా అందించే వైద్య సేవల పరిమితిని 5 లక్షల నుండి 10లక్షలకు పెంచి ఈ పథకం కింద అందించే చికిత్సల సంఖ్యను పెంచిందని అన్నారు. త్వరలో దేవరకొండలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి 100 పడకల నుండి 200 పడకల ఆసుపత్రిగా మార్చబోతున్నాం అని ఆయన తెలిపారు. అనంతరం వైద్య శిబిరంలో వైద్యులు చేస్తున్న పరీక్షలను పరిశీలించారు. అనంతరం పోలీస్ శాఖ వారు ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు మెమోంటో ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఏఎస్పి మౌనిక, సిఐ సురేష్, బద్యానాయక్, శ్రీశైలం, ఎస్ఐ సతీష్,, రాజు, ప్రజా ప్రతినిధులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర మహాసభలకు తరలిరండి

### పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు

ప్రజాపక్షం/వేములపల్లి: ఈ నెల 21, 22 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఎఐటియుసి)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.మండలంలోని తిమ్మారెడ్డి గూడెం లో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సంక్షేమ బోర్డు కార్డులను కార్మికులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి 1996లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయటం జరిగిందిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు జిల్లా యాదయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కత్తుల బిక్షం శ్రీరామ్ రెడ్డి,రహీం,రామానుజ రెడ్డి, ఈ శ్రీను, ఎల్ ప్రసాద్ రెడ్డి, జె నాగరాజు, కళమ్మా,హేమలత, సైదమ్మ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/మోటకొండూరు : తెలంగాణా బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి )రాష్ట్ర 4వ మహాసభలు రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో ఈ నెల 21, 22 తేదీలలో జరుగుతున్నాయని, రాష్ట్ర మహాసభలను, బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మోటకొండూరు మండల కేంద్రంలోని రెడ్డిగట్టు శేషయ్య నగర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి బీరకాయల మల్లేష్ ఆధ్వర్యంలో గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి నర్సింహా, జివిలికపల్లి గణేష్, బొట్ల జహంగీర్, బోట్ల ఆంజనేయులు, బోట్ల పరమేశ పాల్గొన్నారు.

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బాక సంజీవ, సిపిఐ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ఈద మల్లయ్య, బాలు పాల్గొన్నారు.




## ఒకే కాన్పులో ముగ్గురి జననం

### తల్లి, పిల్లలు క్షేమం



ప్రజాపక్షం/సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని శ్రీహన్ ఆసుపత్రి వైద్యులు ఘన విజయం సాధించారు. సూర్యాపేట మండలంలోని రాయినిగూడెంకు చెందిన షేక్ షబానా 22 సంవత్సరాలుకు గత 3 సంవత్సరాల క్రితం వివాహమైంది. సంతానం లేక పోవడంతో అనేక ఆసుపత్రుల చుట్టు తిరిగిన ఫలితం లేకుండా పోయింది. చివరగా జిల్లా కేంద్రంలోని శ్రీహన్ ఆసుపత్రి సంతాపన చికిత్స కోసం చికిత్స పొందడంతో గర్భం దాల్చారు. అమెకు బిపి, షుగర్, థైరాయిడ్‌తో భాదపడుతున్న శ్రీహన్ ఆసుపత్రి వైద్యులు విజితగిరిధర్ రెడ్డి హైరిస్కు తీసుకొని ఆపరేషన్ చేసి కాన్పు చేయగా ముగ్గురు సంతానం ( ఇద్దరు మగ శిశువు, ఒకరు ఆడ శిశువు) జన్మించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజితగిరిధర్ రెడ్డి మాట్లాడుతూ శిశువులు, తల్లి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. గతంలో ఇలాంటి హై రిస్కు కేసులు అడ్మిట్ చేసుకొని విజయవంతంగా వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. షబానా కుటుంబ సభ్యులకు వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన లబ్ధిదారులకు రుణసహాయం

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ యువతకు ఉపాధి కల్పన నిమిత్తం రుణసహాయం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధల ప్రకారం ఈ పథకం ద్వారా జిల్లాలో 60.502 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తు చేసుకున్న వారిలో నుండి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి లక్ష్యం ప్రకారం రుణాలు అందించాలన్నారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకే ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రుణాలు అందించడంలో బ్యాంకర్లు లబ్దిదారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు శ్రీనివాస్ నాయక్, వివి అప్పారావు, శంకర్, జగదీష్ రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఆర్ దినేష్ కుమార్, ఐఓబి బ్యాంకు మేనేజర్ వి నాగబాబు, యాక్సిస్ బ్యాంకు మేనేజర్ రవి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఎం సురేష్, కెనరా బ్యాంక్ మేనేజర్ ఎస్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### మే 20 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

### 'ఆల్ ట్రేడ్ యూనియన్స్ సదస్సు'లో వక్తల పిలుపు



ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి: కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని మే 20న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు పిలుపునిచ్చారు.శనివారం టి ఎన్ జిఓ భవనం లో ఆల్ ట్రేడ్ యూనియన్ సమ్మె సన్నహాక సదస్సు జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారులకు వచ్చిన బిజెపి నాయకత్వం లోని ఎన్ డి ఎ ప్రభుత్వం తన కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని ఆరోపించారు కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాల లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోళ్లను ముందుకు తెచ్చిందని అన్నారు వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్ ల అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైనా వాటిని ఇప్పుడు అమలు చేస్తూ పూర్తిగా కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని వాటిని నల్గొండ జిల్లాలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి,సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశాల వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బొంగురాల నరసింహా,లు అ అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న, బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు ప్రభాకర్, కె ఎస్ రెడ్డి,దండెంపల్లి సత్తయ్య, ఆర్ ఆచారి, నూనె వెంకటేశ్వర్లు,వి లెనిన్, గుండె రవి ఎన్ ఆర్ సి రాజు బి వెంకటయ్య, శివయ్య, ఎండీ జానీ పాల్గొన్నారు.




## రెండు కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : బీహార్ నుండి నల్లగొండ కు గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు 2 కిలోల గంజాయిని స్వాధీనము చేసుకోవడం జరిగిందని నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి తెలిపారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల నల్లగొండ పట్టణము లొ గంజాయి అమ్ముచున్న వ్యక్తి అరెస్టు చేసి వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.బీహార్ రాష్ట్రముకు చెందిన ఎ 1. రాకేశ్ కుమార్, ఎ 2. పప్పూ యాదవ్, లు చదవడము ఇష్టం లేక చదువు ఆపివేసి ఆ తర్వాత బ్రతుకు దెరువు కోసము తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేటకు జిల్లాకు వచ్చి అక్కడ ఒక రైస్ మిల్లు లొ రెండు సంవత్సరములు హమాలిగా పని పనిచేశాడని తెలిపారు. పప్పూ యాదవ్ ధగ్గర గంజాయి ని ఒక కిలో రూపాయలు 12 వే ల 500 లకు కొనుగోలు చేసి నల్లగొండ కు తీసుకుని వచ్చి గంజాయిని చిన్న పాకెట్లు గా తయారీ చేసి నల్ల గొండ లో గుర్తు తెలియని గంజాయి తాగే వ్యక్తులకు ఒక్క పాకెట్ 300 రూపాయల చొప్పున అమ్ముచున్నాడని పేర్కొన్నారు. నేరస్థుడు కొద్దిరోజుల క్రితము అతని సొంత గ్రామానికి వెళ్ళి ఎ 2. పప్పూ యాదవ్ వద్ద (02) కిలోల గంజాయి ని కొనుగోలు చేసి రైలులో సికింద్రాబాద్ కు వచ్చి అక్కడి నుండి రైలులో నల్లగొండ వచ్చి రైలు దిగి వెల్లుచుండగా ఈనెల 18న సాయంత్రము పోలీసువారికి వచ్చిన నమ్మధగిన సమాచారము మేరకు నేరస్థున్ని నల్లగొండ రైల్వే స్టేషన్ లో యున్న పార్కింగ్ స్థలము వద్ద పట్టు బడి చేశారని నేరస్థుడు రాజేష్ కుమార్ ని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు ఎ 2. పప్పూ యాదవ్ పరారీలో యున్నాడని ఈ కేసును నల్లగొండ టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ .రాఘవ రావు ఆధ్వర్యంలో నేరస్థున్ని పట్టుబడి చేసి నందుకు టౌన్ యస్. ఐ వై.సైదులు వారి సిబ్బంది శంకర్, బాలకోటి లను జిల్లా ఎస్పి అభినందించారని తెలిపారు.

## ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఏసుక్రీస్తు బోదనలు ప్రపంచ శాంతికి దోహదపడుతాయని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు అన్నారు. శనివారం పట్టణంలో మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ 2025 కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ జెండా ఊపి ప్రారంబించారు. పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లై ఓవర్ నుంచి రాజీవ్‌చౌక్ వరకు రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన త్యాగాల బాటలో అందరు పయనించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సతీమణి మాధవి, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కాంతయ్య, సీహెచ్.విద్యాసాగర్, విక్టర్, మట్టయ్య, రవి, ప్రసాద్, రత్నం తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్ట్ జడ్జికి ఘనస్వాగతం పలికిన కలెక్టర్

ప్రజాపక్షం/జనగామ టౌన్: కోర్టులో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని హైకోర్ట్ జడ్జి జె అనిల్‌కుమార్ అన్నారు. శనివారం హైకోర్ట్ జడ్జి జిల్లాకు రావడంతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్, డిసిపి రాజమహేంద్ర నాయక్, ఎసిపి పండరి చేతన్ నితిన్ పూలమొక్కలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైకోర్ట్ జడ్జి అనిల్‌కుమర్‌కి జిల్లా కోర్టు భవనంలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం క్యాంటిన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌కు సూచించగా ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. అదేవిధంగా హైకోర్ట్ జడ్జి జె అనిల్‌కుమార్ బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాధులతో సమావేశమయ్యారు. కొత్తగా ఏర్పడిన బార్ అసోసియేషన్ సభ్యుడు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. తదనంతరం ఆయన జిల్లా జడ్జి, ఇతర జడ్జిలు, న్యాయవాధులతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ గోపిరాం, తహసీల్దార్ హుస్సేన్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్ యాదవ్, జనరల్ సెక్రటరి రామకృష్ణ, సీనియర్ న్యాయవాధులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానలో జాతీయ ప్రమాణాల బృందం పరిశీలన



ప్రజాపక్షం/చిట్యాల: మండల కేంద్రంలోని పల్లె దవాఖానలో అయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా వోడితల పిహెచ్సి డాక్టర్ మౌనిక రాణి వైద్య సిబ్బందితో కలిసి హాజరు కాగా నేషనల్ క్వాలిటీ అసురన్సీ స్టాండర్డ్స్ నుండి జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం ఆన్లైన్ ద్వారా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పల్లె దవఖాన లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పరిశుభ్రతతో పాటు తదితర నాలుబై సూత్రాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సందీప్, వెలిశాల పిహెచ్‌సి డాక్టర్ ఆశా, హెల్త్ అసిస్టెంట్ సుధీర్,జిల్లా నాణ్యత నిర్వహణ బృందం సభ్యులు చిరంజీవి, మధుబాబు, శరత్ వారి బృందం ఏఏఎం సిబ్బంది సుమలత, జయలత తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం:కలెక్టర్



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందరాదని, ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శనివారం రఘునాథపల్లి మండలంలోని కోమల్ల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్‌లను పరిశీలించారు. జిల్లాలో ఐకేపీల ద్వారా 114, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 67తో మొత్తంగా 181 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశామని ఇప్పటి వరకు 1493 రైతుల వద్ద 8091మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందరాదని, తడిసిన ప్రతి ధాన్యం గిం జను మద్దతు ధరకే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా సివిల్ సప్లై అధికారి సరస్వతి, సివిల్ సప్లై డిఎం హతిరాం, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన వరంగల్ బార్ అసోసియేషన్



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ (జిల్లా న్యాయ వాదుల సంఘం) ఇటీవల నూతనంగా ఎన్నికైన సందర్భంగా, రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖమాత్యులు, శ్రీమతి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా శనివారం ఆమె నివాసంలో కలిసి శాలువా పుష్ప గుచ్చాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వలుస సుధీర్ వరంగల్ బార్ అసోసియేషన్, కోర్టు సమస్యలు వివరించారు. మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు సుధీర్ వలుస, ప్రధాన కార్యదర్శి డి. రమాకాంత్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ఛైర్మన్ శామంతుల శ్రీనివాస్, బార్ ఉపాధ్యక్షులు మైదాం జయపాల్, జాయింట్ సెక్రెటరీ ముసిపట్ల శ్రీధర్ గౌడ్, , లేడీ జాయింట్ సెక్రటరీ రేవూరి శశిరేఖ,కోశాధికారి సిరిమల్ల అరుణ, స్పోర్ట్స్ సెక్రటరీ శివప్రసాద్, ఈసీ మెంబెర్స్, రాజు, మహేందర్, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లెవల్‌లో ర్యాంకులు సాధించిన నారాయణ విద్యార్థినులు



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హన్మకొండ జిల్లాలో నక్కలగుట్టలలో ఉన్న నారాయణ హై స్కూల్ విద్యార్థినిలు అంతర్జాతీయ స్థాయిలో 2024–2025 విద్య సంవత్సరంలో నిర్వహించిన సినాప్స్ ఓలింపియాడ్ పోటీ పరీక్షలలో నారాయణ విద్య సంస్థలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచా రు, హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమం లో హన్మకొండ జిల్లా నారాయణ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఎం సిరి ఎర్2 ర్యాంక్, బిశృతి ఎర్3 ర్యాంక్, ఇ సరయు4 ర్యాంక్, తరకేశ్వరి 6 ర్యాంక్, శివాని 7 ర్యాంక్, ఐదు బహుమతులు కై వసం చేసుకున్నారు, శనివారం రోజున నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ గోపాలరెడ్డి చేతుల మీదుగా బహుమతులు తీసుకున్నారు. వరంగల్ జోన్ డిజిఎం రిజ్వానా ఇమ్రాన్, ఆర్ ఐ శ్రీనివాసా చారి, ప్రిన్సిపల్ వి అలేఖ్య, కో ఆర్డినేటర్ సాయి కృష్ణ డిన్ రాజశేఖర్, ఏఓ ఎండి ఆదిల్ తదితరులు ఉన్నారు.

## జెఇఇలో 'షైన్' ప్రభంజనం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : జెఇఇ మెయిన్స్ 2025 ఫలితాలలో 98.67 పర్సంటైల్ సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు అందజేయడం జరిగిందని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగల రమ, పి. రాజేంద్రకుమార్, మూగుల రమేష్ సంయుక్తంగా తెలియజేశారు. శుక్రవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో షైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి జెఇఇ మేయిన్స్, అడ్వాన్స్, నీట్ లలో అత్యుత్తమ మైనటువంటి శిక్షణను వరంగల్‌లోఅందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్, ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పర్సంటైల్ సాధించిన పి.శ్రీ మహేష్ 98.67 (250310030686), జి.వికాస్ 98.59 (250310488959), సిహెచ్ శ్రీతన్96.04 (250310037884) విద్యార్థులను అభినందించడం జరిగింది. వీరితో పాటుగా 29 మంది విద్యార్థులు 90.0 పర్సెంటైల్ పైగా ఫలితాలు సాధించారని చైర్మన్ మూగల కుమార్ యాదవ్ తెలిపారు. షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఐఐటి కోఆర్డినేటర్ రమేష్ యాదవ్, కళాశాలల ప్రిన్సిపల్స్,రాజు గౌడ్, శ్రీనివాసన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఎస్ఆర్' ప్రభంజనం:

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ మేయిన్స్ 2025 యందు ప్రవేశానికి శనివారం వెలువడిన ఫలితాలలో ఎస్ఆర్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజాయాలను సాధించి జాతీయ స్థాయిలో ఎస్ఆర్ విజయ పథాన్ని మరో సారి ఎగుర వేసారు. జేఈఈ మేయిన్స్ 2025 ప్రవేశ పరీక్షలో అన్ని కేటగిరీలు కలిపి జాతీయ స్థాయిలో ఎస్ఆర్ విద్యా సంస్థలకు చెందిన వి.నాగసిద్దార్థ (నెం.50310222429) 5వ ర్యాంకు సాదించాడు.పాటిల్ సాక్షి (నెం. 250310755778) జాతీయ స్థాయిలో 48 ర్యాంకు సాధించాడు.ఎం.అరుణ్ (నెం. 250310501839) జాతీయ స్థాయిలో 60వ ర్యాంకు, ఎం.రవిచంద్రా రెడ్డి (నెం. 250310707601) జాతీయ స్థాయిలో 65వ ర్యాంకు, వై.భరణి శంకరణ (నెం. 250310247992) జాతీయ స్థాయిలో 88వ ర్యాంకు, బి.సురేష్ (నెం.250310052066) జాతీయ స్థాయిలో 98వ ర్యాంకు సాధించి ఎస్ కీర్తి ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో నిలబెట్టినారు.మే18 తేదీన జరిగే జేఈఈ అడ్వాన్స్ 2025 కు ఇప్పటివరకు 3556కి పైగా ప్రవేశానికి విద్యార్థులు అర్హత సాధించి రాష్ట్రంలో ఎస్ర్ విజయపథాన్ని ఎగురవేసారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాలకు సంతోషాన్ని తెలియజేస్తూ ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి భవిష్యత్లో మరింత అత్యుత్తమైన మార్కులు సాధించేలా తీర్చిదిద్దుతామని ఆశాభావాన్ని వ్యక్తీకరించారు.

# భూ సమస్యల పరిష్కారానికే...

### భూ భారతి అని కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడి




ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతి నిధి/కాటారం : భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం తెచ్చినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి (భూమి హక్కుల రికార్డు చట్టం) 2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పనలో ప్రజలు అడిగిన సమస్యలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణలభిస్తుందని అన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి నిపుణుల క్షమిటీతో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి పటిష్ట మైన చట్టాన్ని రూపొందించి అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ప్రత్యేకించి రైతులకు భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని కానీ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందని తెలిపారు. వచ్చే నెలలో మన జిల్లాలోఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని, అందరం కలిసి ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతో ఉపయోగపడు తుందని రైతులు అవగహన కలిగి ఉండాలని, ఏదేని సహాయతకు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, నాయబ్ తహసీల్దార్ రా మ్మోహన్ గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన పుష్కర పనులు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాలేశ్వరం: నిర్దేశిత సమయానికి సరస్వతి పుష్కరాల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలంలోని కాళేశ్వరంలో మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా మొదటగా విఐపి ఘాట్ వద్ద నిర్మిస్తున్న సి సి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వాటర్ క్యూరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంపు, మరుగుదొడ్ల నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. మే 15 నుండి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున తాత్కాలిక, ,శాశ్వత ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, కుమార్, డిపిఓ నారాయణ రావు, ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీ రాజ్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ కమ్యూనిటీ భవనం ఏర్పాటు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : క్రైస్తవులకు జిల్లా కేంద్రంలో క్రిస్టియన్ కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. శనివారం భూపాలపల్లి పట్టణం కేంద్రంలో 36 క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో బాంబుల గడ్డ నుండి అంబేద్కర్ సెంటర్‌వరకు రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణరావు హాజరై ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరునికి స్వేచ్ఛ, హక్కులుంటాయని చెప్పారు. అన్ని కులాలు మతాలు ఒక్కటే అన్నారు. కులాలు, మతాలు భేదం లేకుండా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు తమకు కమ్యూనిటీ భవనం కావాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. వారికి కమ్యూనిటీ భవనం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ ఫాస్ట్రేట్ కమిటీ చైర్మన్ రివరెండ్ కనకరత్నం, పాస్టర్లు రాజవీరు సదానందం, క్రైస్తవ సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆధార్ తరహాలో భూధార్ సంఖ్య కేటాయింపు

### ములుగు కలెక్టర్ దివాకర టిఎస్



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పరచుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. శనివారం ములుగు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో గోవిందరావుపేట మండల కేంద్రంలోని రైతువేదికలో వేర్వేరుగా నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా వివరించారు. భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి చట్టం...2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలంలోపు భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి ఆర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్‌కు లేదా సిసిఎల్ఏకు అప్పీలు చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యూనల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడం వలన భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివలన రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూ భారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్దరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్‌కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యూనల్‌కు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్రృతంగా చర్చిస్తూ తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సద్సులలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, తహసీల్దారు విజయభాస్కర్, సృజన్‌కుమార్, ఎంపిడిఓలు రామకృష్ణ, జవహర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## నూతన భూ చట్టంతో సమస్యలు పరిష్కారం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి : నూతన భూ చట్టం భూభారతి ద్వారా భూసమస్యలు పరిష్కారమవుతాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు, భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం గురించి తెలియజేసేందుకే భూ భారతి చట్టం అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వడ్డేపల్లికి చెందిన రైతుల సమస్యలను పరిష్కరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. ధరణి పోర్టల్ వచ్చిన తరువాత రైతులు, భూ యజమానులు ఇబ్బందులు పడ్డారని, ఆ ఇబ్బందులను తీసేయడానికే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. 26డివిజన్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు అభివృద్ధి చేస్తుండగా సహకరించాలని కోరారు. డివిజన్లను అభివృద్ధి చేయడానికి తనతో పాటు అధికారులను వెంట తీసుకెళ్తూ అక్కడి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయాన్నారు. రాష్ట్రంలో భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. పేదల సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా భూభారతి చట్టంలోని అంశాలను ముద్రించిన గోడప్రతులను ఆవిష్కరించారు. రైతులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, ఇతర అధికారులతో పాటు హనుమకొండ మండలంలోని వివిధ గ్రామాల రైతులు, భూయజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయు కృషి :ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని సూరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూరిపల్లి, లో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ గోపాల శోభన్ బాబు పిఆర్‌టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుని ఉద్యోగ విరమణ సన్మానోత్సవ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, గత వైభవాన్ని పాఠశాలల్లో తీసుకురావడానికి ఉపాధ్యాయ లోకం కృషి చేయాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇప్పించే బాధ్యత ఎమ్మెల్సీ గా తీసుకుంటానని ఉద్యోగ ఉపాధ్యాయులలో నెలకొన్న అభద్ర భావాన్ని తొలగిస్తూ పెండింగ్లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి త్వరలోనే ముఖ్యమంత్రిని కలుస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల పిజిహెచ్ఎం పరమేశ్వర్, టిఆర్‌టియు మండల నాయకులు యాకుబ్ రెడ్డి, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల పునాది బలంగా ఉంటేనే పార్టీకి బలం

### మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి




ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి : సిద్ధాంతాలతో కూడిన రాజకీయ విలువలను కాపాడాలని, దేశంలో ప్రతీ పౌరుడు ఆత్మగౌరవం తో బ్రతికే స్వేచ్ఛను కల్పించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీని, అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ గొప్ప రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని గౌరవించుకోవాలి అనే ఉద్దేశ్యంతో చేపట్టిన శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఏఐసిసి ఆదేశాల మేరకు తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హన్మకొండ హరిత కాకతీయ హోటల్ లో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా బునియాడి కార్యకర్తల సమ్మేళన్ శిక్షణ కార్యక్రమానికి సభా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే లు రాంచంద్రు నాయక్, మురళి నాయక్, దొంతి మాధవ రెడ్డి గార్లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న దాడిని పేద వర్గాలపైన చేస్తున్న దాడిగా అభివర్ణిస్తూ జై బాపు జై బీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ చేపట్టారని అన్నారు. డా.బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయాల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించారాని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లుతోనే ఈ రోజు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, సర్పంచ్ లుగా, ఎంపిటిసిలుగా అవకాశాలను అందుకోగలుగుతున్నామని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ అంబెద్కర్ ని ప్రపంచ మేధావిగా గుర్తిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంబెద్కర్‌ని ఆ స్థాయిలో గుర్తించడం లేదని అందుకు కులం అడ్డు వస్తుందని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయులు మహాత్మా గాంధీకి దేశంలో ఈ రోజు అవమానం జరుగుతుందని అన్నారు. బాపు వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం ఫరిడ విల్లుతుందని ప్రజలకు చెప్పేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రాజ్యాంగాన్ని భద్రంగా కాపాడుకుంటేనే రాజ్యాంగం మనల్ని భద్రంగా కాపాడుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కాపాడుకుంటేనే రాజ్యాంగం పదిలంగా ఉంటుంది, పేదలకు న్యాయం జరుగుతుందని, కాబాట్టే కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. బాపు, అంబెద్కర్ గౌరవించుకోవాలి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిసిసి అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, మహబూబాబాద్ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, ఏఐసిసి శిక్షణ తరగతుల కన్వీనర్ రాహుల్ బాలే, బెల్లయ్య నాయక్, మానుకోట ఆదివాసీ వైస్ చైర్మన్ భూక్య పద్మ, ఏఐసిసి, పిసిసి ప్రతినిధులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికా బద్ధంగా ధాన్యం కొనుగోలు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: ప్రణాళికాబద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోలు చేయాలని. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ డా॥ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సన్న బియ్యం సరఫరా, యాసంగి ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరె న్స్‌కు కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్లు అ శోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పౌర సరఫరాల అధికారి శ్రీనా ద్, డిఎం రాములు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా జరిగేలా సన్నదంగా ఉన్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియపై సన్నద్ధత పై ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సహకార సంఘాలు, మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ఏగ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300 ధరలను సూచించే విధంగా ఫ్లక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం కొనుగోలు కేంద్రాలు మహిళా సమాఖ్యలకు కేటాయిస్తున్నామని, గ్రామ సమాఖ్యలకు ధాన్యం కొనుగోలుపై డిఆర్డీఏ ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం విక్రయాల్లో పాటించాల్సిన జాగ్రత్తల ఫ్లక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు నీడ కొరకు షామియానా,ప్యాడి క్లీనర్, మాయిశ్చ ర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, వేసవి దృ ష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. సన్నరకం, దొడ్డు రకం ధా న్యం విడివిడిగా కొనుగోలు చేసేందుకు వీలుగా గుర్తింపునకు మార్కింగ్ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

## మధిరలో రూ.7233లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయన్నున్న భట్టి

**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మధిరలో ఆది, సోమవారాల్లో పర్యటించనున్నారని, ఈ పర్యటనలో భాగంగా రూ.7233లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ తెలిపారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మధిర మండలం సిరిపురంలో చెక్ డ్యామ్, ఐటిఐ కళాశాల, జూనియర్ కళాశాల భవనాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహాదేవపురం, రాయపట్నం గ్రామాల్లో లిఫ్ట్ ఇరిగేషన్, అంబారుపేటలో ఆర్అండ్‌బి రోడ్డు విస్తరణ పనులకు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, దుంప వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు కర్నాటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం

**ప్రజాపక్షం/ఇల్లెందు:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె.సారయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని 14, 17వ వార్డుల్లో శనివారం ఏర్పాటైన శాఖా మహాసభలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసేది సిపిఐ పార్టీ అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ ససభ్యుడు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, పురపాలక మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, ఎఐటియుసిఉపాధ్యక్షుడు రాజారాం, తదితరులు పాల్గొన్నారు.



# 21న భద్రాద్రికి కల్వకుంట్ల కవిత



**ప్రజాపక్షం/భద్రాచలం :** కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత నేడు భద్రాచలానికి రానున్నారు. 21వ తేది ఉదయం 7 గం.లకు శ్రీ సీతారామ చంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. ఉ.9 గం. నుండి హరిత హోటళ్లలోతెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు. అనంతరం భద్రాచలం నుండి పర్ణశాల ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకోనున్నారు.

# రూ.35లక్షల విలువచేసే సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్;** ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన 101మంది లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.35లక్షల విలువచేసే చెక్కులను శనివారం అందజేశారు. వీటిని ఖమ్మంనగరంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి అక్కడ పంపిణీ చేశారు. అలాగే ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని జలగంగనర్‌లో గల జిల్లా పరిషత్ పాఠశాలలో పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తాగు నీటి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను దయాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మణుగూరులో 21న భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/మణుగూరు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025 గురించి మణుగూరులోని కిన్నెర కల్యాణ మండపం నందు ఈ నెల 21వ తేదీ సోమవారం ఉదయం 10:00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు మణుగూరు తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సులో భూభారతి చట్టం 2025 యొక్క ముఖ్య ఉద్దేశం, ఆ చట్టం యొక్క విధివిధానాలను వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం హాజరవుతున్నారని, కావున మణుగూరు మండలంలోని ప్రజలు, రైతులు, అధికారులు, మీడియా ప్రతినిధులు ఈ అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై ఇట్టి అవగాహన సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# జెఇఇ మెయిన్స్‌లో మెరిసిన విద్యార్థి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** జెఇఇ మెయిన్స్ శనివారం విడుదల చేసిన ఫలితాలలో బి. సంయుక్త ఆల్ ఇండియాలో 7940వ ర్యాంక్‌తో సారపాక స్థాయిని జాతీయ స్థాయిలో నిలిపి కార్పొరేట్ కాలేజ్‌లకు ధీటుగా సారపాకలో ఎవరూ సాధించని ర్యాంక్‌ను సాధించి అడ్వాన్స్‌లో అర్హత సాధించి అందరిని అబ్బుర పరిచింది. ఈసందర్భంగా బ్రిలియంట్ విద్యా సంస్థల ఛైర్మన్ నంది అవార్డు గ్రహీత డాక్టర్ బిఎన్ఆర్ బి సంయుక్తకి స్వీట్స్ తినిపించి అభినందించారు. అనంతరం డాక్టర్ బిఎన్ఆర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం అయిన సారపాక భద్రాచలం వంటి ప్రాంతాల నుండి ఎంసెట్, నీట్, మెయిన్స్‌లలో ర్యాంక్‌లు సాధించడమే లక్ష్యంగా బ్రిలియంట్ విద్యాసంస్థ ముందుంటుందని, రాబోయే రోజుల్లో కూడా ఇలాగే జెఇఇ మెయిన్స్‌లో ఆల్ ఇండియా ర్యాంక్‌లు సాధించి విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకం అవుతామని తెలిపారు.కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముత్తినేని నాగేశ్వరరావు చిత్ర పటానికి ఎమ్మెల్యే కూనంనేని నివాళి



**ప్రజాపక్షం/పాల్వంచ:** కెటిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగి, ఎన్‌హెచ్ 9 న్యూస్ ఛానల్ ఎండి ముత్తినేని శ్రీ నివాస్ తండ్రి ముత్తినేని నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతి వార్త తెలుసుకున్న కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సా ంబశివరావు శనివారం స్థానిక దమ్మపేట సెంటర్‌లోని ముత్తినేని శ్రీను ని వాసానికి చేనుకొని నాగేశ్వరరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, వైఎస్ గిరి తదితరులు నివాళి అర్పించారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** గర్భిణీ స్త్రీలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే ప్రతి రోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూపర్వైజర్ విజయకుమారి అన్నారు. మండల పరిధిలోని పెద్దవెంకటాపురం అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణా పక్వడ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ బరువున్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాళ్ళకి ఎలాంటి ఆహారం పెట్టాలనే విషయంపై తల్లులకు పలు సూచనలు చేశారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తప్పని సరిగా పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా డాక్టర్ రేవంత్ ఆరోగ్య జాగ్రత్తపై వివరించారు. శ్యామ్ శ్యామ్ పిల్లకు హెల్త్ చెకప్ చేశారు. గర్భిణీ, స్త్రీలకు శ్రీమంతాలను చేశారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం వి సుగుణ, జీ రత్తమ్మ, బి కృష్ణకుమారి, ఆశా దేవకుమారి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్ల నిర్మాణంతో రైతులకు, వినియోగదారులకు లాభం

* సమస్యల పరిష్కారానికి కృషి
* అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మంత్రి తుమ్మల




**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** రైతు బజార్ల నిర్మాణంతో రైతులతో పాటు వినియోగదారులకు లాభం చేకూరుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో సింజెంటా కంపెనీ కార్పోరేట్ సామాజిక బాధ్యత (సిఆర్ఆర్) క్రింద నిర్మిస్తున్న రైతుబజార్ పనులకు, మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనపు సదుపాయాల కల్పన పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతుల ప్రోత్సాహంతో సింజెంటా కంపెనీ అంతర్జాతీయ కంపెనీగా ఎదిగిందని కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద రైతులకు అవసరమైన పనులు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. రఘునాథపాలెం మండలంలో పేద, గిరిజన రైతులు కూరగాయలు పండించుకుని అమ్ముకుంటారని వారి కోసం రైతుబజార్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ రైతుబజార్ వల్ల రైతులతో పాటు వినియోగదారులకు లాభం జరుగుతుందన్నారు. మూడు నెలల్లో రైతు బజార్ నిర్మాణ పనులు పూర్తి చేసి సక్రమంగా వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. మండలంలో కూరగాయలు పండించే రైతులకు అవి చెడిపోకుండా ఖమ్మంకు తరలించేలా అదనపు వసతులు కల్పిస్తామని మంత్రి తెలిపారు. తాజా కూరగాయలు మంచుకొండ రైతుబజార్‌కు వచ్చి ఖమ్మం వాసులు కొనుక్కునేలా పేరుగడించాలని మంత్రి తెలిపారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చే స్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అ ందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు వ సతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. రఘునాథపా లెం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రోల్ మో డల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అ దనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, జెడ్‌పిసిఇఒ దీక్షారైనా, డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ కళావతిబాయి, ఆర్అండ్‌బి ఎస్ఇ యుగంధర్,జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ హన్మంతరావు, నల్లమల వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్ తాతా రఘురాం, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అసత్య ప్రచారాలను తిప్పికొట్టండి



**ప్రజాపక్షం/చంద్రగొండ:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను పేదలకు అమలు చేస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య అన్నారు. శుక్రవారం రాత్రి మద్దుకూరు గ్రామానికి చెందిన ఆకారపు తిరుపతిరావు కుమార్తె వివాహానికి ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. తొలుత స్థానిక పార్టీ కార్యాలయంలో యువజన నాయకులు సూర్యను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ప్రతి పేదవాడికి అందేలా కృషి చేస్తుందన్నారు. అదే విధంగా అర్హులైన ప్రతి పేదవాడికి తెల్లరేషన్ కార్డు ఇచ్చేందుకు సన్నద్ధమవుతున్నామని తెలిపారు. రాజీవ్ యువశక్తి పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసిత గ్రామాలను పట్టించుకోని సింగరేణి

* లాభార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం
* స్థానిక ప్రజల ఆరోగ్యాలకు రక్షణ కల్పించకపోతే పోరాటం చేస్తాం
* సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య




**ప్రజాపక్షం/మణుగూరు:** రాష్ట్ర ప్రయోజనాల కోసం సింగరేణి సంస్థకు మణుగూరు పరిసర ప్రాంత ప్రజలు తమ జీవనాధారమైన పంట భూములు, నివాస గృహాలను త్యాగం చేస్తే, సింగరేణి యాజమాన్యం ఈ ప్రాంత ప్రజలకు చేసింది ఏమి లేదని, గత 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు సింగరేణి వాయు కాలుష్యం వలన అనేక మంది ప్రాణాలను కోల్పోయారని, అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని, ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు ఏవిదమైనా ప్రోత్సాహకం కల్పించకుండా ఉపాధిలేకుండ చేసిందని, స్థానిక భూ నిర్వాసిత ప్రజలతో పాటుఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు నష్టాలే కాని లాభాలు లేవని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఈ ప్రాంత అభివృద్ధికోసం, ప్రజల ఆర్థికాభివృద్ధికోసం ఆది నుండి నేటి వరకు సింగరేణికి కావసిన భూములకోసం ప్రజలను ఒప్పించి సహకారం అందిచిందని, కాని సింగరేణి సంస్థలాభార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తుందని, ఈ ప్రాంత ప్రజల కోసం ఏమి చేయటం లేదని అన్నారు. గతంలో స్థానికులకు 600 లారీలు ఉండేవని వాటికి లోడింగ్ వలన అనేక వేలమంది ఆధారపడి జీవించేవారని, నేడు సింగరేణి లారీలకు లోడింగ్ ఇవ్వక పోవటం వలన అనేక వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆయన ఆరోపించారు. మణుగూరు లోనిఒసిల వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఒసిలలో నిర్వహిస్తున్న బ్లాస్టింగ్‌ల వలన పరిసర ప్రాంతాలలోని ఇండ్లు బీటలు బారి కూలిపోతున్నాయని, బ్లాస్టింగ్ వలన గాలిలో కలుస్తున్న దుమ్ము ధూళితో అనేక వేలమంది ప్రజలు ఆరోగ్యాలను కోల్పోయి, ఆసుపత్రుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మణుగూరు ఒసి బ్లాస్టింగ్‌ల వలన రాజుపేట, పాత మణుగూరు, కొత్త కొండాపురం, బాపనకుంట, శివలింగాపురం, శేషగిరినగర్ ప్రజలు అనేక ఇబ్బందుల పడుతున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం, సింగరేణి యాజమాన్య, ప్రభుత్వం స్పందిచాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు సిద్ధం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య కార్యదర్శి,సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి , రామారావు తదితురులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు అన్ని చర్యలు

## కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ప్రజాపక్షం/భద్రాచలం:** యాసంగిలో పండించిన ధాన్యాన్ని కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి యాసంగి ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ ఐడిఒసి నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతీ ఒక్కరికీ బియ్యం సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రతీ ఇంటికీ నల్ల కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలుతీసుకుంటున్నామని, నల్లా కనెక్షన్ లేని వారికి ఇతర ప్రత్యామ్నాయాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా వ్యవసాయాధికారి బాబూరావు, జిల్లా నీటిపారుదల శాఖ ఇఇ అర్జున్ రావు, మిషన్ భగీరథ ఇఇలు, తిరుమలేష్, నళిని, పౌరసరఫరాల అధికారులు త్రినాధ్‌బాబు, రుక్మిణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 'భూ భారతి'తో రెవెన్యూ వ్యవస్థకు కొత్త జీవం




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రెవెన్యూ వ్యవస్థ చరిత్రలో భూ భారతి చట్టం ఒక నూతన అధ్యాయమని పలువురు ప్రముఖులు స్పష్టం చేశారు. గ్రామీణ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో భూ భారతి చట్టం, నూతన ఆర్ఒఆర్ చట్టం, జిపిఒల విధులు, బాధ్యతలు అవగాహన అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా టిజిటిఎ ఖమ్మం, భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్, కె. వెంకటేశ్వరరావు, ఆదిరాజు సీతారామరాజు, సీనియర్ జర్నలిస్టు వనంనాగయ్య, విఆర్ఒల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి నర్సింహులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. తెలంగాణ ఉద్యోగ జెఎసిచైర్మన్ లచ్చిరెడ్డి వారి రాష్ట్ర బృందం గ్రామీణ రెవెన్యూ అధికారుల సంఘం సారధ్యంలో ప్రభుత్వ సూచనల మేరకు ప్రభుత్వం అండతో భూ భారతి చట్టాన్ని విజయవంతం చేద్దామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అండతో ఉద్యోగ జెఎసి ఛైర్మన్ లచ్చన్న సారధ్యంలో ముందడుగేస్తామని వారు తెలిపారు. భూ భారతి చట్టం నిబంధనల మేరకు నడుచుకుంటామని తెలిపారు. గత పాలనలో ఆత్మగౌరవాన్ని చంపుకుని ప్రజా ప్రభుత్వం పాలనలో రెట్టింపు ఆత్మగౌరవంతో రెవెన్యూ శాఖలోకి వచ్చేందుకు పూర్వ విఆర్ఒలు ఆనందంగా ఉన్నారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అతిథులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బోళ్ల శ్రీనివాస్, రాఘవేందర్, మహిళా నాయకులు తాటి ఇందిర, కె. కృష్ణవేణి, వసంతబాయి, పద్మ, శ్రీవాణి, శ్రీకాంత్, కె. శ్రీను, ఎస్‌కె జానిమియా, భాస్కర్, వజ్జా రామారావు, కిషోర్, బంక కృష్ణయ్య, వెంకన్న, శ్రీనివాస్, ఆయా ప్రాంతాలకు చెందిన విఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మండలంలో విస్తృతంగా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ పర్యటించారు. శనివారం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి దేవాలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్, అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కోట మైసమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో ఇల్లందు టూ వయా కమలాపురంఖమ్మం టిజిఎస్ ఆర్‌టిసి బస్సు సర్వీస్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన బస్సులో ఉసిరికాయలపల్లి నుండి సూర్యతండా వరకు ప్రయాణించారు. ఈ బస్సు సర్వీస్ ప్రారంభంతో ఆటో సోదరులతో నైరాశ్యత నా దృష్టికి వచ్చిదని, ఆటో సోదరులందరికి రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాల ద్వారా న్యాయం చేస్తామని తెలిపా రు. సూర్యతండా మండల ప్రాథమిక పాఠశాలలో ఆయన చే తుల మీదుగా సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రారంభోత్సవం చే శారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ జన్మదిన వేడుకలు




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మమత ఆసుపత్రి నందు తండ్రి పువ్వాడ నాగేశ్వరరావుతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం మమత ఆసుపత్రిలోని అజయ్‌కుమార్ ఇంటి వద్ద పార్టీశ్రేణుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపేందుకు తరలి వచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ గత పదేళ్లుగా తాను ప్రజల మదిలో ఉంటూ అందరూ నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రతి ఏడాది నా పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటున్నానని ఇది నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. తాను నేడు 60వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నానని ఒక సీనియర్ నాయకుడిగా నేను నా ప్రస్తానం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత సంస్థల సెక్రటరీ పువ్వాడ జయశ్రీ, డైరెక్టర్ నయన్‌రాజ్, డిసిసిబి మాజీచైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్‌జెసి కృష్ణ, కార్పొరేటర్లు , బిఆర్ఎస్ మండల అధ్యక్షులు , చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, రోటరీ క్లబ్ సభ్యులు , టిఎన్‌జిఒ నాయకులు, మహిళా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నొప్పులు, షుగర్ గోలీలపై నిషేధం

* శాస్త్రీయ నిర్ధారణ లేని మరో 33 ఔషదాలపై కూడా సిడిఎస్‌సిఒ ఆదేశాలు
* త్వరలో జిల్లాలకు చేరనున్నఉత్తర్వులు
* భద్రాద్రిలో అమ్మకాలపై గట్టి నిఘా



**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం:** నొప్పులు, షుగర్ గోలీలతో పాటు మొత్తం 35 రకాల ఔషధాలపై నిషేధం సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సిడిఎస్‌సిఓ) ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. త్వరలో ఈ ఉత్తర్వులు జిల్లాకు కూడా చేరుకోనున్నాయి. ఈ ఆదేశాలు చేరిన వెంటనే జిల్లావ్యాప్తంగా మందుల అమ్మకాలపై గట్టి నిఘా కొనసాగనుంది. నొప్పులు తగ్గించే మందులు, షుగర్ మందులు, యాంటీ బయాటిక్స్, హైపర్ టెన్షన్ తగ్గించే మందులు, నరాలకు సంబంధించిన మందులు గర్భాధారణ మందులు, న్యూట్రీషియన్ సప్లమెంట్స్‌తోపాటు మొత్తం 35 రకాల ఔషధాలు ఈ నిషేదిత జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. శాస్త్రీయ నిర్ధారణలేని మందులు రోగుల ప్రాణాల పాలిట శాపంగా మారాయని ఫిర్యాదులు అందడంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం.

**సరైన ప్రమాణాలు, రక్షణలేని వాటిపైనే :** మందుల తయారీలో సరైన ప్రమాణాలు, రోగుల ప్రాణాలకు రక్షణ లేనివాటిపైనే నిషేధం విధిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని ఔషధాల్లో ఒకటికంటే ఎక్కువ డ్రగ్స్ కాంబినేషన్ ఉండేవాటిని కాక్‌టెయిల్ మెడిసిన్ అని పిలుస్తారు. వీటిలో సమర్ధవంతమైన రోగ నిరోధక లక్షణాలు కనిపించడం లేదని అందిన ఫిర్యాదులతో కేంద్ర ప్రభుత్వ డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా ఆ రకం మందుల తయారీ, అమ్మకాలు నిలిపేయాలని సూచించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జిల్లాకు రానున్నాయి.

**ఇక గట్టినిఘా:** వాస్తవానికి పెయిన్ కిల్లర్స్, డ యాబెటిస్‌తో పాటు నిత్యం అధికంగా వాడి పలురకాల మందులను పెద్ద ఎత్తున ఏజెన్సీలు కొనుగోలు చేస్తుంటాయి. పెద్దపెద్ద కొనుగోళ్లపై రాయితీలను కంపెనీలు అందిస్తుండటంతో కొత్త కొత్త బ్యాచ్ నెంబర్లు వేసి కొనుగోలు చేస్తుంటారు. అయితే జాబితా ప్రకారం నిషేధ మందుల అమ్మకాలను ఆదేశాల మేరకు విక్రయాలు నిలుపుదల చేయాలి, కాబట్టి ఇప్పటికే ఉన్నవాటిని దొడ్డిదారిన విక్రయించేందుకు వ్యాపారులు ప్రయత్నాలు సాగించే అవకాశం ఉంది. అదే కాకుండా పల్లెల్లో వైద్యవ్యవహారాలు నిర్వహించే ఆర్ఎంపిలకు విక్రయించు స్టాక్ పూర్తి చేసుకునే అవకాశం ఉంది. ప్రాణాలకే ప్రమాదాన్ని తెచ్చిపెట్టే మందులను ఇప్పటికే వేలాది రూపాయలు వెచ్చించి కొనుగోళ్లు చేసిన వ్యాపారులు వారివారి స్వార్థం కోసం ఎన్నో రకాలుగా విక్రయించేందుకు ప్రయత్నాలు చేసే అవకాశం ఉండటంతో జిల్లా ఔషధ నియంత్రణ అధికారులు గట్టి నిఘా పెట్టే అవకాశం ఉంది. ఈ వ్యవహారాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రస్థాయి నుండే బృందాలు తనిఖీలు చేసే అవకాశం లేకపోలేదు.

ఫోకస్

# క్రీడ

## నూర్ అహ్మద్‌కు పర్పుల్





### ఐపిఎల్ 2025 సీజన్ లీడర్‌బోర్డ్‌లో 12 వికెట్లతో తొలి స్థానం

స్పాన్సర్‌షిప్ కారణాల వల్ల ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ అని పిలువబడే పర్పుల్ క్యాప్ ఐపిఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌కు ప్రదానం చేస్తారు. 25 ఏప్రిల్ 2008న ఆరెంజ్ క్యాప్‌ను ప్రవేశపెట్టిన తర్వాత, 13 మే 2008న పర్పుల్ క్యాప్‌ను ప్రవేశపెట్టారు. సీజన్ వారీగా టోర్నమెంట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు పర్పుల్ క్యాప్‌ను ధరిస్తాడు. టోర్నమెంట్ ముగింపులో మొత్తం మీద అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ సీజన్ ఫైనల్ రోజున వాస్తవ పర్పుల్ క్యాప్ అవార్డును గెలుచుకుంటాడు. మ్యాచ్ టై అయితే, మెరుగైన ఎకానమీ రేటు ఉన్న బౌలర్‌కు పర్పుల్ క్యాప్ వరిస్తుంది. ఇప్పటివరకు భువనేశ్వర్ కుమార్, డ్వేన్ బ్రావో, హర్షల్ పటేల్ మాత్రమే రెండుసార్లు పర్పుల్ క్యాప్‌ను గెలుచుకున్నారు. డ్వేన్ బ్రావో, హర్షల్ పటేల్ 2013 ఇండియన్ ప్రీమియర్ లీగ్, 2021 ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో వరుసగా 32 వికెట్లు పడగొట్టారు. ఇక ప్రస్తుత (2025) సీజన్‌లో శుక్రవారం రాత్రి నాటికి లీడర్‌బోర్డ్‌లో అగ్రస్థానంలో చెన్నై సూపర్ కింగ్స్‌కు చెందిన నూర్ అహ్మద్ ఉన్నాడు. 12 వికెట్లతో రేసులో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే 14.25 సగటు, 7.12 ఎకానమీని కలిగి ఉన్నాడు. ఇది అతనికి ర్యాంకింగ్‌లో ఆధిక్యాన్ని ఇచ్చింది. అదే విధంగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మరో అద్భుతమైన ప్రదర్శన తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేసర్ జోష్ హాజిల్‌వుడ్ ఐపిఎల్ 2025 పర్పుల్ క్యాప్ స్టాండింగ్స్‌లో రెండవ స్థానానికి ఎగబాకాడు. 7 మ్యాచ్‌ల్లో 16.91 సగటుతో 12 వికెట్లు, 8.17 ఎకానమీతో ఉన్నాడు. కాగా, ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన కుల్దీప్ యాదవ్ 7 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు, 13.18 సగటుతో మూడవ స్థానంలో ఉన్నాడు. అతని తర్వాత అతని భారత సహచరుడు ఖలీల్ అహ్మద్ (సిఎస్‌కె) 11 వికెట్లు పడగొట్టాడు. కాని 22.09 సగటుతో నాల్గొవ స్థానంలో ఉన్నాడు. ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా (11 వికెట్లు), ఎల్ఎస్జికి చెందిన శార్దూల్ ఠాకూర్ (11 వికెట్లు) టాప్ 6లో ఉన్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 10 వికెట్లు, 6.22 చక్కని ఎకానమీతో ఏడో స్థానంలో ఉన్నాడు, అతను నమ్మకమైన మిడిల్ ఓవర్ బౌలింగ్ తన ఖ్యాతిని నిలుపుకున్నాడు. ఐపిఎల్ 2025 ముందుకు సాగుతున్న కొద్దీ, పర్పుల్ క్యాప్ కోసం పోటీ మరింత తీవ్రమవుతుంది. బ్యాటర్లు మొదటి బంతి నుండి కష్టపడి పనిచేస్తుండటంతో, ఈ బౌలర్లు తమదైన ముద్ర వేయగలిగారు. టోర్నమెంట్ ఇంకా ప్రారంభ దశలోనే ఉండటంతో పిచ్‌లు అరిగిపోతున్నా కొద్దీ బౌలర్లు ఆయను కనుగొంటున్నందున, పర్పుల్ క్యాప్ కోసం పోటీ విస్తృతంగా ఉంది. లీగ్ ముందుకు వెళ్తున్న కొద్దీ లీగ్‌లోని ప్రముఖ బౌలర్లు తమదైన ముద్ర వేసే ప్రతిష్ఠాత్మకమైన పర్పుల్ క్యాప్‌ను దక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్నందున, ప్రేక్షకులు మరిన్ని అద్భుతమైన ప్రదర్శనలు. ఉత్కంఠభరితమైన ఎన్‌కౌంటర్‌లను చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఐపిఎల్‌లో యువ ఆటగాళ్ల దూకుడు!

టీ20 క్రికెట్ అనేది యువతకు అనుకూలంగా ఉండే ఆటగా గుర్తింపు పొందింది. ప్రపంచంలోని అత్యుత్తమ లీగ్‌గా గుర్తింపు పొందిన ఐపిఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్) అనేక ప్రతిభావంతుల్ని వెలుగులోకి తీసుకొచ్చింది. 2025 సీజన్‌లో కూడా యువ ఆటగాళ్లు తమ ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఇప్పటికే తమ ప్రభావాన్ని చూపిన కొందరితో పాటు కొత్తగా మెరిసిపోతున్న యువకులు కూడా ఈ సీజన్‌లో చర్చనీయాంశంగా మారారు.

### బ్యాటింగ్‌లో సంచలనం.. ప్రియాంశ్ ఆర్య



23ఏళ్ల ఢిల్లీ యువ ఆటగాడు ప్రియాంశ్ ఆర్య,ఈసారి పంజాబ్ కింగ్స్ తరఫున ఓపెనర్‌గా అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో అలరిస్తున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్‌పై జరిగిన మ్యాచ్‌లో కేవలం 39బంతుల్లోనే సెంచరీ బాదడం ద్వారా తన ప్రతిభను నిరూపించుకున్నాడు. తనతొలి మ్యాచ్‌లోనే 23బంతుల్లో 47పరుగులు చేసి ఐపీఎల్‌లో చక్కటి ఆరంభం ఇచ్చిన ఈ యువకుడు,తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైనా చెన్నైపై ఘనంగా రాణించాడు. ఆతర్వాతి రెండు మ్యాచ్‌ల్లోనూ ఆత్మవిశ్వాసంతో ఆడాడు.ఈ సీజన్ ప్రారంభానికి ముందు ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు కొట్టి ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించిన అతడు వేలంలో రూ.3.8 కోట్లు పలికాడు. ఇప్పటివరకు ఏడు మ్యాచ్‌ల్లో 232 పరుగులు చేసి, 200కి పైగా స్ట్రైక్ రేట్‌తో ఆకట్టుకుంటున్నాడు.

### నరైన్ శైలిలో స్పిన్ మాయాజాలం.. దిగ్వేశ్ సింగ్ రాఠి



వెస్టిండీస్ దిగ్గజ బౌలర్ సునీల్ నరైన్ తరహాలో బౌలింగ్ చేస్తూ నైపుణ్యం చూపిస్తున్న దిగ్వేశ్ సింగ్ రాఠి, లక్నో సూపర్ జెయింట్స్ ప్రధాన బౌలింగ్ ఆయుధంగా నిలిచాడు. చేతిని వెనక దాచిపెట్టి బంతి వేస్తూ ఆటగాళ్లను ఆశ్చర్యపరచడం నరైన్ శైలి అయితే, దానిని ఎంతో సమర్థవంతంగా అనుసరించి దిగ్వేశ్ తనదైన ముద్ర వేసాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో పరుగుల వర్షం కురుస్తున్నా అతడి ఎకానమీ రేటు కేవలం 7.42గా ఉండటం విశేషం. అతడు ఇప్పటివరకు 7 మ్యాచ్‌ల్లో 9 వికెట్లు తీసి కెప్టెన్ రిషభ్ పంత్ విశ్వాసాన్ని గెలుచుకున్నాడు.

### బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ విప్రాజ్ చక్కటి ప్రదర్శన



ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ విభాగం అత్యుత్తమంగా వ్యవహరిస్తోంది. కుల్దీప్ యాదవ్ ఒక వైపున నిలకడగా వికెట్లు తీస్తూ దూకుడుగా ఆడుతుంటే, మరో వైపు అతడికి తోడుగా ఉన్న విప్రాజ్ నిగమ్ బౌలింగ్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. ఈ సీజన్‌కు ముందు అభిమానులకు తెలియని పేరు అయినా, లక్నోతో జరిగిన తొలి మ్యాచ్‌లో మార్క్రమ్ వికెట్ తీయడంతో పాటు 39 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో వెలుగులోకి వచ్చాడు. అప్పటి నుంచి బౌలింగ్‌లో మంచి స్థిరత్వాన్ని ప్రదర్శిస్తూ, ఇప్పటివరకు 7 వికెట్లు తీశాడు. లోయర్ ఆర్డర్ బ్యాటింగ్‌లో కూడా తన పాత్రతో ఢిల్లీ జట్టులో కీలక సభ్యుడిగా నిలిచాడు.

## రోబో డాగ్



చిట్టి రోబో తెలుసుగా.. సూపర్ స్టార్ రజనీకాంత్ రోబో సినిమాలో అనేక పనులను చకచకా చేసి అందర్నీ ఆకట్టుకుంది. ఇప్పుడు అచ్చం అలాంటి రోబో డాగ్‌నే ఐపిఎల్ బ్రాడ్‌కాస్ట్ టీమ్ అభిమానులకు పరిచయం చేసింది. మ్యాచ్ కవరేజ్‌ను మరింత ఆహ్లాదకరంగా మార్చేందుకు ఈ చిట్టి రోబో డాగ్‌ను ప్రవేశ పెట్టింది. ఈనెల 13న ముంబై ఇండియన్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌కు ముందు ఈ చిట్టి రోబోను న్యూజిలాండ్ మాజీ క్రికెటర్, కామెంటేటర్ డానీ మోరీసన్ ఐపిఎల్ ప్రేక్షకులకు పరిచయం చేశాడు. బ్రాడ్‌కాస్ట్ కెమెరాలకు అనుసంధానంగా ఉన్న ఈ రోబోటిక్ డాగ్.. డానీ మోరీసన్ మాటలకు స్పందించడం విశేషం. తనదైన కామెడీతో మోరీసన్ ఈ రోబోటిక్ డాగ్‌ను ప్రేక్షకులకు పరిచయం చేశాడు. ఈ రోబోటిక్ డాగ్‌కు పేరు పెట్టాలని కూడా అభిమానులను మోరీసన్ కోరాడు. ఈ వీడియోను ఐపిఎల్ నిర్వాహకులు సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ రోబోటిక్ డాగ్‌తో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, రీస్ టోప్లీ, ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్, మిచెల్ మార్ష్‌లు సరదాగా గడిపారు. రోబోటిక్ డాగ్ పని తీరును పరీక్షించారు. రోబోటిక్ డాగ్‌తో మోరీసన్ సరదాగా పరుగు పందెం పెట్టుకున్నాడు. ఈ పోటీలో రోబోటిక్ డాగ్ గెలవడం విశేషం. ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌కు టాస్ కాయిన్ కూడా ఈ రోబోటిక్ డాగ్ తీసుకురావడం గమనార్హం.

సినిమా

## మిహిక, శ్రీలీల కవలలా...!

టాలీవుడ్ హీరో రానా భార్య మిహిక, శ్రీలీల కవల పిల్లలా? మిహిక తన ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోస్ చూసి నెటిజన్లు తెగ చర్చించుకుంటున్నారు. ఆ ఫొటోల్లో ఇద్దరూ నిజంగానే ఒకేలా ఉన్నారు.. మహికా శ్రీలీలను హగ్ చేసుకుని దిగిన పిక్స్ పోస్ట్ చేయగా అవిప్పుడు వైరల్ అవుతున్నాయి. అయితే 'సేమ్ సేమ్ బట్ డిఫరెంట్' అనే క్యాప్షన్ ఇచ్చింది మిహిక... ఇద్దరి ముఖాలు ఒకేలా ఉండడం చూసి వీళ్లు కవలలు అని కొందరు, సిస్టర్స్ అని మరికొందరు పోస్టులు పెడుతున్నారు. ఇటీవల శ్రీలీల రాబిన్ హుడ్ మూవీతో వచ్చింది. 'పరాశక్తి' అనే మూవీతో తమిళ ఇండస్ట్రీలో అడుగుపెడుతోంది. కార్తీక్ ఆర్యన్‌తో కలిసి బాలీవుడ్ మూవీలోనూ నటిస్తోంది. దగ్గుపాటి రానా 2020లో మిహకాను పెళ్లిచేసుకున్నాడు. హైదరాబాద్‌కి చెందిన మహినా ముంబైలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ నిర్వహిస్తోంది.





## పద్ధతిలోనూ టాపరే

స్కూల్లోనూ, ఇండస్ట్రీలోనే కాదు ఈ హీరోయిన్ పద్ధతిలోనూ సంయుక్తా మీనన్ టాపరేగా నిలుస్తున్నది. పట్టుచీరలో పద్ధతిగా అందంగా వెలిగిపోతోంది సంయుక్తమీనన్. ఫస్ట్ మూవీతోనే నటిగా మెప్పించింది. ఆ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంది. మలయాళంలో కెరీర్ ప్రారంభించిన సంయుక్తమీనన్ భీమ్లానాయక్ తో తెలుగులో అడుగుపెట్టింది. ఆ తర్వాత బింబిసార, సర్, డెవిల్, విరూపాక్షలో నటించింది. చిన్నప్పుడు చదువులో టాప్..ఇప్పుడు ఇండస్ట్రీలో హిట్స్ లో టాపర్..అయినా ఇప్పటివరకూ స్టార్ హీరోయిన్ స్టేటస్ దక్కించుకోలేకపోయింది. ఆఫర్ల ఎంపికలో ఆమె ఆచితూచి వ్యవహరించడం కూడా ఇందుకు ఓ కారణం అనుకోవాలేమో..ఎందుకంటే తన క్యారెక్టర్ కి ఇంపార్టెన్స్ ఉన్న పాత్రలకే సంయుక్త గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విరూపాక్షలో సంయుక్త నటనకు ఫిదా అయిపోయారు ప్రేక్షకులు..ఆమె ఓ వెలుగు వెలుగుతుంది అనుకున్నారు. కానీ ఆశించిన స్థాయిలో సంయుక్త కెరీర్ లేదనే చెప్పాలి.

## రాజ్యాంగంలోని మత స్వేచ్ఛ హక్కును కాపాడుకుందాం

సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని మత స్వేచ్ఛను కాపాడుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానంద పిలుపునిచ్చారు. శనివారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రన్ ఫర్ జీసెస్ కార్యక్రమం ఐటిఐ గ్రౌండ్ నుండి అయ్యప్ప టెంపుల్ నుండి పెద్ద మసీద్ మీదుగా జెండా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం పెట్రేగిపోతుందని,మతోన్మాదం పేరుతో దేశంలో అశాంతి నెలకొల్పుతున్నారని, మతోన్మాద పేరుతో మరణహోమం జరుగుతున్న నేపథ్యంలో మనం రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని మీద ఉందన్నారు. ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, విశ్వాహిందుపరిషత్, సంఘ్ పరివార్ శక్తులు చర్చిలపై దాడులు చేస్తూ క్రిస్టియన్ సోదరులపై దాడులు చేస్తూ, మైనార్టీల ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని, రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ దేశంలో విద్వేష పూరిత వాతావరణ సృష్టిస్తున్నారని, మనం స్వేచ్ఛగా బ్రతకాలంటే రాజ్యాంగం కాపాడుకోవాలని తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత దైవజనులు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భవన కార్మికులకు రూ.3వేలు పెన్షనివ్వాలి

సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గాదె లక్ష్మీనారాయణ



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** 50ఏళ్ళు దాటిన భవన నిర్మాణ కార్మికులకు రూ.3వేలు పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గాదె లక్ష్మి నారాయణ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వీరభవన్ జిల్లా సిపిఐ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘ(ఎఐటియుసి అనుబంధం) మహబూబాబాద్ జిల్లా 4వ మహాసభ జానీ. మల్లికంటి వెంకన్నఅధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులందరికీ 50సంవత్సరాలు నిండిన వెంటనే రూ.3వేలు పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ రంగాన్ని బిజెపి ప్రభుత్వం విస్మరించిందని, కేంద్రంలో బిజెపి అన్ని రాష్ట్రాల్లో సంక్షేమ బోర్డులను నిర్వీర్యం చేస్తోందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అన్ని రకాల బెనిఫిట్స్ అందించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే భవన నిర్మాణ కార్మికులకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సహజ మరణం, డెలివరీ స్కీంలను డబ్బులు పెంచి భవననిర్మాణ రంగంలో పనిచేసే వారందరికీ కార్మిక భద్రత ఉండాలన్నారు. మోడీ ప్రభుత్వం భవన నిర్మాణ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి కార్పోరేట్లకే దాసోహం అంటోందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో భవన నిర్మాణ కార్మికులందరికీ లేబర్ ఆఫీస్ ద్వారా అన్ని రకాల బెనిఫిట్స్ సమయానికి అందించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఎఐటియుసి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లాకార్యదర్శి బి.విజయసారథి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు బి.అజయ్ సారథిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, మంద శంకర్, వెలుగు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ శ్రేణులు సన్నద్ధం



సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**ప్రజాపక్షం/చిగురుమామిడి :** భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ వందేళ్ల మహోజ్వల చరిత్ర కలిగిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. చిగురుమామిడి మండలంలోని రేకొండ, ఒగులాపూర్, రామంచ, సుందరగిరి, ముల్కనూరు గ్రామాలలో సిపిఐ గ్రామ శాఖల మహాసభలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ నిరంతరం కార్మిక, కర్షక, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్వహించిన ప్రజల పక్షాన నిలిచే సిపిఐ పార్టీని బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. వందేళ్లలో జరిగిన పోరాటాలు, లాఠీలు, తూటాలు, రక్త తర్పణాలు జరిగి ఎన్నో విజయాలను సిపిఐ సాధించిందన్నారు. స్వాతంత్ర ఉద్యమం నుంచి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం నైజాం నవాబు రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. దేశంలో భూ సంస్కరణ చట్టం తీసుకురావడం కోసం, రాజభరణాల రద్దు కోసం, బ్యాంకుల జాతీయాకరణ కోసం ఎన్నో పోరాటాలు నడిపించిన గొప్ప చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మండలంలో ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేసిన పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మమేకం చేసుకుని ఎంపిటిసి, ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచ్ స్థానాలను అత్యధికంగా కైవసం చేసుకవాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జెడ్పిటిసి అందె స్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్నస్వామి, చాడ శ్రీధర్ రెడ్డి, బోయిని పటేల్, ముద్రకోల రాజయ్య, బూడిద సదాశివ, సిపిఐ మాజీ మండల కార్యదర్శి సత్యనారాయణ, రైతు సంఘం మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి, వివిధ గ్రామాల సిపిఐ శ్రేణులు తదితరులున్నారు.

## దేశ ఆర్థిక వ్యవస్థ, లౌకిక వ్యవస్థను ప్రమాదంలోకి నెట్టివేస్తున్న బిజెపి ప్రభుత్వం

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలి : బాగం



**ప్రజాపక్షం/ఖమ్మం :** మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని వివాదస్పద చట్టాలను తీసుకువస్తూ దేశ లౌకిక వ్యవస్థకు భంగం కలిగిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని 44వ డివిజన్ లెనిన్ నగర్ మహాసభలకు ఆ యన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విభిన్న మతా లు, జాతులు భిన్న సంస్కృతులు కలిగిన భారతదేశ లౌకిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వివాదస్పద చట్టాలను తీసుకువస్తుందని తెలిపారు. దీనిలో భాగంగానే 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాక్, వక్ఫ్ చట్టం లాంటి వివాదస్పద చట్టాలను తీసుకు వచ్చిందన్నారు. వీటివల్ల ప్రజల మధ్య విభజన తీసుకువచ్చి మైనార్టీలైన ముస్లిం ప్రజల్లో భయందోళన కలిగిస్తూ మతోన్మాద భావాలను రెచ్చగొట్టడం ద్వారా మతపరమైన రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం ప్రజల సమస్యలను విస్మరించి ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతూ అశాంతిని సృష్టిస్తుందని దీని వల్ల మనదేశ లౌకిక వ్యవస్థకు ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ఇటీవల తీసుకు వచ్చిన వక్ఫ్‌బోర్డ్ సవరణ చట్టం మైనార్టీ వర్గాలకు తీరని అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్పొరేట్ వర్గాలకు దేశంలోని వనరులను, సంపదను కట్టబెడుతుందని ప్రభుత్వ రంగం మొత్తాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతుందన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు, త్యాగాలు చేసి ప్రజలకు అనేక హక్కులను సాధించి పెట్టిందని దేశ సమైక్యత, సమగ్రతల కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు. దేశాన్ని ప్రమాదపు అంచుల్లోకి నెట్టివేస్తున్న మతోన్మాద కార్పొరేట్ అనుకూల బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహించాలని బాగం పిలుపునిచ్చారు. ఎస్‌కె చానా అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, బోడా వీరన్న, తాటి నిర్మల, నాయకులు దుంగ్రోత్ శేఖర్, మసీద్దీన్, భద్రం పాల్గొన్నారు.

## పేదల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతర పోరాటం


సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు):** పేదల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం చిలుకూరు మండల పరిధిలోని దూదియతండా గ్రామ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం 12 మందితో గ్రామశాఖ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా వస్త్రాం, సహాయ కార్యదర్శిగా మోహన్‌రావు, కమిటి సభ్యులుగా వీరభద్రరావు, ఎలమంద, నాగ, రమేష్, లక్ష్మణ్, నాగు, శ్రీను, స్వప్న, సుధా తరంగిణి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు గౌడ్



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** పాల రైతులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన ఐదు రూపాయల ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి మటూరి బాలరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో మదర్ డైరీ పాల కేంద్రం వద్ద రైతులతో కలిసి సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాటూరి బాలరాజు మాట్లాడుతూ 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ మదర్ డైరీకి సంబంధించి ఐదు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. తక్షణమే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. సబ్సిడీపై దాణను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. పాడి గేదెలకు, పాడి రైతులకు బీ మా సౌకర్యం కల్పించి ప్రభుత్వమే ఆ బీమా మొత్తాన్ని చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, రైతు సంఘం మాజీ డివిజన్ కార్యదర్శి రాసాల వెంకటేశం, విజయ డైరీ చైర్మన్ కోయగూరమల్లిఖార్జున్, నరాల చంద్రయ్య, గాండ్లనరసింహ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమపథకాలు అందించాలని ఎఐటియుసి జిల్లాప్రధాన కార్యదర్శి శివశంకర్ అన్నారు. శనివారం వంగూరు మండలం జాజాల గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21, 22తేదిలలో శంషాబాద్ పట్టణంలో జరిగే తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డుద్వారా సంక్షేమపథకాలు అందించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు.ప్రభుత్వ సబ్సిడిలద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా భవన నిర్మాణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, వెంకటస్వామి, తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శంకర్, ఎఐటియుసి హమాలి నాయకులు గొర్లసత్యం, వంగూరు మండలం జాజాల గ్రామభవన నిర్మాణ నాయకులు బాలరాజు, రమేష్, శ్రీను, అశోక్ పాల్గొన్నారు.





# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## బావిలో పడి బాలుడు మృతి



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** ప్రమాదవశాత్తు బావిలో పడి బాలుడు మృతిచెందిన సంఘటన కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామ శివారులో చోటు చేసుకుంది. కొత్తపల్లి పోలీస్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ వసుందర యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం రేకుర్తిలోని సాలెహ్‌నగర్ రోడ్డు నెంబర్ 3లో నివాసం ఉంటున్న మహ్మద్ రఫీక్ కుమారుడు మహ్మద్ ఆహిర్ అజ్మన్ (11) శనివారం ఉదయం తన స్నేహితులతో కలిసి చేపలు పట్టేందుకు వెళ్లాడు. గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో చేపలు పడుతుండగా అదుపుతప్పి నీటిలో పడిపోయాడు. స్నేహితులు కేకలు వే యడంతో ఇరుగు పొరుగు ఉన్న స్థానికులు బావి వద్దకు వెళ్లేసరికి బాలుడు నీటిలో మునిగి చనిపోయాడు. పోలీసులు, ఫైర్ సిబ్బంది పాతాళ గరిగతో వెతుకగా బాలుడు శవం లభించింది. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యుల రోదనలు చూపరులను కంటతడి పెట్టించింది.

## కరీంనగర్ నగర నూతన సిపిఐ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** సిపిఐ కరీంనగర్ నగర 11వ మహాసభలో నగర నూతన కమిటీని శుక్రవారం ఎన్నిక నిర్వహించినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి తెలిపారు. సిపిఐ నగర కార్యదర్శిగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా పైడిపల్లి రాజు, న్యాల పట్ల రాజు, కోశాధికారిగా బీర్ల పద్మలతో పాటు 11 మంది కార్యవర్గ సభ్యు లు 29 మంది కౌన్సిల్ సభ్యులను నూతనంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సం దర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ నగరంలో సిపిఐ పార్టీని వాడవాడనా బలోపేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ జెండా మున్సిపల్‌పై ఎగిరే విధంగా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేస్తామన్నారు ఎన్నికకు సహకరించిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ధాన్యం కేంద్రాలను వినియోగించండి

### సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ఐకెపి ఎపిఎం పద్మ కోరారు. శనివారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి,జిల్లెల్లపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావుతో కలిసి ఏపీఎం పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండ చైర్మన్ యాదగిరి రావు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని ఐకెపి ఎపిఎం పద్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం పద్మ, ఐకెపి సిబ్బందితోపాటు గ్రామ రైతులు; తదితరులుపాల్గొన్నారు.

## నిరసనకారుల అరెస్టు



**ప్రజా పక్షం/పెద్దపల్లి టౌన్ :** నేషనల్ హెరాల్డ్ కేసులో ఎఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను అక్రమంగా చార్జ్‌షీట్‌లో చేర్చినందుకు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ వ్యవహారంలో చూపిన విమర్శనీయ వైఖరికి నిరసనగా తెలంగాణ యువజన కాంగ్రెస్ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడి కార్యాలయం ఎదుట శనివారం నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకురి అవినాష్ మాట్లాడుతూ సోనియా గాంధీ,రాహుల్ గాంధీలపై అక్రమంగా కేసులు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు. ధర్నాచేస్తున్ననాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.

## నేడు యువ కార్మికుల సదస్సు

### సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి సంస్థ పరిరక్షణ కొరకు,నూతన బొగ్గ భావాలను బొగ్గు బావులను ప్రారంభించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని 20వ తేదీన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే యువ కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె.కనకరాజ్ అన్నారు. శనివారం స్థానిక భాస్కర్ రావు భవన్ లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోషిక మోహన్ జిల్లా పూర్వ కార్యదర్శి కామ్రేడ్ గౌతం గోవర్ధన్ లతో కలిసి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సింగరేణి లో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం, సంస్థ పరిరక్షణ కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర కేవలం ఎర్రజండా సంఘమైన ఎఐటియుసికి మాత్రమే ఉందని అలాగే కార్మిక హక్కుల సాధనకోసం అనేక మంది యూనియన్ నేతలు ప్రాణ త్యాగాలు చేశారని తెలిపారు. ఈ సదస్సులో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎంఎల్ ఏ కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె. రాజ్ కుమార్, ఏఐటియుసి రాష్ట్ర నేత కామ్రేడ్ యూసఫ్, ప్రొఫెసర్ మర్కా శంకర్ నారాయణ,లు వక్తలుగా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్ళ పెల్లి మల్లయ్య, కార్యవర్గ సభ్యులు శనిగరపు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మోటార్ల దొంగలు అరెస్ట్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రైతుల వ్యవసాయ మోటార్లు దొంగలిస్తున్న ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసినట్లు పెద్దపల్లి డిసిపి కరుణాకర్ తెలిపారు. పుత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిగిరి ప్రసాద్, అంగిడి సాయికుమార్‌లు జల్సాలకు అలవాటు పడి సుల్తానాబాద్ సర్కిల్‌లోని పోత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, సుల్తానాబాద్ మండలాల్లో వ్యవసాయ బావుల మోటార్లు, సర్వీస్ వైర్ దొంగతనాలు చేసి మోటార్లలోనే కాపర్ వైరును అమ్ముకుంటూ రైతులను భయభ్రాంతులకు గురిచేసినట్లు తెలిపారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో శనివారం శానగొండ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన సదరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుండి దాదాపు రూ.10,67,500/ల విలువ గల వ్యవసాయ మోటార్లు స్వాధీనం చేసుకుని, ఇరువురు నిందితులను రిమాండ్ చేసినట్టు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, సిబ్బంది ఏఎస్ఐ రత్నాకర్, హెడ్ కానిస్టేబుళ్లు కిషన్, ప్రవలిక, కానిస్టేబుళ్లు రాజేందర్, వెంకటేష్, రవి, రాజు, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సుబ్బారెడ్డి అభినందించి రివార్డులను అందజేశారు.

### సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం కోసం

# యువ వికాస సదస్సు

### 20న గోదావరిఖనిలో సదస్సుఏర్పాటు పాల్గొనున్న ఎఐటియుసి నాయకులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం యువ కార్మికులకు అవగాహన కల్పించేందుకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ ఆధ్వర్యంలో 20న గోదావరిఖనిలో యువ కార్మికుల సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీవన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు పేర్కొన్నారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ వంద సంవత్సరాల కు పైగా చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ నేడు ఆందోళనకరంగా ఉందని, బొగ్గు నిల్వలు ఇంకో ఐదు సంవత్సరాలలో పూర్తై, గనులు మూత పడే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. సింగరేణిలో యాజమాన్యం కోట్ల రూపాయలు ఖర్చు చేసి గుర్తించిన బొగ్గు బ్లాక్స్ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా, వేలంపాట పేరుతో ప్రైవేటు వారికి ఇస్తూ, తెలంగాణాలో ఉన్న సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కొత్త గనులు వస్తనే సింగరేణి సంస్థ మనుగడ కొనసాగుతుందని, లేకుంటే యువ కార్మికుల కు ఉద్యోగ భద్రత ఉండదని పేర్కొన్నారు. భవిష్యత్తులో సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం యువ కార్మికులకు అవగాహన కల్పించేందుకు ఏఐటియుసి ఆర్జీవన్ ఆధ్వర్యంలో సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సదస్సు లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరవుతారని, అదేవిధంగా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ శంకర్ నారాయణలు పాల్గొని ప్రసంగిస్తారని వారుపేర్కొన్నారు.

**యాజమాన్యం వైఖరికి నిరసనగా వీడియో కాన్ఫరెన్స్‌ను బహిష్కరించిన ఎఐటియుసి**

సింగరేణి సంస్థ ఒరిస్సాలోని నైని బ్లాక్‌ను గత కొద్ది రోజుల క్రితం ప్రారంభించడం సంతోషకరమని, నైని బ్లాక్‌ను ప్రారంభించిన సం దర్భంగా యాజమాన్యం శనివారం అన్ని ఏరి యాల్లో అధికారుల తో పాటు యూ నియన్ నా యకులు పాల్గొనే విధంగా వీడియో కాన్ఫరెన్స్ ఏ ర్పాటు చేసిందని, ఇందులో గెలిచిన ఏరియాల్లో గుర్తింపు సంఘం ఏఐటియుసితో పాటు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయుని ఆహ్వానించడం జరిగిందన్నారు. వీడి యో కాన్ఫరెన్స్‌లో గుర్తింపు సంఘం ఎఐటియుసితో పాటు మిగతా సంఘాలను కూడా ఆహ్వానించాల్సి ఉండగా యాజమాన్యం అధికార పార్టీ కి చెందిన యూనియన్‌కు వంత పాడడం సరైంది కాదని వారన్నారు. యాజమాన్య వైఖరిని నిరసిస్తూ ఏఐటియుసి వీడియో కాన్ఫరెన్స్ ను బహిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. డైరెక్టర్ పి అండ్ పి సూర్య నారాయణ, ఆర్జీవన్ జనరల్ మేనేజర్‌కు వివరించినట్లు తెలిపారు. సదస్సు సందర్భంగా గోదావరిఖని ఐదవ ఇంక్లైన్ చౌరస్తా నుంచి ఉదయం 9 గంటలకు బైక్ ర్యాలీ ఉంటుందని, ఈ ర్యాలీ మెయిన్ చౌరస్తా, మా ర్కండేయ కాలనీ, గౌతమి నగర్ నుంచి శ్రీమయి ఫంక్షన్‌హాల్ వరకు కొనసాగుతుందని, అనంతరం నాయకులు మాట్లాడుతారని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు కందుకూరి రాజారత్నం, ఉప్పులేటి తిరుపతి, అజిమొద్దిన్, ఏవిఎస్ ప్రకాశ్, పడాల కనకరాజు, చెప్యాల మహేందర్ రావు, ఎజ్జ రాజయ్య, నూకల మొండి, గంగారపు చెంద్రయ్య, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ‘భూ భారతి’

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి




**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. శనివారం నారాయణరావుపేట మండలం రైతువేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగా హన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ కలసి పాల్గొని మాట్లాడారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ చేతులమీదుగా పవర్ ప్రజెంటెషన్ ద్వారా వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ఏప్రిల్ 14న అమలులోకి వచ్చిందని, 17 నుండి 30 వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం ప్రకారం ఏసమస్యను ఏవరు ఎన్నిరోజుల్లో పరిష్కరించాలని, అది పరిష్కారం కాకుంటే ఏలా అప్పిలుకు వెళ్లాలని దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసినట్లు తెలిపారు.రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామపరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటదన్నారు.భూ భారతీలో ఏలాంటి సమస్యలున్న అధికారుల దృష్టికి తీసుకపోవాలని, వ్యక్తిగత సమస్యలుంటే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తే అధికారులు అందుబాటులో ఉండి పరిష్కరిస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, స్పెషల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, మండలాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.చిన్నకోడూరు మండలంలో రైతువేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పాల్గొన్నారు.

## ‘భూ భారతి’తో భూ సమస్యలు పరిష్కారం

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మారం మండలంలోని నంది మేడారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు భూ భారతి చట్టాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించి అమలు లోకి తీసుకొని వచ్చారన్నారు. భూ భారతి చట్టంలో అంశాలను రైతులకు చేర వేయాలనే ఉద్దేశంతో మండల కేంద్రాలలో అవగాహన సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని, సామాన్య ప్రజలకు మేలు జరిగే విధంగా భూ భారతి చట్టం తయారు చేయడం జరిగిందన్నారు. గతంలో ధరణి కారణంగా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా సాదా బైనామా కొనుగోలు చేసిన భూములకు సమస్యలు వచ్చాయని, ఎటువంటి సమస్యలు అన్నింటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ప్రకారం గ్రామంలో ప్రతి సంవత్సరం సవరించిన భూ రికార్డులను ఎప్పటికప్పుడు హక్కు దారుల వివరాలను ప్రదర్శిస్తారని, భూ హక్కులు ప్రజలకు అందే విధంగా ఈ చట్టం ప్రవేశం పెట్టామన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చనన్నారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని,ఆదరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసు కుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవె న్యూ డివిజన్ అధికారి బి.గంగ య్య, ధర్మారం తహసిల్దార్ వకీల్ , రైతులు, వివిధ వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతే రాజు..కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రైతులను కడుపులో పెట్టుకొని చూసుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.శనివారం స్థానికపెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిపెద్దపల్లి మండలంలోని నిమ్మనపల్లి, నిట్టూర్, తుర్కలమద్దికుంట, కాసులపల్లి, పాలితం, గోపయ్యపల్లి, కాపులపల్లి, కనగర్తి, మేరపల్లి, బొంపెల్లి, రాగినేడు, బ్రాహ్మణపల్లి, అప్పన్నపేట్, చందపల్లి, గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాల్లో సింగల్ విండో, ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించిన అనం తరం ఆయన మాట్లాడుతూ గింజ తరుగు లేకుండా కాంగ్రెస్ సర్కార్ వడ్లను కొనుగోలు చేస్తోందని గత వానాకాలంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో 147 మంది రైతులకు సన్నవడ్లకు రూ. 42, 36,800 బోనస్ చెల్లించమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్నవడ్లకు రూ. 1234 కోట్లు బోనస్ చెల్లిస్తే పెద్ద పల్లి నియోజకవర్గంలో రూ. 59.62కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. ప్రస్తుత యాసంగిలో కూడా సన్నవడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని పెద్దపల్లి పర్య టనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా బోనస్ ఇస్తామన్నారు. ప్రస్తుత యాసంగిలో కూడా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పిస్తా మని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కోతలకు తావులేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, పెద్దపల్లి, అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్లు మాదిరెడ్డి నర్సింహా రెడ్డి, చింతపండు సంపత్, విండో కార్యదర్శులు మధు, గడ్డి తిరుపతి, మార్కెట్, విండో డైరెక్టర్లు, అధికారులు, మాజీ జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, సందనవేన రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

### ఐఐటి, జెఇఇ మెయిన్ ఫలితాలలో

## ఆల్ఫోర్స్‌కు ర్యాంకుల పంట

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఐఐటి, జెఇఇ మెయిన్ 2025 ఫలితాలలో అల్ఫోర్స్ విధ్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఎన్.శరణ్య 49వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలువగా పి.శ్రీహర్ష 244వ ర్యాంకు, ఎన్.అనిరుద్ సాయి 272, డి.విశాల్ 329, జె.వామిక 350, టి.ప్రణతి 456, యి.అకింత్ సాయి 574, బి.ఆదిత్య 630, టి.షివాత్మిక 646, వి.హృషికేష్ 703, మహ్మద్ అబ్దుల్ హక్ 968, పవార్ తేజ్‌పాల్ 1056, యం.అక్షిత 1148, డి.విశాల్ 1270, బి.ధనుష్ 1298, ఎ.అనిరుద్ 1343, టి.శివాణి 1378, ఆర్.సుమిత్ కుమార్ 1637, డి.కార్తీక్ రెడ్డి 1826, మహ్మద్ అబ్దుల్ జీషన్ 1989, బి.విష్ణు 2000వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత ఇనుమడింప జేశారు. వెయ్యి లోపు 11 ర్యాంకులు, 2000 లోపు 21 ర్యాంకులు, 5 వేల లోపు 40 ర్యాంకులు సాధించగా 459 మంది విధ్యార్థులు ఐఐటి (అడ్వాన్స్) పరీక్షకు అర్హత సాధించడం విశేషం, రాబోయే ఐఐటి (అడ్వాన్స్) పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విధ్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందంచే కోచింగ్ ఇవ్వబడుతుందని తెలిపారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విధ్యార్థుల పట్టుదల, అహర్నిషల కృషితో అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగినట్లు అల్ఫోర్స్ విధ్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు.

# జగిత్యాల ప్రాంత అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్
### కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ
### చలిగల్‌లో ధ్యానం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్ :** జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆ ధ్వర్యంలో శనివారం జాబితాపూర్ గ్రామానికి చెం దిన 42 మంది కల్లుగీత కార్మికులకు 100 శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్లను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, గౌడన్నలలు గాయపడితే వారి కుటు ంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లను పం పిణీ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత, జగిత్యాల రూరల్ ఎమ్మార్వో శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్ఐలు రాజేందర్, స్వప్న, మేఘమాల, నాయకులు నారాయణ రెడ్డి, చెరుకు జాన్, బొమ్మ కంటి లక్ష్మి నారాయణ, తాండ్ర జలంధర్, జగదీశ్వర్, సంబధిత అధికారులు, గౌడ సంఘం నాయకులు, మం డల, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు అండగా ఉంటాం :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలంలోని చలిగల్ వ్యవసాయ మార్కెట్‌లో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. జగిత్యాల ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ ల అభివృద్ధిలో చల్గల్ వ్యవసాయ మార్కెట్ ఆదర్శమని, రైతులు అకా ల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ధాన్యం తూకంలో అధికారులు కటింగ్లులు లేకుండా చూడలన్నారు. జగిత్యాల ప్రాంత అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని, 26 తేదీ భూ భారతి సమీక్ష సమావేశంలో రైతులందరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహి పాల్ రెడ్డి , డిసిఒ మనోజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మ ణ్, జగిత్యాల రూరల్ ఎమ్మార్వో శ్రీనివాస్, మాజీ ఎఎంసి ఛైర్మెన్లులు దామోదర్ రావు, నక్కల రాధ, సెక్రటరీ రాజశేఖర్, డైరెక్టర్ గంగరాజం, నాయకులు సురేందర్ రావు, నారాయణ రెడ్డి, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# జెఇఇ మెయిన్ ఫలితాల్లో సత్తా చాటిన ‘ట్రినిటీ’ విద్యార్థులు




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** జేఈఈ మెయిన్ ఫలితాల్లో కరీంనగర్ ట్రినిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈఫలితాలలో ఎ.రఘుపతి జాతీయ స్థాయిలో 138వ ర్యాంకు, ఎ.హేమంత్ 162 ర్యాంకు, డి.సాయికిరణ్ కుమార్ 313, ఎస్.పరమేశ్వర్‌రెడ్డి344, ఎ.ఫనీందర్ 409 ర్యాంకు, ఆర్.సాయి కిషోర్ 587, వి.అదీప్ 751, డి.మహేష్ 974, ఆర్.మనోజ్ 1262, బి.సిద్దిక 1551 ర్యాంకులను సాధించారు. కేవలం కరీంనగర్ ఒకే బ్రాంచ్ నుంచి 1000 లోపు 8 ర్యాంకులతో పాటు పరీక్షకు హాజరైన విద్యార్థులలో 83 శాతం మంది ఉత్తమ ర్యాంకులతో పాటు జేఈఈ అడ్వాన్స్ పరీక్షలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ఫౌండర్ చైర్మన్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నిర్దిష్టమైన ప్రణాళిక, ఉన్నతమైన విద్యాబోధనతో కూడిన విధానంలో, నిష్ణాతులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఈ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. విద్యార్థులలో నిగూఢమై ఉన్న శక్తిని వెలికి తీయడానికి అన్ని మార్గాలు, పద్ధతులు పాటించడం జరగుతుందని తెలుపుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అందుకు సహకరించిన తల్లిదండ్రుల కు, శిక్షణను అందించిన అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. వీరే కాకుండా గతంలో ట్రినిటీ విద్యా సంస్థలో విద్యనభ్యసించిన కుమారి కన్నం హరిణి, ఇటీవల ప్రకటించిన టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1 ఎగ్జామ్స్‌లో 55వ ర్యాంకు, కేటగిరీలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించారని తెలియజేశారు. రాబోయే అడ్వాన్స్ పరీక్షల్లో మరిన్ని ఉత్తమ ర్యాంకులు సాధించి పేరొందిన ఐఐటి సంస్థలలో తమ విద్యార్థులు సీట్లు సాధిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ అందుకు తగిన విధంగా ఉత్తమ శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థుల అభినందన సభలో పాల్గొన్న ట్రినిటీ కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ర్యాంకుల సాధన కేవలం ట్రినిటీ కళాశాలలకే సాధ్యమని, ఉత్తమ విద్యాబోధనను అందించడంలో ట్రినిటీ యాజమాన్యం, అధ్యాపకులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు వివిధ బ్రాంచ్‌ల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## జలపాతంలో రోప్ వే నిర్మిస్తాం..

పటేల్ రమేష్ రెడ్డి



**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని కుంటాల జలపాతన్ని తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,మంత్రి సీతక్కతో శనివారం జలపాతం అందాలు పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి కావలసిన సౌకర్యాలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటిసారి కార్పొరేషన్ చైర్మన్ పర్యటన చేయడం చాలా సంతోషంగా ఉందని పర్యాటకులు కిందికి దిగి చూడడానికి అనుగా జలపాతానికి రోప్ వే నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బోథ్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్,ఆడే వసంత రావు,బద్దం పోతారెడ్డి,సద్దాం స్వామి,అశోక్ తదితరులు ఉన్నారు.

## సామాన్య ప్రజలకు సన్నబియ్యం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని గౌతంనగర్‌లో సన్నబియ్యం లబ్ధిదారుడైన దళిత వర్గానికి చెందిన లింబాద్రి ఆయన కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర మైనార్టీ కమీషన్ చైర్మన్ తారిక్ అన్సారీ శనివారం సన్నబియ్యంతో వండిన అన్నంతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుడిని, కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుండం పట్ల లబ్ధిదారులు తమ హర్షాతిరేఖాలు వెలిబుచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పేద, సామాన్య ప్రజలు కూడా సన్నబియ్యంతో కడుపు నిండా భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ప్రతినెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తుండటం ఎంతో గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమాధికారిని నిర్మల, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారిని కృష్ణవేణి, నిఖిల్, గంగామణి, షాకీర్, పార్థసారథి పాల్గొన్నారు.

## గంజాయి మత్తులో యువత..!

నిద్ర మత్తులో పోలీసులు..తనిఖీలు నామ మాత్రమే..!

**ప్రజాపక్షం/నేరడిగొండ:** జిల్లా వ్యాప్తంగా గంజాయి మత్తు రోజురోజుకు పెట్టరేగుతుంది. ఎంజాయ్ మత్తుతోపాటు గుడుంబాను అలవాటు పడి యువత ప్రాణాలు తీసుకుంటున్న సందార్భాలు లేకపోలేదు. గుట్టు నప్పుడు కాకుండా కిరాణా షాపులలో కూడా అమ్ముతున్నట్లు తెలుస్తోంది. తనిఖీలు చేయాల్సిన పోలీసులు మామూలు మత్తులో జోగుతూ,మూడు పువ్వులు ఆరు కాయలుగా మారుతుందని చెప్పాలి.మొన్న నేరడిగొండ మండలంలో గత నెల రోజుల నుండి ఎటు చూసినా గంజాయి దొరకడం చూస్తుంటే యువత గంజాయి కి ఎంత అలవాటు పడ్డారో ఇట్టే అర్థమవుతుందని ఇప్పటివరకు పోలీసులు చేదించిన గంజాయి కేసులను చూస్తే మండలంలో ఎంత అలవాటు పడ్డారో అర్థమవుతుంది.అరికట్టాల్సిన వారు నిద్రమత్తులో ఉండడం యువతను పేడతో పట్టిస్తుంది.జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు మండలంలోని గంజాయి నిర్మూలనకు స్మగ్లర్లపై నిరంతరం పోలీస్ ఫోకస్ పెట్టడం వల్ల గంజాయి అమ్మేవాళ్లు కొనేవాళ్లు వాడే వాళ్లపై కేసుల నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.కొరటికల్లో గంజాయి మొక్కలు స్వాధీన పరుచుకున్నారు,రోల్ మామడలో ఒకరు,స్థానిక దాబాల వద్ద ఇద్దరిని,కుంటాల ఎక్స్ రోడ్డుకు వెళ్లే దారిలో ఒకరిని,ఇలా రోజుకు ఒకరు ఇద్దరు చొప్పున దొరకడం చూస్తే అర్థమవుతుంది...ఇంత వరకు బాగానే ఉన్నా ఆయా గ్రామాలలోని పెద్దలు మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారులు యువతకు అవగాహన కల్పించడంలో వెనుకబడ్డారని తరచూ కేసులు నమోదు చేస్తూ యువత జీవితాలను మళ్లీ ఇతర నేరాల వైపు మళ్లే విధంగా చేస్తున్నారని అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాలలో యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా కావలసిన మార్గనిర్దేశం చేయాలని అంటున్నారు.

## ధాన్యం పక్కన నిద్రించిన వ్యక్తిపై నుంచి దూసుకెళ్లిన లారీ: వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** వరి కుప్పలపై పక్కన నిద్రించిన వ్యక్తిని చూడకుండా లారీ నడుపగా టైరు కింద పడి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఫిర్యాదుదారుడు పరమేష్ కుమార్ వివరాల ప్రకారం మృతుడు సూరజ్‌కుమార్ తండ్రి బచన్ సర్జార్ స్వస్థలం బీహార్ అను వ్యక్తి మరికొంత మందితో కలిసి నెల రోజుల క్రితం తాళ్లపల్లి సొసైటీకి వడ్లను సంచులలో నింపి లారీలలో లోడ్ చేయించే పని మీద తాళ్లపల్లి గ్రామానికి వచ్చి ఇక్కడే ఉంటున్నారని 18 న రాత్రి పని ముగించుకుని రూమ్‌కి వచ్చిన తర్వాత మృతుడు ఇంట్లో వాళ్లకు ఫోన్ మాట్లాడుకుంటూ బయటకు వెళ్లి అక్కడే ఉన్న వరికుప్పల దగ్గర నిద్రించగా టిఎస్16యుబి6789 లారీ డ్రైవర్ అయిన రౌతు రాజు అజాగ్రత్తగా మృతుడిని గమనించకుండా అతనిపై నుండి లారీ టైర్ ఎక్కించగా మృతుడు అక్కడికక్కడే మృతి చెందాడని పరమేష్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్‌హెచ్ఓ మహేష్ తెలిపారు.

## గ్రూప్–1 పరీక్ష రద్దు చేసి తిరిగి నిర్వహించాలి

ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్

**ప్రజాపక్షం/ మంచిర్యాల:** గ్రూప్ 1 పరీక్షను రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ డిమాండ్ చేశారు. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగుల జీవితాలు అంధకారంలోకి నెట్టబడ్డాయని అన్నారు. ఈ చర్యతో నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీతనం లేదని స్పష్టంగా తెలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసిన అభ్యర్థులు అధిక సంఖ్యలో మంచి మార్కులు సాధించడం వంటి విషయాలు అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేస్తోందని విమర్శించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అధికారంలోకి వచ్చాక అవే తప్పులను కొనసాగిస్తూ నిరుద్యోగులకు అన్యాయం చేస్తే రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఎవరికీ అధికారం శాశ్వతం కాదని, మరో ఐదు సంవత్సరాలు పూర్తయ్యాక ప్రజాక్షేత్రంలో నిరుద్యోగ యువత వారికి బుద్ధి చెబుతారని, గతంలోని పరిస్థితులను ముఖ్యమంత్రి మరచిపోవద్దని సూచించారు.

## నకిలీ విత్తనాల కోసం పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/కన్నెపల్లి/బెల్లంపల్లి:** బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం సూర్జాపూర్‌లో నకిలీ విత్తనాలు ఉన్నాయనే సమాచారం రావడంతో కన్నెపల్లి ఎస్ఐ గంగారాం శనివారం గ్రామంలోని కొంతమంది అనుమానితుల ఇళ్లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు వాడటం వల్ల భూమి సారం కోల్పోయి రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందని, అంతేకాకుండా ఇవి పర్యావరణంపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. గ్లైపోసిట్ కలిగిన నకిలీ విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా ఉందని ఆయన హెచ్చరించారు. రైతులు ఎవరూ కూడా ఇలాంటి నకిలీ విత్తనాలను అమ్మడం లేదా కొనడం చేయకూడదని ఆయన సూచించారు. గ్రామాల్లో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# నీటి సంరక్షణ కోసమే వాటర్ షెడ్ పథకాలు

రూ.10.58కోట్లతో కోహిర్ మండలంలో పిచర్యాగడ్ వటర్ షెడ్ పథకం

స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 1.58 కోట్ల చెక్కుల పంపిణీ

వైద్య ఆరోగ్య, శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ




**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి:** నీరు లేనిదే మానవ మనుగడ లేదని ,మానవ మనగడకు అవసరమైన నీటి సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయక్త ఆధతతత్వర్యంలో వాటర్ షెడ్ పథకాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమ ,సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దమోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం కోహిర్ మండలం పిచెర్యాగడ్ గ్రామంలో ప్రధాన మంత్రి కృషి ఫించాయి యోజన 2.0 పథకం కింద కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకాలను జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాటర్ షెడ్ కార్యక్రమంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల జోవనోపాదుల పెంపుదల కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 1కోటి 56 లక్షల రూపాయల ఋణాలను అందజేశారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. పంచ భూతలలో భాగమైన మీరు భూమి సంరక్షించడం కోసం వాటర్ షెడ్ పథకం ముఖ్యోద్దేశ్యమన్నారు. పర్షపు నీటిని ఎక్కడికి అక్కడ భూమిలోకి ఇంకెలా కందకాలు చిన్న ,చిన్న చెక్ డ్యాములు నిర్మించడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాల పెంపు కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం వ్యవసాయం ,వ్యవసాయ ,వ్యవసాయేతర రంగాల అభివృద్ధి కోసం వాటర్ షెడ్ నిధులను కేటయించి మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. కోటి 56 లక్షల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలకు విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మహిళలు చదువుకుంటే ఆ ఇంటి రూపురేఖలే మారుతాయన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డ చదువు ఇంటికి వెలుగు అన్న నినాదంతో ముందు కెళుతుందన్నారు. జిల్లాలో మహిళా విద్య అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నదన్నారు. ఈ వాటర్‌షెడ్ ఉపయోగించుకొని రానున్న ఐదు సంవత్సరాల్లో పీచేర్యాగడితో పాటు పరిసర గ్రామాల రూపురేఖలు మారుతాయన్నారు. వాటర్‌షెడ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ప్రాంత ప్రజలు ఆర్థికంగ అభివృద్ధి చెందాలని మంత్రి సందర్భంగా ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిదులు విడుదల చేయాలని పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం రంగులు వేయడం సీసీ కెమెరా ఏర్పాటు చేయడం ఇలాంటి పనులు చేపట్టాలని విద్యార్థులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్‌డిఓ రాంరెడ్డి, కోహిర్ తహసీల్దార్ బాల శంకర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్,జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల పరిశీలన



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** రాజీవ్ యువ వికాసం పథకం కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఆర్‌డిఒ లోకేశ్వర్ రావుతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటి వర్గాల నుండి రాజీవ్ యువ వికాసం కింద అర్హులైన వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న దరఖాస్తుల స్వీకరణ పారదర్శకంగా జరుగుతోందన్నారు. ఈ పథకం కింద 50 వేల నుండి 4 లక్షల వరకు వివిధ యూనిట్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 24 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని స్పష్టం చేశారు. అర్హులైన యువతీ యువకులు స్వయం ఉపాధి కోసం ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజేశ్వర్ జ్యోషి తదితరులు పాల్గొన్నారు.

## 21న రెవెన్యూ మంత్రి జిల్లా పర్యటన

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై ఈనెల 21న జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ప్రజలశ్రేయస్సు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం

పేదోళ్ళ వైద్యం కోసం సిఎంఆర్ఎఫ్ పథకం

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న సిఎంఆర్ఎఫ్ పథకంతో పేదోళ్ళు ధైర్యంగా వైద్యం చేయించుకునే అవకాశం ఉందని మెదక్ ఎమ్మెల్యే డా॥ మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ పట్టణంకు చెందిన ఇరవై మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాశ్రేయస్సు కోసం నిరంతరం ప్రజలతో ఉంటానని ఆయన అన్నారు. అదే విధంగా ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకం పేదోళ్ళు కడుపునిండ అన్నం తినాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ధృడనిర్ణయం తీసుకుందని ఆయన గుర్తుచేశారు.అనంతరం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సి కార్పొరేషన్ క్రింద కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళా లబ్దిదారులకు సర్టిఫికెట్ లతో పాటు కుట్టుమిషన్ లను అందజేశారు. అనంతరం మెదక్ పట్టణంలో రాందాస్ చౌరస్తా తో పాటు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ లో ద్వాక్ర గ్రూప్ క్రింద ఇటీవల మ్యాకల సరోజన మృతి చెందగా ఆమె భర్త మ్యాకల రవీందర్ కు 82 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, అరునార్తి వెంకటరమణ, మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు రాజలింగం, ఆవారి శేఖర్, లక్ష్మీనారాయణ, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, రాగి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటకు పూర్వవైభవం తెస్తా



మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**ప్రజాపక్షం/రామాయంపేట:** గతంలో తాలూకా కేంద్రంగా ఉన్న రామాయంపేటకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తానని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. మెదక్‌ఎల్కతుర్తి జాతీయ రహదారి 765డిజి బైపాస్ నిర్మాణంతో భూములు కోల్పోతున్న రైతులు, వ్యాపారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా రైతులు, వ్యాపారులు జాతీయ రహదారి పనులు బైపాస్‌గుండా కాకుండా పట్టణంలో నుండి వేయాలని కోరారు. ఇప్పటికే జాతీయ రహదారిని రామాయంపేట బైపాస్ లోనే వేయడానికి అధికారులు పూర్తి స్థాయిలో ప్రతిపాదనలు సిద్ధం చేశారని గుర్తుచేశారు. కాగా రైతుల పక్షాన ఇప్పటికే అధికారులతో మాట్లడగా కొన్ని షరతులకు ఒప్పుకోవడం జరిగిందని వివరించారు. బైపాస్ నిర్మాణం ఎత్తు పెంచకుండా రోడ్డుకు సమానంగా చేపడుతామని, సాయిరాం థియేటర్ వద్ద సర్కిల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో పాటు దామరచెర్వు బైపాస్ నుండి ఆద్యా గ్రాండ్ హోటల్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణంతో పాటు డివైడర్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. నిర్మాణం పనులు నిలుపుదల చేయాలని కోరినా ఇప్పటికే త్రీడి సర్వే, భూములు ప్రభుత్వం ఆదీనంలోకి వెళ్లాయని అధికారులు చెప్పడం జరిగిందన్నారు. వచ్చే నెలలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కారి హైదరాబాద్ వస్తున్నారని రైతులు తనతో వస్తే రైతులకు న్యాయం జరిగేవిదంగా వారి పక్షాన మంత్రికి విన్నవిస్తానన్నారు. అప్పటి వరకు రెవెన్యూ అధికారులు చేసే సర్వే పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో రైతులు మా భూములను ఇవ్వమని పట్టణం మీదుగానే రహదారి పనులు చేపట్టాలని ఎంపీకి కరాఖండిగా తేల్చిచెప్పారు. అభివృద్దిలో వెనుకబడ్డ రామాయంపేట పట్టణం రాబోయే అసెంబ్లీ నియోజకవర్గ పునర్విభజనలో బాగంగా తిరిగి సాదించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో నగేష్, తహశీల్దార్ రజినికుమారి, నేషనల్ హైవే డిఈతో పాటు రైతులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు మహోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 23 వరకు మూడు రోజుల పాటు జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న రైతు మహోత్సవం ఏర్పాట్లను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా చేపడుతున్న ఈ రైతు మహోత్సవాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవంలో వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు హాజరై వారు పండించిన ఉత్పత్తులను పదర్శిస్తారని సహజసిద్ధమైన పద్ధతులలో పంటల సాగు, ఆధునిక యాంత్రీకరణ వినియోగం, ఆధునాతన వంగడాలు, పసుపు ఆధారిత ఉత్పత్తులు, పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు తదితర అంశాలకు సంబంధించి సుమారు 150 వరకు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సాగు రంగానికి ఉపకరించే నూతన ఆవిష్కరణలతో కూడిన ఆధునాతన పరికరాలు, మేలురకం విత్తనాలను ప్రదర్శిస్తారన్నారు. వ్యవసాయం, అనుబంధ విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, స్టార్టప్ కంపెనీలు, ఎఫ్‌పిఓలు, ఇతర ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన స్టాల్స్ ఉంటాయని వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులకు సాగు రంగంలో అవలంభించాల్సిన ఆధునిక విధానాలు, అధిక దిగుబడుల సాధనకు పాటించాల్సిన పద్ధతులు, పెట్టుబడులను ఎలా తగ్గించుకోవటం, అధిక లాభాలను అందించే పంటలను ఎలా ఎంపిక చేసుకోవాలి తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. స్టాల్స్ వేదిక, షామియానాలు, సిట్టింగ్ ఏర్పాట్లు, తాగునీటి వసతి, పార్కింగ్ తదితర ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రైతు మహోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ కమీషనరేట్ నుండి హాజరై ఏడిఏలు హుస్సేన్‌బాబు, వినోద్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ ఉన్నారు.

## కూలీలకు కనీస వసతులు కల్పించాలి



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్:** పని ప్రదేశాల్లో ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కల్పించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని కొత్త సార్సాల, పాత సార్సాల గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల వద్దకు వెళ్లి పనులను పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాలకు చెందిన కూలీలు ఫారెస్టులో రెండు మూడు కిలో మీటర్ల దూరం వెళ్లి కూలీ పని చేస్తున్న సరైన మంచినీటి వసతి కూడా కల్పించడం లేదని పని ప్రదేశంలో ప్రభుత్వమే మంచినీటి వసతి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కార్మికులు ఉన్నారు.


## నకిలీ విత్తనాల విక్రయాలపై 'టాస్కఫోర్స్' ఉక్కుపాదం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్:** అక్రమంగా నిల్వ ఉంచిన నకిలీ విత్తనాలను టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సిఐ రాణాప్రతాప్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం అందవెల్లి, బోడపెల్లి గ్రామాలు అడ్డాలుగా చేసుకుని నకిలీ బీటి 3 పత్తి విత్తనాలు కాగజ్‌నగర్ మీదుగా సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాయనే పక్కా సమాచారం మేరకు గ్రామంలో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో అందవెల్లి గ్రామానికి చెందిన ఎన్. మహేందర్ ఇంట్లో వంద కిలోల నకిలీ విత్తనాలు పట్టుకున్నామని తెలిపారు. ఈ మేరకు అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా మహేందర్ మంచిర్యాల జిల్లాలోని పెద్దపేట్ గ్రామానికి చెందిన ఎస్‌కె సల్మాన్ వద్ద నుంచి నకిలీ పత్తి విత్తనాలు తీసుకొని అందవెల్లి, బోడపల్లి, ఇట్యాల, రెబ్బెన మండలంలోని పలు గ్రామాల్లో విక్రయించేందుకు తీసుకొచ్చినట్లు తెలిపారు. మహేందర్ వద్ద రూ. 3.50 లక్షల విలువ చేసే వంద కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాలతో అమాయక రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుల్‌లు మధు, రమేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతి ద్వారా రైతులకు ఎలాంటి సమస్యలు ఉండవు

కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ లోని రైతు వేదికలో భూభారతి చట్టం 2025 లో ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సిసిఎల్ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభు త్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మె యింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరు స్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మైపాల్. తాసిల్దార్ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం, శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ



## ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగింపు

**హైదరాబాద్:** ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగించాలని అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య హెచ్‌సీఏను ఆదేశించారు. లార్డ్స్ క్రికెట్ క్లబ్ వేసిన పిటిషన్‌పై ఆయన శనివారం విచారణ చేపట్టారు. 'హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అజారుద్దీన్ తన పేరు పెట్టుకోవాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం చెల్లదు. ఇందులో విరుద్ధమైన ప్రయోజనాలున్నాయి' అని జస్టిస్ ఈశ్వరయ్య తీర్పునిచ్చారు. వెంటనే నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సీఏను ఆదేశించారు. టికెట్లపై ఇకనుంచి ఆపేరు ప్రస్తావన ఉండొద్దని తేల్చి చెప్పారు.

## బాదేసిన బట్లర్..

### గుజరాత్ ఐదో విజయం



ఐపిఎల్ 18వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జైత్ర యాత్ర కొనసాగుతోంది. సొంతగడ్డపై రెచ్చిపోయిన శుభ్‌మన్ గిల్ సేన టేన టాపర్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు షాకిచ్చింది. భారీ ఛేదనలో వికెట్ కీపర్ జోస్ బట్లర్(97) విధ్వంసక హాఫ్ సెంచరీ సాధించడంతో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనర్లు విఫలమైనా.. బట్లర్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్ (43)తో కలిసి ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 119 రన్స్ జోడించడంతో ఐపీఎల్ చరిత్రలో రికార్డు లక్ష్యాన్ని ఛేదించింది గుజరాత్. ఫలితంగా టాపర్‌కు రెండో ఓటమి ఎదురైంది. సొంతగడ్డపై గుజరాత్ టైటన్స్ పంజా విసిరింది. టాపర్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెక్ పెట్టింది. 204 పరుగుల లక్ష్య ఛేదనలో జోస్ బట్లర్(97 నాటౌట్) మెరుపు హాఫ్ సెంచరీతో కదం తొక్కగా 7 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఛేదనలో గుజరాత్‌కు ఆదిలోనే పెద్ద షాక్ తగిలింది. ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్(7)ను కరుణ్ నాయర్ రనౌట్ చేశాడు. దాంతో, 14 పరుగులకే తొలి వికెట్ పడింది. ఆ తర్వాత సాయి సుదర్శన్(36) అండగా జోస్ బట్లర్(97 నాటౌట్) ఢిల్లీ బౌలర్లను ఉతికేశాడు. వీళ్లిద్దరూ రెండో వికెట్‌కు 60 రన్స్ జోడించి గుజరాత్‌ను పటిష్ట స్థితిలో నిలిపారు. అయితే.. ప్రమాదకరంగా మారుతున్న ఈ ద్వయాన్ని కుల్దీప్ యాదవ్ విడదీశాడు. డేంజరస్ సుదర్శన్‌ను ఔట్ చేసి ఢిల్లీకి రెండో వికెట్ అందించాడు. మిచెల్ స్టార్క్ వేసిన 15వ ఓవర్లో రెచ్చిపోయిన బట్లర్ వరుసగా 4, 4, 4, 4, 4 బాది 20 రన్స్ పిండుకున్నాడు. దాంతో, గుజరాత్ గెలుపు వాకిట నిలిచింది. విజయానికి 11 పరుగుల దూరంలో రూథర్‌ఫోర్డ్ ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన రాహుల్ తెవాటియా(6) ఆఖరి ఓవర్లో సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత బంతికి వైడ్ రూపంలో 5 రన్స్ వచ్చాయి. దాంతో, గుజరాత్ ఖాతాలో ఐదో విజయం చేరింది.

**అక్షర్, అశుతోష్ దంచేయగా**

అహ్మదాబాద్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోర్ చేసింది. గుజరాత్ టైటాన్స్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఢిల్లీ బ్యాటర్లు సమిష్టిగా కదం తొక్కారు. అక్షర్ పటేల్ (33) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా ఓపెనర్ కరుణ్ నాయర్(31) మరోసారి విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ప్రసిద్ కృష్ణ(441) హడలెత్తించినా.. ఆఖర్లో ఫినిషర్ అశుతోష్ శర్మ(37) సిక్సర్ల మోతతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. దాంతో, ఢిల్లీ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది.

## మర్క్‌రమ్, బదోని అర్ధ శతకాల మోత..




జైపూర్‌లో లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్లు చెలరేగారు. ఇన్నింగ్స్ ఆరంభంలో తడబడినా ఆ తర్వాత రాజస్థాన్ రాయల్స్ బౌలర్లను ఉతికారేశారు. ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్(66), ఇంప్యాక్ట్ ప్లేయర్ ఆయుశ్ బదొని(50)లు ఆదుకున్నారు. క్రీజులో పాతుకుపోయిన ఈ ఇద్దరూ అర్ధ శతకాలతో చెలరేగి భారీ స్కోర్‌కు పునాది వేశారు. ఆఖర్లో అబ్దుల్ సమద్(30 నాటౌట్) సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. సందీప్ శర్మ వేసిన 20వ ఓవర్లో ఏకంగా బంతిని నాలుసార్లు స్టాండ్‌లోకి పంపాడు. దాంతో, లక్నో నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది.

డబుల్ హెడర్ రెండో మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఆదిలో తడబడినా ఆ తర్వాత నిలబడింది. రాజస్థాన్ రాయల్స్ పేసర్ల విజృంభణతో 46కే రెండు వికెట్లు కోల్పోయిన ఎల్‌ఎస్‌జీని ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్(66) ఆదుకున్నాడు. జోఫ్రా ఆర్చర్ తన రెండో ఓవర్లోనే ఓపెనర్ మిచెల్ మార్ష్(4)ను పెవిలియన్ పంపి బ్రేకిచ్చాడు. డేంజరస్ నికోలస్ పూరన్(11)కు 7 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద లభించిన లైఫ్‌ను సద్వినియోగం చేసుకోలేకపోయాడు. సందీప్ శర్మ రౌండ్ ది వికెట్ వేసిన బంతికి ఎల్బీగా వెనుదిరిగాడు. ఇక హసరంగ బౌలింగ్‌లో కెప్టెన్ రిషభ్ పంత్(3) రివర్స్ స్వీప్ ఆడబోయి వికెట్ కీపర్ జురెల్‌కు దొరికాడు. అంతే.. 53 వద్ద మూడో వికెట్ పడింది. రాజస్థాన్ బౌలర్లు చెలరేగుతున్న ఆ పరిస్థితిలో మర్క్‌రమ్ సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. ఏమాత్రం ఒత్తిడిలోకి లోనవ్వకుండా ఇంప్యాక్ట్ ప్లేయర్ ఆయుశ్ బదొని(50)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. రాజస్థాన్ బౌలర్లకు పరీక్ష పెట్టిన మర్క్‌రమ్, బదొని వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు సాధించారు. ఈ క్రమంలోనే మర్క్‌రమ్ అర్ధ శతకం నమోదు చేశాడు. నాలుగో వికెట్‌కు 76 రన్స్ జోడించి భారీ స్కోర్‌కు బాటలు వేశారు. అయితే.. హసరంగ వేసిన 15వ ఓవర్లో మర్క్‌రమ్ పెద్ద షాట్ ఆడి పరాగ్ చేతికి చిక్కాడు.దేశ్‌పాండ ఓవర్లో బౌండరీతో అర్ధ శతకం పూర్తి చేసుకున్న బదొని.. ఆ తర్వాత బంతికే వెనుదిరిగాడు. యార్కర్లు సంధించిన ఆర్చర్ 19వ ఓవర్లో 7 రన్స్ ఇచ్చాడంతే. సందీప్ వేసిన 20వ ఓవర్లో అబ్దుల్ సమద్(30 నాటౌట్) ఏకంగా నాలుగు సిక్సర్లు కొట్టి 27 రన్స్ రాబట్టాడు. దాంతో, 160 లోపే పరిమితం అవుతుందనుకున్న లక్నో.. రాజస్థాన్‌కు 181 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది.

# లీల


## 2027కి 'రామాయణ 2'




బాలీవుడ్ సినిమా నుంచి రాబోతున్న పలు ఎపిక్ చిత్రాల్లో టాలెంటెడ్ హీరో రణబీర్ కపూర్ అలాగే సాయి పల్లవి కాంబినేషన్ లో దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'రామాయణ' కూడా ఒకటి. మరి ఈ సినిమాలో రణబీర్ రామునిగా సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. అయితే ఆల్రెడీ రెండు భాగాలుగా ఈ సినిమాని అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. వాటిలో ఆల్రెడీ పార్ట్ 1 షూటింగ్ కూడా కంప్లీట్ చేసినట్టు తెలుస్తుంది. ఇక లేటెస్ట్‌గా పార్ట్ 2పై ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇపుడు తెలుస్తుంది. దీని ప్రకారం మేకర్స్ పార్ట్ 2 షూటింగ్ ఆల్రెడీ స్టార్ట్ చేసేసారట. ప్రస్తుతం సాయి పల్లవిపై లంకలో కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్టుగా తెలుస్తుంది. ఈ తర్వాత రణబీర్ పై సన్నివేశాలని తెరకెక్కించనున్నారట. సో ఇలా పార్ట్ 2 షూటింగ్ కూడా ప్రస్తుతం శరవేగంగా కంప్లీట్ అవుతుంది అని చెప్పాలి. ఇక వీటిలో పార్ట్ 1 ఈ ఏడాదిలో దీపావళి కానుకగా రిలీజ్ కానుండగా పార్ట్ 2ని 2027కి లాక్ చేసిన సంగతి తెలిసిందే.

## పెళ్లిపై నమ్మకం లేదు

త్రిష వ్యాఖ్యలు



నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి త్రిష. అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడు ముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటి?' అని ప్రశ్నించగా.. "నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదు" అని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ షాకయ్యారు.

## ఆ నొప్పి మగవాళ్లకు వస్తే... అణు యుద్ధాలే

జాన్వీ కపూర్



నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే బాధ వర్ణణాతీతం. శారీరకంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇక అప్పుడు వచ్చే మూడ్ స్వింగ్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే, నెలసరిలో వచ్చే నొప్పిని చులకనగా చూస్తే అది మరింత బాధగా ఉంటుంది. ఇదే విషయాన్ని ప్రస్తావించారు నటి జాన్వీ కపూర్. తనకు కూడా పీరియడ్ మూడ్ స్వింగ్స్ ఉన్నాయన్నారు. 'నాకు పీరియడ్స్ సమయంలో విపరీతమైన మూడ్ స్వింగ్స్ వస్తాయి. నా మాట తీరుని బట్టి నేను పీరియడ్స్‌లో ఉన్నానని ఎదుటి వారికి అర్థం అయిపోతుంది. అందుకే నేను చిరాకుగా మాట్లాడగానే 'నీకు ఇది ఆ సమయమా' అని అడుగుతారు. అయితే ఈ ప్రశ్న అడిగే విధానమే ఒక్కోసారి బాధను కలిగిస్తుంది. కొందరు ఈ నెలసరి నొప్పి అనేది చాలా చిన్న విషయంగా పరిగణిస్తూ వ్యంగంగా మాట్లాడతారు. దీన్ని అర్థం చేసుకున్నవాళ్లు మాత్రం మనకు ప్రశాంతత కలిగేలా ప్రవర్తిస్తారు. విశ్రాంతి తీసుకోమని సలహాలిస్తారు' 'పీరియడ్ పెయిన్ అనుభవించే వారికి మాత్రమే తెలుస్తుంది. ఆ సమయంలో మేం పడే బాధను, ఈ మానసిక స్థితిని అబ్బాయిలు ఒక్క నిమిషం కూడా భరించలేరని కచ్చితంగా చెప్పగలను. ఒకవేళ మగవాళ్లకు పీరియడ్స్ వస్తే ఆ నొప్పికి అణు యుద్ధాలే జరిగేవేమో..!' అని జాన్వీ చెప్పారు. ఈ విషయం గురించి ఆమె ధైర్యంగా మాట్లాడారంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

## నటుడు అజిత్‌కు మళ్లీ కారు ప్రమాదం..




తమిళ నటుడు అజిత్ మరోసారి కారు ప్రమాదానికి గురయ్యారు. బెల్జియంలోని సర్క్యూట్ డి స్పాఫ్రాంకోర్చాంప్స్ రేస్‌లో ఆయన పాల్గొన్నారు. అయితే, రేస్ సమయంలో నియంత్రణ కోల్పోవడంతో ఆయన నడిపిన కారు ట్రాక్ నుంచి పక్కకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అజిత్ సురక్షితంగా బయటపడ్డారు. కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ఇంతకు ముందు కూడా అజిత్ రెండు సార్లు కారు ప్రమాదానికి గురయ్యాడు. అయితే అప్పుడు కూడా అజిత్‌కు ఎలాంటి గాయలు కాకపోవటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల గుడ్ బ్యాడ్ అగ్లీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు అజిత్. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదలై రూ.200 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. సిమ్రాన్, త్రిష కృష్ణన్ ఇందులో కథానాయికలుగా నటించారు.

## నోటీసులపై పోలీసుకే స్మితా ట్విస్ట్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం రోజురోజుకూ మరింత ముదురుతోంది. ఇదివరకే రాష్ట్రం నుంచి కేంద్రానికి, సుప్రీం కోర్టుకు విషయం వెళ్లగా ఆ భూములలో ఎలాంటి చర్యలు చేపట్టరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అయితే ఈ భూములకు సంబంధించి ఫొటోలు, వీడియోలు షేర్ చేసిన ఐఏఎస్ స్మితా సబర్వాల్ సహా పలువురికి పోలీసులు నోటీసులు జారీ చేశారు.తనకు వచ్చిన నోటీసులపై స్మితా సబర్వాల్ స్పందించారు. పోలీసుల విచారణకు తాను పూర్తిగా సహకరిస్తానని స్పష్టం చేసిన ఆమె.. బిఎన్ఎస్ఎస్ చట్టం ప్రకారం స్టేట్మెంట్ ఇచ్చానంటూనే ఓ కీలక సందేహాన్ని లేవనెత్తారు. ఇది మరో వివాదానికి దారితీసేలా కనిపిస్తోంది. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓ విషయంపై క్లారిటీ అడిగారు. తాను షేర్ చేసిన పోస్టుకుగానూ నోటీసులు ఇచ్చారు ఓకే. అయితే తాను షేర్ చేసిన పోస్టును సోషల్ మీడియాలో 2 వేల మంది వరకు రీషేర్ చేశారు. వారందరిపై సైతం ఇదే విధంగా చర్యలు తీసుకునే అవకాశం ఉందా స్మితా సబర్వాల్ సూటిగా అడిగారు.ఒకవేళ వారిపై అలాంటి చర్యలు లేవంటే.. తనను ఉద్దేశపూర్వకంగానే టార్గెట్ చేశారని తేలిపోతుంది. చట్టం ముందు అందరూ సమానులే, చట్టానికి ఎవరూ అతీతులు కాదనేది ఇక్కడ వర్తించడం లేదని స్పష్టమవుతోందని ఐఏఎస్ స్మితా సబర్వాల్ తన ఎక్స్ ఖాతాలో చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది.

## సోషల్ మీడియాపై నిఘా పెంచిన పోలీసులు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణలో సామాజిక మాధ్యమాలపై సైబర్ క్రైమ్ పోలీసులు నిఘా పెట్టారు. ఇటీవల జరిగిన కొన్ని అంశాల ఆధారంగా సామాజిక మాధ్యమాలపై తీవ్ర స్థాయిలోనే పోలీసులు దృష్టి సారించినట్లు తెలిసింది. కొంత మంది నకిలీ ఖాతాలను క్రియేట్ చేసి లవ్ పేరుతో యువతి, యువకులను ట్రాప్ చేయడం, ఫోటోలు మార్ఫింగ్, అసభ్యకరమైన కంటెంట్, ఫేక్ వీడియోలు, బ్లాక్ మెయిల్ చేయడం వంటి ఘటనలు విపరీతంగా పెరిగాయి. నేటి యువత సైతం సోషల్ మీడియాను తప్పుదారిలో ఉపయోగిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు కేంద్ర రాష్ట్రలకు వ్యతిరేకంగా కొంత మంది తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని తమకు తెలియకుండానే కొంత మంది యూజర్లు నిజమైన వీడియోలు, ఫోటోలు అని.. ఫేక్వి పోస్ట్ చేస్తున్నారు. ఇటీవల కంచె గచ్చిబౌలి భూముల అంశంపై సోషల్ మీడియాలో ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఏఐ పోస్టులతో తప్పుడు ఆరోపణలు చేయడం తెలంగాణ సైబర్ పోలీసుల దృష్టికి వచ్చింది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాపై తెలంగాణ పోలీసులు నజర్ పెంచారు. ఈ మేరకు ఎక్స్ అధికారిక ఖాతా ద్వారా తెలంగాణ పోలీసులు ఆసక్తికర ట్వీట్ చేశారు. 'సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్స్, రీ పోస్టింగ్స్ చేసేముందు జాగ్రత్త. వ్యక్తిత్వ హననం, ఇతరుల్ని కించపరిచేలా పోస్టులు చేస్తే చర్యలు తప్పవు. శ్రుతిమించిన చేష్టలపై నిఘా ఉంటుందని గ్రహించండి. సోషల్ మీడియాలో ఏదైనా పోస్ట్ చేసేటప్పుడు పరిణామాలను ఆలోచించండి' అంటూ తెలంగాణ పోలీస్ పేర్కొంది. కాగా, హెచ్‌సీయూ వివాదంలో ఏఐ గిబ్లీ ఇమేజ్ ను రీ ట్వీట్ చేసిన నేపథ్యంలో సీనియర్ ఐఏఎస్, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సభర్వాల్ కు గచ్చిబౌలి పోలీసులు గత నెలలో నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## రైతుల భూ సమస్యలు తీర్చేచట్టమే భూభారతి చట్టం

ప్రజల అభిప్రాయాల మేరకే రూపొందించిన చట్టం

రెవెన్యూ గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ ప్రతినిధి :** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి హెలిక్యాప్టర్ ద్వారా చేరుకోగా హెలిప్యాడ్ దగ్గర ఎంపి మల్లురవి, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం నాగర్‌కర్నూల్ మండల పరిధిలో గల గగ్గలపల్లి గ్రామంలోని ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం 2025పై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఏదైనా చట్టంచేస్తే వందేళ్లకు సరిపడే విధంగా చట్టం చేయాలని సూచించారు. భూభారతిచట్టం వందేళ్లకు సరిపడా విధంగా ఉందన్నారు. అధికారంలోకి వస్తే ధరణిని బంగాళా ఖాతంలో కలిపేస్తాం అన్నమాటను నిలబెట్టుకున్నామని, ధరణిపోర్టల్ ద్వారా ఎదుర్కొన్న భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా తీర్చనున్నట్లు తెలియజేశారు. నాలుగుగోడల మధ్య చుట్టాల కోసం రూపొందించిన ధరణి చట్టాన్ని రూపుమాపి రాష్ట్ర ప్రజలందరి భూ సమస్యలు తీర్చే భూభారతి చట్టంగా ప్రజలకొరకు తీసుకొచ్చామని వివరించారు. గతంలో ధరణివల్ల ఎంత ఇబ్బంది కలిగిందో రైతులకు తెలుసని దానిని దృష్టిలో ఉంచుకొని భూ భారతి కొత్తచట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. 2020 ధరణి చట్టంలో సాదాబైనామా అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందని తెలిపారు. గతంలో రైతులు సాదాబైనామా కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతుల కన్నీటిని తీర్చేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలులేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ప్రజలను ఇబ్బందిపెట్టకుండా రైతులకు సేవలందిస్తామన్నారు. ధరణిలో ఏదైనా సమస్య పరిష్కారంకోసం దరఖాస్తుచేస్తే వెయ్యిరూపాయలు ఇవ్వాల్సి ఉండేదని, ఇప్పుడు ఒక్కరూపాయికూడా ఇవ్వకుండా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఒక్కరూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా తహసీల్దార్, ఆర్‌డిఓ, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. మే 1నుండి ప్రతి రెవెన్యూ గ్రామాలకు అధికారులు వచ్చి రైతులనుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ఈ అవగాహన సదస్సుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, నాగర్‌కర్నూల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెంకరమణ, అదనపు కలెక్టర్ అమరేందర్, ఆర్‌డిఓలు, తహసీల్దార్లు, రెవెన్యూసిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పని చేస్తున్నందుకు గర్వపడుతున్నా!



డిజిపి డాక్టర్ జితేందర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 పోలీస్ ర్యాంకింగ్ ప్రకారం పౌరులకు సేవలు అందించడంలో దేశంలోనే ప్రథమ స్థానం పొందిన తెలంగాణ పోలీస్ శాఖలో పనిచేస్తున్నందుకు తాను గర్వపడుతున్నానని డిజిపి డాక్టర్ జితేందర్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని యూనిట్ల నుండి వచ్చిన స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో అదనపు డిజిపి మహేష్ భగవత్‌తో కలిసి జితేందర్ శనివారం తన కార్యాలయంలో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ... తాను సివిల్ సర్వీసెస్‌కు సెలెక్ట్ అయిన తర్వాత ఏ సర్వీస్ ఎంపిక చేసుకోవాలని పలువురితో చర్చించానని చాలామంది ఐపిఎస్ ఎంపిక పట్ల విముఖత కనబరిచారన్నారు. కానీ 33 సంవత్సరాలు పనిచేసిన తర్వాత దేశంలోనే ప్రథమ స్థానం పొందిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో పనిచేస్తున్నందుకు తాను గర్వపడుతున్నానని హర్షద్వానాల మధ్య సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ పనితీరు, విధానాలను పరిశీలించి మన పోలీస్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, తదితర 32 ప్రామాణికాలను బేరీజు వేయడం ద్వారా దేశంలోనే మొదటి స్థానాన్ని పొందామన్నారు. ఈ గౌరవాన్ని నిలుపుకునేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు యంత్రాంగం మరింత సమర్థంగా, జాగ్రత్తగా పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖకు దక్కిన ప్రధాన స్థానాన్ని నిలుపుకోవాలంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరు మెరుగుపడాలనీ, బాధితులకు న్యాయం చేయాలనే ప్రధాన ఉద్దేశంతో ఎస్‌హెచ్‌ఓలు పనిచేయాలని, ఫిర్యాదులను స్వీకరించి దర్యాప్తు చేయడం ద్వారా వాస్తవాలను తెలుసుకోవాలని స్పష్టం చేశారు. పోలీస్ శాఖ ప్రజల రక్షణ కోసం ఉన్నదన్న విషయాన్ని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని, బాధితులకు న్యాయం జరిగినప్పుడు పోలీసు శాఖకు చెడ్డ పేరు వస్తుందని డిజిపి అభిప్రాయపడ్డారు. ఎస్‌హెచ్‌ఓల పనితీరు తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో క్యూఆర్ కోడ్ పద్ధతిని ప్రవేశపెట్టామని, దాని ద్వారా పనితీరును తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు. సీసీటీఎన్ఎస్ పనితీరును క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. తమ పనితీరును కుటుంబ సభ్యులను, చుట్టూ ఉన్నవారి నుండి తెలుసుకోవచ్చని అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయడం ద్వారా ఉత్తమ పోలీస్ అధికారులుగా గుర్తింపు తెచ్చుకోవాలని డిజిపి డాక్టర్ జితేందర్ సూచించారు. శాంతిభద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ మాట్లాడుతూ కింది స్థాయిలో పోలీస్ సిబ్బంది తప్పులు చేస్తే ఉన్నతాధికారులు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలలో, పోలీస్ స్టేషన్ల సిబ్బందిలో మంచి పేరు తెచ్చుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. కొన్ని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అధికంగా వేతనాలు తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ సిబ్బంది అవినీతికి పాల్పడవద్దని తద్వారా చెడ్డ పేరు తెచ్చుకోవద్దని స్పష్టం చేశారు.

## 22న ఇంటర్ పరీక్ష ఫలితాలు

**ప్రజాపక్షం / హైదరాబాద్:** తెలంగాణలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్న ఇంటర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసేందుకు ఇంటర్ బోర్డు సిద్ధమయింది. ఈ నెల 22వ తేదీ ఉదయం ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ ఫలితాలు బోర్డు అధికారిక వెబ్ సైట్ tsbie.cgg.gov.in లేదా results.cgg.gov.inలో అందుబాటులో ఉంటాయని తెలియజేసింది. తెలంగాణలో ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు జరిగాయి. మొత్తం 9,96,971 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యారు. ఫలితాలను విడుదల చేసిన తర్వాత నెల రోజుల్లో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇంటర్ అధికారుల సమాచారం.

## సోనియా, రాహుల్ గాంధీలను టచ్ చేస్తే బిజెపి ప్రభుత్వం కుప్ప కూలిపోతది : విహెచ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సోనియా, రాహుల్‌గాంధీలను టచ్‌చేస్తే దేశంలో బిజెపి ప్రభుత్వం కుప్ప కూలిపోతుందని మాజీ ఎంపి హనుమంతరావు హెచ్చరించారు. గాంధీభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమంతరావు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాట సమయంలో బ్రిటీష్ పాలకు వ్యతిరేకంగా నేషనల్ హెరాల్ పత్రికను స్వాతంత్ర్య సమర యోధులు స్థాపించారన్నారు. నేషనల్ హెరాల్ పత్రికను ప్రజలంతా విశ్వసించారని, నేషనల్ హెరాల్‌లో మనీలాండరింగ్ చేశారని సోనియా రాహుల్ గాంధీపై కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసం? అని ఆయన ప్రశ్నించారు. గతంలో జనతా పార్టీ చేసిన తప్పు ఇప్పుడు బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. మోడీ అమిత్ షా, సోనియా గాంధీ రాహుల్ గాంధీపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతుందన్నారు. అదానీ విజయ మాల్యాపై కూడా మనీలాండరింగ్ కేసులు ఉన్నాయి వాటి పైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ సవరణ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో బిసి కులగణ చేసి దేశంలో తెలంగాణ రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. బిసిలకు 42 శాతం విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టిందన్నారు. బిసి కులగణన చేపట్టిన సిఎం రేవంత్ రెడ్డికి కోసం నిర్వహించే కృతజ్ఞత సభకు బిసి కులసంఘాలు అంతా తరలిరావాలి అని పిలుపునిచ్చారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com